UNIVERSAL LIBRARY
OU_204112
UNIVERSAL LIBRARY

కాత్యాయనీగ్రంథమాల.

చతుర్థపుష్పము.

దివాకర్ల వేంకటావధాని,
తంగిరాల జగన్నాథశాస్త్రి,
సంపాదకులు.

శ్రీమత్పురదేవతాయైనమః

కలగూరగంప.

ఇది
తిరుపతి వేంకటేశ్వరకవులచే
రచియింపఁబడినది.

మొదటి కూర్పు.

కాకినాడ:
శారదాముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.

1929.

చందాదారులకు రు. 0-12-0. ఇతరులకు రు. 0-14-0.

కొండపల్లి వీరవెంక
బుక్ సెల్లరు రాజ

శ్రీ తిరుపతి వేంకటేశ్వరులు,
శతావధానులు.

పీఠిక.

"కలగూరగంప"

అనునీపొత్తమునఁ బ్రచురించినవిషయము లెల్లఁ బరస్పర
ముగను నానంతర్యాదిసంబంధములు లేక

"ఎవరికి వారే యమునాతీరే"

అనుచొప్పున మాశతావధానసారము నానారాజసందర్శనము లోనగుపొత్తముల లోనియంశములవంటివై యున్నవి. ఇందు మేము కవిత్వాభ్యాసము చేయుదశలోని యప్రౌఢము లగుపద్యములు కూడఁ గొన్ని గలవు. మొట్టమొదట నట్టి పద్యములతోడనే యిది ప్రారంభింపఁ బడినది. కాని వరుసగా మాకవిత్వ మెట్లభివృద్ధి నందినదో అదే మార్గము ననుసరించి యిందలి యాయాపద్యములు ప్రచురింపఁబడలేదు. శైలిని బట్టి విజ్ఞులాయాయారచనాకాలమును గుఱుతింపవలసి యుండునే కాని క్రమమును బట్టి కాదు. స్వల్పముగా వచనరూపమైన మాయుపన్యాసములనుగూడ నిందుఁ జేర్చితిమి. పద్యములేమి వచనము లేమి యెన్నియో యింకను మిగిలియున్నవి. గ్రంథవిస్తరభీతిచే వదలితిమి. అంకెలనుబట్టి యుపక్రమోపసంహారములను గుఱుతింపవలయునే కాని యిందుఁ బెక్కింటికి శీర్షికలు లేవు. కొన్నిటికి సమాప్తిద్యోతకములగు గుఱుతులును లేవు. ముద్రణమున నెక్కుడుప్రమాదములు లేవుగాని యంతగాఁ జదువరులకు బాధింపని కొన్ని తెలుఁగువ్యాకరణసంధులు వదలినచోట్లుమాత్రము క్వాచిత్కముగాఁ గలవు. అవి ముఖ్యముగా 33 వ పుట మొదలుకొని 36 వ పుట వఱకే పొడకట్టెడిని. ఇఁకఁ గొన్నిచోట్ల స్వల్పలోపములు గలవు. అందులో ముఖ్యమైనకొన్నిటిని నీక్రింద నుదాహరించుచున్నాఁడను.

శుద్ధపత్రిక.

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
7	19	మొల	మొల్ల
8	8	తనా	తన్మా
10	15	ధుంతుద	ధుక్యతి
27	22	నవయువర్ణ	నవయువవర్ణ
31	2	స్వమే	ప్రియే
45	18	నునికు	నిసుకు
58	8	గవై	గరై
59	15	నాంది	రాంది
69	20	జంతా	జింతా
80	3	రంబో	రంబా
101	12	గనలే	గనకే
105	3	మోంని	మాంక్షి
106	22	గుహన	గుహవ

తక్కుంగల లేఖకలేఖకాది వ్యత్యాసములను సవరించుకొనఁగల భారమును జనులపైఁ బెట్టుచు నింతటితో ముగించుచున్నాఁడను.

చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి,
శతావధాని.

ప్రోత్సాహకులు.

1 బ్రహ్మశ్రీ తంగిరాల వేంకటసూర్యనారాయణగారు. బి. ఎ. బి, ఇ, లోకల్ ఫండు అసిస్టెంటు ఇంజనీయరు, నర్సాపురం.

2 ,, తంగిరాల వేంకటసుబ్బయ్యగారు, పోలీసు సబ్ ఇన స్పెక్టరు పాడ్వ.

3 ,, గుళ్ళపల్లి సోమసూర్యులుగారు, గరల్సు స్కూల్ హెడ్ మాష్టరు భద్రాచలం.

4 ,, నోరి సత్యనారాయణగారు, కాకినాడ.

మహారాజపోషకులు.

5 ,, శ్రీ జగద్గురు చిదానంద నరసింహ భారతీస్వాముల వారు, అభినవ విరూపాక్ష పీఠాధిపతులు. కాకినాడ.

6 మ॥ రా। శ్రీ॥ శ్రీ రాజా ఇనుగంటి వేంకట రాజగోపాలరామ సూర్య ప్రకాశరాయనింగారు. ఉండూరు.

7 ,, శ్రీ రాజా కాకర్లమూడి నారాయణ గజపతిరాజు బహద్దర్ గారు బి. ఎ. బి. యల్. రాజమండ్రి.

8 ,, దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారు. ఆంధ్రపత్రికాధిపతి చెన్నపురి.

రాజపోషకులు.

9 బ్రహ్మశ్రీ దేవరకొండ రామనాథంగారు ఇనాందారు, మండపాక.

10 ,, యర్రమిల్లి నారాయణమూర్తిగారు, బి. ఎ. బి. యల్. వకీలు నర్సాపురం.

11 మ॥ రా॥ శ్రీ॥ బి. యస్. నారాయణగారు. కాకినాడ.
12 ,, సి. చినవెంకట్రామన్న సోదరులు కాకినాడ.
13 ,, జి. శ్రీనివాసరావుగారు, తహశ్శీల్ దారు చోడవరం.
14 ,, పి. హనుమంతరావుగారు సబ్ ఓవరుసీయరు పి. డబ్లియు. డి. ఉండి.
15 ,, పి. వెంకటేశ్వరరావునాయుడుగారు, కంట్రాక్టరు, పాలకొల్లు.

పోషకులు.

16 బ్రహ్మశ్రీ సి. వై. సోమయాజులుగారు. బి. ఎ. బి. యల్. వకీలు నర్సాపురం.
17 ,, మురుకుట్ల సుబ్బారాయుడుగారు. బి. ఎ. ప్లీడరు భీమవరం.
18 ,, మేడూరి లక్ష్మీపతిగారు. ఈనాందారు మండపాక.
19 ,, మేడూరి సూర్యవర్ధనగారు ,, ,,
20 మ॥ రా॥ శ్రీ॥ తాడిమేటి పేరాజుగారు ,, ,,
21 ,, దండు విజయరామరాజుగారు. ,, నముడూరు.

అభిమానులు.

22 బ్రహ్మశ్రీ దేవరకొండ పాపయ్య శాస్త్రిగారు ,, మండపాక.
23 ,, జోస్యుల రామచంద్రరావుగారు. ,, ,,
24 ,, జయంతి దీక్షితులుగారు. ,, కాకినాడ.
25 ,, మురవన లక్ష్మీనరసప్పగారు. డిప్యూటీ కలక్టరు భద్రాచలం.
26 శ్రీమాన్ సాతులూరి నరసింహాచార్యులుగారు. మండపాక.
27 మ॥ రా॥ శ్రీ గుత్తా వెంకయ్యచౌదరిగారు. ఏలూరు.

శ్రీమత్పరదేవతాయైనమః.

కలగూరగంప.

భక్తి.

(రంగేశ్వరుఁడు)

శా॥ శ్రీరామామణి వక్షమందుఁ దనరన్ జెన్నొందుతన్నున్ జనం
"బారా? చంచలతం దొలంగని మెఱుం గర్థిన్ ధరింపంగఁ బో"
లీరాజద్ఘన మంచు వర్ణనలు తా రింపారఁగాఁ జేయ నా
శ్రీరంగమ్మున నుండురంగఁడు యశశ్శ్రీ లిచ్చు మా కెప్పుడున్. 1.

(కృష్ణుఁడు)

శా॥ శ్రీమన్మంగళదేవతాస్తనమిళత్సిద్ధగస్ఫురచ్ఛ్రీమదో
ద్దామాంకాంకితవక్షముం గని మదిన్ దా నీర్ష్యతో రాధికా
భామారత్నము పల్కుచుండినను "గోపం బేల నన్నేలు" మం
చామెన్ వేఁడుక నేఁడు కృష్ణుఁ డిడు మా కత్యంతసౌభాగ్యముల్. 2.

(వేంకటేశ్వరుఁడు)

ఉ॥ శ్రీమదఖండవైభవము చేఁ జెలువారెడి వేంకటాద్రిపై
సామజయాన శ్రీరమణి చక్కఁగఁ బాదము లొత్త నారదుం
"డోమహనీయ సేవితగుణోజ్జ్వల" యంచు భజింపుచుండు ని
న్నే మది నమ్మినాఁడ దయ నేలుమి శ్రీకర వేంకటేశ్వరా. 3.

చ॥ శరదరవిందలోచన? లసన్మణియుక్తకిరీట? కంకణ
స్ఫురదురుబాహుశోభిత? విశుద్ధచరిత్ర? రమాంగనామనో

హారి హారపూజితాంఘ్రియుగ! యాశ్రితభక్తమనోనివాస! కి
న్నరగరుడోరగాదినుతనామవిరాజిత! వేంకటేశ్వరా. 4.

(జగదీశ్వరి)

సీ॥ సారహీనపదార్థసంచయమ్మందు నిస్సారమైనయది సంసారమకద!
అట్టిసంసారమం దజహరిబ్రహ్మాదులకునైనc దగిలికో ల్పడుగద!
తగులుకొనినమీదc ధనము లేకున్నచో గడెయైనc గాలమ్ము గడవదుకద!
కాలయాపనకుc దాఘనుcడయ్యు నీచునైనను నాశ్రయించుట న్యాయమకద!
తే॥ గీ॥ అట్టిపని కవిచంద్రుల కర్హ మగునె, నీ వెఱుంగనిధర్మ మందేది గలదె
"కామధేనుస్మరణ" నిదుకరుణ మాప, యని జిలుకవమ్మ యోజగదీశ్వరమ్మ.

సీ॥ ఆశ్రయించినవారి నవులc బొమ్మని చెప్పు టన్యాయ మని మది నరయవొక్కొ
అభిమానము గలవిద్యావంతులకు దరిద్రత్వ మిక్కట్టని తలcపవొక్కొ
ధనహీనులకు ధనంబు నొసంగుట మహోపకారం బనుచు మదిc గాంచవొక్కొ
ఎవరి కిచ్చినను గవీంద్రుల కీకున్న కలుగదు యశమని తెలియవొక్కొ
గీ॥ సకలము నెఱింగి మాకు నైశ్వర్య మొసcగ, జాగుచేసెద విది యేటిచంద మమ్మ
"కామధేనుస్మరణ" నీదుకరుణ మాప, యని జిలుకవమ్మ యోజగదీశ్వరమ్మ 6.

సీ॥ దారిద్ర్యమునc గ్లేశత్వదశ చెందెడివాcడు తనివిలేనట్టిసిగ్గునను గ్రుంగు
సిగ్గు చెందినమీదc జెడిపోవుc దేజంబు తేజంబు చెడిన దుస్థితి ఘటించు
మీcద నిర్వేద మాపాదిల్లు నిర్వేద మనుసరించిన శోక మినుమడించు
నజ్ఞాన బుద్ధికి హాని వాటిల్లు నిర్బుద్ధియా పురుషుcడు పొలియుc జివర
గీ॥ నిట్టిదుర్గతి కవులపై నెట్టుపెట్టి, తమ్మి సీమన మెటు లొప్పెనమ్మ రమ్మ
"కామధేనుస్మరణ" నీదుకరుణ మాప, యని జిలుకవమ్మ యోజగదీశ్వరమ్మ 7.

సీ॥ గణియించెదవె మహాఖర్వగర్వాంధతమసమలీమసస్వాంతులైన మనుజపతుల
నుతియించెదవె జగన్నుతవిద్యాప్రభావను లెఱుంగనిమహీవలయపతుల
దర్శించెదవె కవిత్వప్రశంసావాసనావాసితులు గాని నరపతులను
మన్నించెదవె సదా మానినీమధుపానముఖగుణగర్వసన్నులైన భూమిపతుల
తే॥ గీ॥ నెప్పుడేనియుc దప్పుదయపట్టంచు, గొప్ప యగునీకటాక్షమ్ము గుప్పితేని
"కామధేనుస్మరణ" నీదుకరుణ మాప, యని జిలుకవమ్మ యోజగ శ్వరమ్మ 8.

సీ॥ త్వత్కటాక్షం బనుత్తమమహేంద్రత్వదివ్యపదసంపాదనాపాదకంబు
త్వత్కటాక్షం బదభ్రప్రశస్తైశ్వర్యధనదతాపాదనాధాయకంబు
త్వత్కటాక్షంబు భాస్వత్సహస్రపత్రాశమహోదధికృతిముఖ్యసాధనంబు
త్వత్కటాక్షంబు విద్వత్త్వాకవిత్వాధికత్వాదిసంధాన కారణంబు
తే॥ గీ॥ ఇట్టిదని నీకటాక్షమ్ము నెఱిఁగి దీని, విడిచి యన్యుల నెట్లు సేవింతుమమ్మ
కామధేనుస్మరణ నీదుకరుణ మాప, యని జిలుకవమ్మ రాజగదీశ్వరమ్మ 9.

సీ॥ అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుఁడైనఁ గవులతో సామ్యమ్ము గాంచఁగలఁడె
నుజ్జగమ్ముల నేలు పురుహూతుఁడైనను గవులతో సామ్యమ్ము గాంచఁగలఁడె
నవనిధుల్ గల్గుమానవవాహయుండైనను గవులతో సామ్యమ్ము గాంచఁగలఁడె
సార్వభౌమ్యము గల్గుజనపాలుఁడైనను గవులతో సామ్యమ్ము గాంచఁగలఁడె
తే॥ గీ॥ హైన్యములకెల్ల హైన్యమైనట్టిదవ్య, హైన్య మొక్కటి వారికి శూన్యమేని
"కామధేనుస్మరణ" నీదుకరుణ మాప,యని జిలుకవమ్మ రాజగదీశ్వరమ్మ. 10.

సీ॥ ఆర్పి చచ్చినఁ గాని యన్యులకీక తా మనుభవింపనిలుబ్ధజనుల విడిచి
వ్యాజ్యముల్ వేఁటలు నన్నహై పచరించువరమపాత్రులను దుష్కృతుల విడిచి
రస మన నెట్టిదో యెనుమంతరైనను గలనైన లేని మొద్దులను విడిచి
హాని వాటించు కార్యము లొనర్పఁగ యత్నము లొనర్చునట్టికూళలను విడిచి
తే॥ గీ॥ అహహ దారిద్ర్యభారమ్ము ననఘులైన, కవుల నెత్తిని బెట్టు టొప్పునటమ్మ
"కామధేనుస్మరణ" నీదుకరుణ మాప,యని జిలుకవమ్మ రాజగదీశ్వరమ్మ. 11.

సీ॥ బహుజన్మకృతతపఃపరిపాకమున మించునట్టియుద్దండభాగ్యాతిశయమొ
భావికాలప్రాప్యఫలసూచకామేయమామకీనాదృష్టమహితకలనొ
అనిమిత్తజాయమానానూనకరుణాకటాక్షవీక్షణ వైభవానుగమమొ
కామరూపకళాప్రకాశసౌభాగ్యసువ్యక్తీకరణచణప్రాభవంబొ
తే॥ గీ॥ కలను బ్రత్యక్షమైతి వేకారణంబొ, తెలియదిది యూరకేపోదు దేవదేవి
"కామధేనుస్మరణ" నీదుకరుణ మాప,యని జిలుకవమ్మ రాజగదీశ్వరమ్మ 12.

జ్ఞానము.

(ఆత్మబోధ (సంస్కృతమునకుఁ దెనుఁగు)

క॥ తపములచేఁ బాపమ్ములు, దీపి శాంతిని బొంది రక్తిఁ డించి సదా ము
క్తిపదము గోరెడివారల, కుపకృతిగా నాత్మబోధ మొనరింతు మొగిన్. 13.

గీ॥ మోక్షసాధనములలోన ముఖ్యసాధ, నంబు బోధయ ముక్తిపదంబు బోధ
లేక యుండినఁ గలుగదు పాకమునకు, ననలమేకద ముఖ్యసాధనము జగతి.

క॥ అవిరోధి గానఁ గర్మం, బవిద్య నడపంగఁ జాల దట్టియవిద్యన్
దవిలి తమంబును దేజం,బువిధమ్మున జ్ఞాన మెలమిఁ బోఁగొట్టుఁ జుమీ. 15.

క॥ పరమాత్ముం డజ్ఞాన, స్ఫురణమ్మున భిన్నరీతిఁ జూపట్టెడిఁ ద
న్నిరసనము గలుగ మేఘా, వరణ మెడలు సూర్యువగిది స్వయము వెలుంగున్.

తే॥ గీ॥ జ్ఞానమజ్ఞానకలుషతాకలితు జీవు, జ్ఞానవశమున నిర్మలుఁగా నొనర్చి
తానును నశించుఁ గలుషమైతనరు జలము, చక్కఁజేసెడి కతకరజంబువోలె.

తే॥ గీ॥ నిద్రవేళను స్వప్నమ్ము నిజముగాఁగఁ, దోఁచుభంగిని రాగాదిదుష్టమైన
సంసృతియుఁ దోఁచు నజ్ఞానసత్తయందు, సత్యమై; యదిపోవ నసత్యమగును. 18.

గీ॥ అవ్యయుండును సర్వలోకాశ్రయుండు, నైన యీశ్వరుఁడెందాఁకఁ గానఁబడఁడొ
జగమునందాఁక సత్యమై నెగడు శుక్తి, యందు రజతంబు దోఁచెడునట్టిభంగి. 19.

క॥ వ్యాపకుఁడును సదసచ్చి, ద్రూపకుఁడును సర్వసంగతుఁడు నగు హరియం
దేపారు సర్వజంతు, వ్యాప్తి కటకాదికము సువర్ణమునఁ బలెన్. 20.

క॥ ఆకాశము విధమునను హృ, షీకేశుండైన విభుఁ డశేషోపాధి
ప్రాకారుండై భిన్నుం, డై కనఁబడు నొక్కఁడగును పాధినశింపన్. 21.

తే॥ గీ॥ జాతినామాశ్రమాదు లీశ్వరునియందు, పాధిభేదమ్ముకతన నాపాదితమ్ము
లకలుషమ్మును మధురమ్ము నౌ జలమ్ము, నందు రసవర్ణభేదముల్ వొందునట్లు.

క॥ పంచీకృతోచ్చభూతో, దంచితమై కర్మరచితమై తగు దేహం
బెంచఁగ సుఖదుఃఖమ్ములు, గాంచెడి భోగాలయమ్ముగాఁ జెప్పఁబడున్, 23.

క॥ పంచప్రాణమనోబు, ద్ధ్యంచద్దశకరణయుక్తమగు సూక్ష్మాంగం
బెంచ నపంచీకృతభూ, తాంచిత మిది భోగమునకు నగు సాధనమై. 24.

గీ॥ ఆరయ నవాచ్యమైన యనాద్యవిద్య, కారణోపాధియని చెప్పఁగాఁదగియెడి
నీయుపాధిత్రయమ్మున కెవ్వఁ డన్యుఁ, డతఁ డపోహి యాత్మయని చెప్పనర్హుఁడెందు.

తే॥ గీ॥ పంచకోశాదిసంబంధభావమునను, వస్తుతశ్శుద్ధమా పరవస్తు వెలమి
నలరుఁదత్తన్మయమువలె నసితవర్ణ, వస్త్రయోగమ్ముకతన స్ఫటికమట్లు. 26.

క॥ సకలగతుఁడయ్యుఁబరమా, త్మకనంబడఁడెల్లచోట్ల మఱిఁ గన్పట్టున్
బ్రకటముగ బుద్ధియందే, ముకురాదులయందుబింబములవలె నెపుడున్. 27

ఆ॥వె॥ కాయచిత్తబుద్ధికరణమ్ములకునన్యుఁ, డైతదీయకృత్యమధిపుఁబోలె
నెవ్వఁడరయుచుండు నెల్లప్పుడతఁడపోని, యాత్మయనుచుఁ జెప్ప నర్హుఁడెందు

క॥ కరణమ్ములు వ్యాపింపన్, బరమాత్మయు మూఢులకును వ్యాపారివలెన్
బరిదృశ్యుం డగు మేఘో, త్కరము గదలఁ గదలునట్లు కనుపడుశశినా. 29

తే॥గీ॥ ఆత్మచైతన్యమును దగ నాశ్రయించి, కాయకరణమనోధీలుస్వీయకృతుల
వర్తిలుచునుండుఁ బద్మినీ ప్రభుని కాంతి, ననుసరించి మెలంగెడిజనులపోల్కి—

క॥ కాయేంద్రియగుణ కర్మము, లాయమలుండైన సచ్చిదాత్మునియందున్
ద్రోయుదు రవివేకమ్మున, నీయాకసమందు నైల్య మెంచెడిరీతిన్. 31

గీ॥ మానసోపాధిసంబంధమైన కర్తృ, తాదికం బాత్మయందుఁ బ్రమాదమునన
కల్పితంబయ్యె నుదకసంగత సుధాంశు, నందుఁ దద్గతచలనాదు లమరురీతి. 32

ఆ॥వె॥ బుద్ధిసత్తయంద పోని రాగమును నిచ్ఛ, యను సుఖాదికమ్ము నొనరుచుండు
నది యడఁగు సుషుప్తియందు నవియు లేవు, కాన నాత్మగములు కావు సూవె

క॥ రవికిఁ బ్రకాశం బగ్నికి, రవరవ జలమునకు శీతలతయు స్వభావం
బవు విధమునఁ బరమాత్మకు, నవినాభావమున సచ్చిదాదులు వోలియున్. 34

ఆ॥వె॥ ఆత్మసచ్చిదంశ మరయంగ బుద్ధివృ, త్తియును వివేకవృత్తితోడఁ
గలిపెనేని గలుగుఁగా యహంకారమ్ము, కేవలాత్మ శుద్ధభావుఁ డెందు. 35

క॥ పరమాత్మకు విక్రియ లే, దరయఁగ బుద్ధికిని బోధ మన సున్న యటం
చెఱిఁగియు జ్ఞాతృద్రష్టృ, త్వాదులను జీవుఁ డకట! తా మోహియగున్. 36

క॥ అరయుచుఁ జీవునిఁగాఁ ద, న్నురజ్జుసర్పత్వరీతి నూనముగాఁ దాఁ,
బొరయు భయమ్మును నేనే, పరమాత్మ ననున్నమాత్ర భయము దొలంగున్.

గీ॥ ఆత్మవలన వెలుంగు బుద్ధ్యాదికమ్ము, లాత్మ బుద్ధ్యాదికమ్మున కప్రకాశ్యుఁ
డెలమి దీపము వస్తులు వెలుఁగఁ జేయుఁ, గాని యవి దీపతేజంబు గనుపఱచునె.

క॥ తనుఁదాఁ దెలియుట కన్యం, బన పేక్ష్యము బోధరూపుఁడగు నాత్మకుఁ; ద
న్నును వెలిగింపఁగ దీపం, బునకొండు ప్రదీప మేల పొసఁగింపవలెన్. 39

తే॥గీ॥ "నేతినేతి" వాక్యమ్ములచేత సకల, శాస్త్రయుక్తియు సాధుల సభులఁ ద్రోచి
జీవపరమాత్మలకు సాఖ్యసిద్ధినపుడు, వడయఁగా వలె సమ్మహావాక్యకలన.
(సశేషము.)

శ్రీమదాదిశంకరులు.

క॥ శంకరు సతతారాధిత, శంకరు వేదాంత శాస్త్రసాధితసంవి
త్పంకజ భానవ్రరు లోకా, లంకారు నుతింతు మదిఁ గలంక మెడలఁగన్.
గీ॥ ఎంత కాలమ్ము బ్రదికిన నేమి ఫలము, జగతి కుపకార మొకిఁత సలుపఁడేని
దానికై వాల్యమందిగఁ దనదుజీవి, తమును వెచ్చించుశంకరుఁ దలఁతుపలదె. 42
సీ॥ మండనమిశ్రుతో మాటాడశక్యమే? భగవత్కృపాశక్తి ప్రబలదేని
భట్టభాస్కరుతోడ భాషింపశక్యమే? యెంతటిప్రతిభయు నెనఁగదేని
ఉపనిషద్భాష్యము లొనరింపశక్యమే? సర్వజ్ఞతారూఢి సనదయేని
అద్వైతాయ ప్రవేశాలంబనము తెలికదు? యోగపరిణతి గలుగదేని
తే॥గీ॥ బ్రతికిననుమాడ స్వల్పమహ్హావనుండు,సల్పు కార్యములకుఁ జట్టుఁగల్ప మేని
అతఁడు లేఁడననేల? యేమనన్య నిప్పు, టికినిమృతజీవుఁ డెల్లవారికి హితుండు.
చ॥ ఒరులకెఱుంగరానిగతి నొండొకటని కళేబరమ్మునన్
జొరఁబడి కామశాస్త్రపరిశోధనమున్ బొనరించి దాన వా
క్కరుణిజయమ్ము గైకొనుకతన్ బరిశీలనచేసి చూడ సం
సరణ మనాది, జ్ఞానులను సైతము వీడదటంచుఁ దెల్పెడిన్. 44
చ॥ ఒకఁడవసనేల? శంకరుమహాత్వతవగన సేది చూచినన్
సకలకళానివాస మగు నందరుబింబమునందుఁ బోలెఁ ద
క్కకయ మృతంబు చిప్పిలు నెకన్నదు సయ్యనమూత్తుఁగన్నత
ల్లికి నుతిఁదండ్రికిన్ జగతి లేరు మహాపురు సాటి చెప్పఁగన్. 45

శ్రీ రామకృష్ణ పరమహంస.

మ॥ కరుణా దూరతి నూరకే బలిగన కాళీమహాదేవికై
నరులం జంపెడివంగదేశపు ద్విజన్మస్తోమమం దెట్టులో
పరమార్థజ్ఞుడు రామకృష్ణుడు పరబ్రహ్మైకరాంశమ్మునన్
ధరణింబుట్టెఁ దదీయచిత్రచరితధ్యానింతఁగాఁ జెల్లవే. 46

సీ॥ చదువనేలేదఁటే? శాస్త్రాదులనుకింత గురువయ్యె నేలాటిగురువులకును
అనుభవింపకయె యేలాచెందెనో? విరక్తి యేవిరాగులు నేర రీనమాధి
తనకన్న నితరమింతయు లేదని యెఱింగియును గాళికార్చనమును బొనర్చె
నీయుగమ్మునను లేనేలేని మహిమ లెన్నెన్నియో చూపె సరిహుఁడయ్యె.
తే॥గీ॥ ననుచుఁజెప్పెదరయ్య నమాత్మచరిత, విధినిషేధము లెఱుఁగక వేదవేత్త
లైనవిద్వాంసులకును మాన్యతవహించి తనరు శ్రీరామకృష్ణున కెనయెయొరులు

శా॥ ఏయోగీంద్రునిశిష్యుఁ డొక్కరుఁడు దా ద్వీపాంతరంబేగి వి
ద్యాయుక్తిన్ దగవారిలోఁ బలచి "ధ్యేయంబిద్దియే," యంచు న
జ్ఞేయంబై చను తత్త్వముం దెలిపి యెన్నే దర్శతాల్ మాపెను
శ్రీయోక్తుండలరామకృష్ణుసరి యేరీ? జ్ఞాను లెందేనియున్. 48

ఉ॥ వేదము పిచ్చి, శాస్త్రమన వెఱ్ఱి, యధర్మము దెద్ది, యంచు వా
గ్వాదము సేయునట్టి కలికాలమునందును నెవ్వఁడో యొకం
డాదిమకాలమందు బలె నార్యుఁడు పుట్టఁగవచ్చునంట దు
ర్వాదము గామి కియ్యనఘువర్తనమే యొకసాక్షి నాఁదగున్. 49

తే॥గీ॥ వేదములు కష్టపడి వల్లెవేయ నేల, శాస్త్రములలోఁ బరిశ్రమ సల్పనేల
రామకృష్ణ పరమహంసరాజు నుడువు, నట్టిబోధల నీయర్థ మట్టిపడెడి. 50

శ్రీవివేకానందస్వామి.

సీ॥ పుట్టెనెవ్వఁడు హిందువులలోనఁ గాయస్థజాతిలో వంగదేశమ్మునందు
చదివెనెవ్వం డొక్క సంస్కృతంబె కాక యింగ్లీషు మొదలెన్నియేని భాష
లరసె నెవ్వాఁ డొక్క యద్వైతమే కాక భూమిలోఁగల మతమ్ములవియెల్ల
తిరిగె నెవ్వాఁ డాత్మదేశ మొక్కటె కాక యఖిలమ్ములగు విషయమ్ములెల్ల
తే॥గీ॥ నిహమునంగల్గు టుచ్ఛమా నిచ్చవిడిచి, బాల్యమాదిగఁ బరముకై పాటుపడుట
తక్క నెవ్వాఁ డెఱుంగఁడు తరము సుంతె, అతఁడు వివేకయోగి దివ్యపదభాగి.

చ॥ ఎవనికి శక్యమౌ? మతములెల్ల విచారణ సేయునట్టి హూ
ణవరుల దేశమందున ఘనంబగునట్టి సభాస్థలమ్మునం
"దవనినిగల్గు మీమతమ్ములన్నియు లేఁత" లటంచు ఖండనం
బు పొనరుపన్, స్వకీయమతము న్నిలుపంగ, వివేకుఁడక్క నన్. 52

తే॥గీ॥ శంకరాదులు దిగ్జయంబు సల్పుటెల్ల, నాత్మరాజ్యమ్ము నందక వీరట్లు గాక
యన్యదేశమ్ములకు నేగి యన్యమతము, వారి నద్వైతులుగఁ జేయుధీరవరులు. 53

సీ॥ ఇహమునను సుఖైకపరమును గించుకేని. స్వప్నమున నైన యత్నమ్ము సలుప నట్టి
బ్రాహ్మణులను వేలకొలఁది దా నుద్ధరించి, జ్ఞానులను జేసె నీవివేకప్రభుండు. 54

శా॥ "మహాన్ వచ్చిన వాలు రారె?" యని, యమ్యా. వ్యాసు గావించి బల్
బాసింబొల్చెడివారిఁ జిక్కి సభలో వాదమ్ము లేకే యుప
న్యాసం బిచ్చి "మతమ్మనంగ నొకయద్వైతంబ," యంచుం దగన్
దా సిద్ధాంతము నేయుధన్యుఁ డతఁడే తన్నాత్ముఁడే చూడఁగన్. 55

సమాజము వారి విజ్ఞాపనము.

ఉ॥ హిందువులార! యింత మదెట్టిది? మీరిపుడెందుబోవ మీ
చందమునన్ సమస్తము వెసన్ విడి దైన్యము పుట్టినిండెనై
నిందరు చుండియున్ బయిటి వానికి శిష్యులెల్ల చున్నవా
రెందుఁగలట్టి సారమది యించుక యేని గ్రహించినారలే 56

శా॥ "టాంపీ" తొట్టి "హరాయులం" దొడిగి యొటో పోట్లకై నేనముల్
నే ప్రాణుం డొకగంటనైన నిలకున్ "వేదమ్ము లెట్టివి?" దే
వ్యాపారం బట నుండెని? దానిచిగురు రేయర్థమ్ము బోధించుని నం
చిపట్టన్ వ్యయముం బొనర్పఁ డిది మీకిప్పించు నుద్వేగముల్. 57

సీ॥ ధనవిహీనుఁ డొకఁడు ధనరాశులను బొంది మోదించుపైని నెద్దానికై వాంఛసేయు
కాంతావిహీనుండు కాంత సంపాదించుకొనుమీఁద దేనికై మనము బొనుపు
సంతానహీనుండు సంతానమును గాంచి యలరుపై నెద్దాని నభిలషించు
రాజ్యవిహీనుండు రాజ్యమ్ము నందియనంతరం బెద్దాని వాంఛజేయు.
గీ॥ నట్టియున్నతపదమును నందఁజేయు, నెద్ది "రైట్" యంత్రమ్మె యెడ వెలయుచుండు
నదియ హిందూమతము దాని మొదలు తెలిసి, కలచెడిపోయెదరు వ్యర్థమేలకవిడిచి

గీ॥ మున్ను మనవారలంటి యున్నవారు, లిప్పుడువరిమాటలమును మన పెంటయేని
యనెడి దుర్భావింపలదు వారట్టిలేక, మనకుఁ బజ్జపుల్యలకుఁ దెల్పియనువుకును నె

చ॥ అసిగసన యాంటి కావళికి నంతయొ యింతయొ యిచ్చునట్లు సా
మ్ముడు టొక లెక్క గా దివటి కెప్పుడొ యొక్కఁడు దేఁడదెంచి యి

హ్యాతనగు సంగతుల్ వినుటయే కడుముఖ్యము [illegible]జేసి [illegible]
తదేదివరిశ్రమయున్న ఫలవంతముగున్ మత ముప్త[illegible] ౨౮

చంపకమాలిక.

చ॥ ఎవఁ డుదయించి లోకులకు నెల్లరకున్ బరమార్థసంగతిన్
వివరముగాఁగఁ జెప్పి "సువివేకి" యనం జనునాత్మనామమున్
భవ్యకతార్థయుక్తముగ భాసిలఁ జేసెను పూర్వభాషలోఁ
దవిలి పరం బొకించుకయుఁ దా మెఱుఁగంగ నశక్తులైన వా
రివిషయమై [illegible]ందు సురవృత్తమునాఁగఁ బ్రసిద్ధి చెందె నిం
కెవఁ డవశ్య[illegible] మంటనె యెల్లరకున్ "మనవేదశాస్త్రముల్
ప్రవిమలముల్ [illegible] వివ్వియును పావనముల్ జగమందు లే[illegible]
న్నవిషయ [illegible] జిననాఁడు మొదలొక్కని తొమ్మి[illegible]ద్దున్
దవిలి [illegible] ధర్మవుఁ జింత [illegible]
నెవఁ డీ[illegible] "పరమే పర" [illegible]
భువిని పరార్థమై [illegible] బుద్ధిని విద్యను జీ[illegible]
మిత్రుల వ్యయించె నెవ్వనికి మించిన వేత్త[illegible]
ర్వవిబుధులలరు శంకరునివంటిమహాత్ముఁడు [illegible]
శివకరు మెచ్చ నొప్పికొను శ్రీయన నెవ్వ[illegible]
ర్వవిభవముల్ మఱెవ్వనికి వశ్యము లట్టి[illegible]
యెవరు మఱెంత వ్రాసినను నెక్కుడుగా[illegible]
దవులు నతండొకండు జననంబును గాం[illegible]
మివులఁడు పూర్వవిద్యలను నేర్చెడివారలయం[illegible]
శివునకు నాశివాత్మునకు శ్రీహరికిన్ దద[illegible]
ప్రవిమలరూపికి న్నతు లపారముగా నొనరింప[illegible]
సువిమలులార! హిందుమతసూత్రి మెఱంగినవా[illegible]
న్యవిషయముల్ మఱెవ్వరికి నచ్చినసున్ మతసంగతుల్ వివే
చవిధిని భారతావని నెసంగెడివారికె యిచ్చినాఁడు లో
కవిభుఁడు మక్కమక్కులుగ ఖండన సేయఁగ నీమతంబు దా

నవయదు రూపుమాయదు తనంతన వృద్ధిని గాంచ నేర్చు ని
క్కువ మిది దీనినే సతము గోరుఁడు బాగుపడుండు మీరొగిన్. 61

శ్రీకృష్ణకథాసంగ్రహచంపకమాలిక.

చ॥ జననము నందె బంధనపుసద్మము నందున; వేఱుచోటికిన్
జనె నటఁ గంసుపంపున వెసన్ బురుటింటికి వచ్చినట్టిపూ
తనచనుఁబాలు గ్రోలె నది దా స్వకృతాఘముకల్మిఁ జచ్చె మీఁ
దను శకటాకృతిన్ గెడపె దానవు; నావలి గాలిరక్కసుం
దునిమెను మీఁదఁ దల్లికి వినోదముగాఁ సకలప్రపంచముల్
గనఁ బడఁజేసె ఱోలఁ దనుఁ గట్టినయప్పుడు రెండుమద్దిచె
ట్లను బడఁగొట్టె వత్సుఁడను టక్కరిరక్కసు నుక్కఁ జెక్క దు
ర్మ్మనసు బకున్ హరించెఁ బయిఁ మట్టెను ధేనుకు గార్దభాకృతిన్
ఘనవిషపూరితున్ బిదపఁ గాళియు నొగ్గె నునర్చె దావవ
హ్నిని నొగిఁ గ్రోలెఁ బరత్వము నెత్తె వధించెను శంఖచూడసా
ముని నొకగుహ్యకున్ జదియ మోఁదె వృషాసుర వ్యోమకేశులన్
దునిమెను గంసుఁ జంపెను విధుంతుదవక్త్రను రుక్మిణిన్ వరిం
చెను మఱిఁ గొందఱన్ సతులఁజేకొనె భూసుతు రూపుమాపె న
ద్దనుజుచెఱన్ వదల్చినపదంపడి తన్ను వరించినట్టికా
మినులఁ బదాఱువేలఁ గొనె పౌత్రునిబాణునిగర్వ మూడ్చె నిం
కను మఱికొందఱం దునిమెఁ గష్టుల దుష్టుల భ్రష్టులన్; మహా
ముని యగునారదుం డడుగ మోదముగాఁ దనలీలఁ గామినీ
జనగృహపంక్తి నొక్కమొగిఁ జక్కఁగ జూపి నిరుత్తరున్ బొన
ర్చె నితఁడె నందనందనుఁడు శ్రీహరి యీతఁడె యీతఁడే జగ
జ్జనము రక్షయున్ లయము సల్పుపరాత్పరుఁ డీతఁడే
ఘను లగుపాండవేయుల కశాగణబంధువు వీనిచర్యలన్
గనుఁగొని చెప్ప శక్యమనఁగా దెటువంటిమునీంద్రపాళి; కీ
యనఘుఁడు నేఁడు పుట్టె నిది యందఱికప్పటినుండి పూజ్యతన్
గనె దిన, మిమ్మహామహునికై మన మియ్యెడ నేఁడు గూడి యీ
తనిచరితంబు పాడితిమి ధన్యతఁ గంటిమి తప్ప కిక్కట

మున్నన మనకుఁ బ్రమోదములు పొంపిరివోయొడి సభ్యులార! వం
దనము లొనర్పుఁడీ యెలమి సంజునివట్టికి గొల్లకుట్టికిన్. 62

(భావ.)

ఆంధ్ర మహాకవి ప్రశంస.

ఉ॥ శ్రీకరమాంధ్రభారతము చేయఁగఁ జేసె నెవండు నన్నయా
ఖ్యాకమహాకవిప్రవరు నంజలిబంధముతోడ వేఁడి; సు
శ్లోకుఁ డతం డుదారగుణశోభితుఁ డాంధ్రకవిత్వదివ్యధా
రాకుతుకీకృతాంతరుఁడు రాజనరేంద్రుఁడు వొల్చు నేఁటికిన్. 63

ఉ॥ ఏగతినో కవిత్వము ననేకులు సెప్పెడువార లుండ న
ర్వాగమవేది నన్నయమహాకవియే యని నిశ్చయించి యు
ద్యోగిని జేసె "భారతమహోదధి నీఁదు" మటంచు నెవ్వఁ డా
హా! గణుతింపఁ జెల్లదె మహామహు రాజమహేంద్రు నాతనిన్. 64

ఉ॥ వచ్చి శరీరమున్ విడిచి చన్ననవ్రుల్ గల రెందఱేని వి
ద్వచ్ఛ్రయమాన్యమున్ సుకవివంద్యమునై తగు కీర్తికాయ మీ
నచ్చరితున్ ధరించె నిది శాశ్వత; మీనృపు నన్నుతించి న
రోచ్చపదంబుఁ గైకొనుట యొప్పదె యిప్పటి యాంధ్రజాతికిన్ 65

తే॥గీ॥ రాజరాజనరేంద్రుండు పూజనీయుఁ, డైన నన్నయ సుకవియు నాంధ్రభాష
భారతం బనునిధిలోన భద్రపఱచి, యుంచుటను గాదె మనకు సుయోగమబ్బె

ఉ॥ నన్నయగారి త్రోవఁ గొని నవ్యగుణంబులు కొన్ని చేర్చి తి
క్కన్న మహాకవిప్రవరుఁ డాంధ్రకవిత్వము వృద్ధి చేసె నె
ఱ్ఱన్నయు వీరి త్రోవఁ గొని యగ్గల యింకొక కొంత యిచ్చె, న
ద్వన్నుతి తెచ్చె సోముఁడు మహోదధినాఁ జను నాంధ్రభాషకున్. 76

ఉ॥ పెక్కుమహాకవుల్ పిదపఁ బెక్కు పురాణము లాంధ్రభాషలోఁ
దిక్కనగారి త్రోవనె సుధీహిత మొప్పఁగఁ జేసి రంతతో

నైకవిధఁ దెల్గుసేయ మది నెంచి పురాణము లెల్ల సోమ న
మ్యకృతికర్త నైషధమహాకవితాళి జనించె నంతటన్. 68

మ॥ ఇతనికవిత్వపుం గరిమ నెన్నఁగ నన్నయ యంతవానిఁగాఁ
గృతిమణు లెల్లఁ జెప్పడు రహీనమహాకవితాసురావగా
వితతమహీతలుం డితఁడు విశ్వజనీనము నైషధంబు శా
స్త్రతతిశిరోవిభూషణము నాంధ్రము చేసి యొసంగె భూమికిన్. 69

ఉ॥ ఈతని కాలమందుఁ గల రెందఱొ సత్కవు లందఱున్ మహా
ఖ్యాతిపరుల్ కృతిప్రవరకల్పకు లార్యనుతాగ్రహారవి
ద్యోతను లుద్భటాశుకవితోద్ధతు లందఱియందు నీతఁడే
నేతగ ద్యోతిలెన్ దను మహీమ [illegible] కవిఁగన్. [illegible]

శా॥ శ్రీనాథుండు యశశ్శరీరవ[illegible]న శా
ఖై నాంధ్రావనిభాగ్యపుంగ[illegible]ంచెన్ రసా
మానాశ్యాశుకవిత్వ తత్త్వ[illegible]ండు భా
షానంతుం డల పెద్దనార్యుఁడు [illegible]ధాన[illegible]సంధాత యై. 71

ఉ॥ “ఆశుకవిత్వతత్త్వ మిది యా నిది కా”దని కృష్ణరాడ్యశో
రాశిసభాస్థలమ్మున [illegible]రంధరులౌ కవులున్ ధరాంగనా
ధీశుఁడు కృష్ణరాట్కవియు మెచ్చఁగ మెచ్చఁగ బెండెరంబు సూ
రీశుఁడు పెద్దనార్యుఁడు గ్రహించె రచించె స్వతంత్ర కావ్యమున్. 72

తే॥గీ॥ ఆంధ్రకవితాపిత మహున ననుగించి, వసుచరిత్రంబు రచియించె భట్టుసుకవి
ధారల [illegible]వమున్నను దానికన్న, మిన్నయనిదీనిఁ బలుకురు మెచ్చుకొందు

తే॥గీ॥ నారికేళపాకమ్మున సూరివరుల, నలరఁ జేయువాముక్తమాల్యద రచించి
నట్టి శ్రీకృష్ణరాయలయనుఁగు పెన, యల్లసానికవీంద్రుఁ డగుచు శోభిల్లె బట్టు.

క॥ భట్టయ్య నితఁడు నన్నయ, భట్టారకముఖ్య సుకవివరులకు దీటై
దిట్టయయి శ్లేషకవితకుఁ, బెట్టిన పేరై యశస్సు పెంచె జగమునన్. 75

ఉ॥ పిమ్మట నుప్పళించె నలపింగళి సూరన యాతఁ డెంతయున్
గమ్మనివల్కులన్ గవితకల్పన సేయ సుధీవరం డిం

కన్మహనీయు లెందఱో జగమ్మున నాఁడుగలారు వారిలో
నిమ్మహితుండె పేరువడె నీతనిధార మహత్త్వమంబుగన్. 76

ఉ॥ బమ్మెర పోతరా జనెడి భాగవతాంధ్రకవీంద్రునిన్ జగ
త్సమ్మతు రామభక్తు సరసప్రథితాంధ్రకవిత్వరాశి నీ
పిమ్మటఁ జెప్పఁగాఁదగదు పెద్దకవీంద్రులెల్లఁ బెద్దగా
నిమ్మహితున్ వచింపవలె నీతనిశక్తి యనన్యసాధ్యమా. 77

చ॥ ఘనమతు లెందఱో గలరు గాని యదేమొ తెనాలిరామకృ
ష్ణుని కవితామహత్త్వ మతిసత్య మటంచుఁ గవీంద్రు లందు రా
యనఘుని భాతిఁ జూచిన నహా; యనకుండరె యెవరు గాని యె
వ్వని నని యెన్న నేరుతు మహారు లనేకకవీంద్రు లుండఁగన్. 78

చ॥ విజయవిలాసకర్త సురివేకి మహాకవి యన్యజాతికిన్
ద్విజానకు సుద్ధరించిన సుధీతిలకుం డితనిన్ మహాకవి
వ్రజ మనమాన్యుఁ డంచును ప్రబంధము చూచి నుతింతు రింత ది
గ్విజయము గొన్న కావ్యమె భువిన్ రసధోరణిఁ గానరాదుగా. 79

గీ॥ స్త్రీలలోఁ గూడఁ గొందఱు శ్లేషలాది, గాఁగలుగు ప్రౌఢవిద్వత్తుల్ గలయఁ గూర్చి
చెప్పి రొకకొన్ని కావ్యముల్ మెప్పు గనిరి, నాఁటి సుకవులచే ధరానాథసభల.

మ॥ తతవిద్యారసికప్రచారుఁ డగు శ్రీతంజాపురీవల్లభా
చ్యుతశ్రీమద్రఘునాథభూపుఁ డనుకన్ శోభిల్లె నానాఁట ను
న్నతికిన్ వచ్చుచు నాంధ్రసత్కవితయై నానాఁట క్షీణించుచున్
గతికిందక్కు యథోగతిం బడి యెటో కాలూఁది మూలం బడెన్. 81

ఉ॥ అంతట హూణరాజ్యపు సమాదరణంబునఁ జేసి యిట్టులో
వంత నొకింత తగ్గె నటువాడిన యాకవితాలతాంగికిన్;
సుంతవిచార మాపె విడి శోభము వచ్చెదు నంత నేదియో
చింత యొకండు వచ్చె నది చెప్పఁగ నేల జగత్ప్రసిద్ధమే. 82

ఉ॥ దానిని దెచ్చి పెట్టిన విదగ్ధులుఁ గూడ మహోపకారమున్
బూని యొనర్ప నెంచిన ప్రబుద్ధులె కాని మఱెవరుఁ గారు వీ

ర్శనన పుఁడు నుజ్జగను మాఱువఁ బోయినఁ గోఁతి యాట నం
ధానము చేసె దేవుఁ డధి తజ్ఞులు తీరుపఁ బూని రంతటన్. 83

తే॥ గీ॥ ఆంధ్రభాషాపరిషదాఖ్యసభలు మీరు, సభ విమర్శించి కవితను సంభవించి
నట్టి కష్టమ్ము దీర్ప నూయనఘులార, ప్రాజ్ఞులార మద్రాసుపురీవాసులార.

సీ॥ మీయాంధ్రపరిషత్తు మేదినీనాథుల యాదరణకుఁ బాత్ర మగును గాక
మీయాంధ్రపరిషత్తు మేటివిద్వత్కవీంద్రులకు నానందమ్ము గొలుపుఁ గాక
మీయాంధ్రపరిషత్తు జాయమానానేకకృతుల కానందమ్ము నిచ్చుఁ గాక
మీయాంధ్రపరిషత్తు రాయలవారి యాస్థానంబుతో గొండ్లి సల్పుఁ గాక

గీ॥ దీనిఁ బోషించు నృపులకు, దీని యందుఁ, బట్టుదల గల్గి పని చేయు పండితులకు
నాయు రారోగ్యములనిచ్చి యాంధ్రకవుల, కబ్బములు పేర్మిమన్నించి కాచుఁ గాక.

భారతసంస్కరణమును గూర్చి.

గ్రంథపరిశోధకులారా! ఈక్రింది సంశయములను దీర్పఁ బ్రార్థించుచున్నారము. లక్షణగ్రంథములెల్ల భారతము నాశ్రయించియే పుట్టియున్నవి. కవిమండలమెల్ల భారతము ననుసరించియే తమతమ కబ్బముల వెలయించియున్నది. భారతము నాంధ్రముగా నొనర్చిన కవులు మువ్వురు. అందొకరికొకరు తీసిపోవువారు గాకున్నను ప్రాథమికుఁడగుటచేత నన్నయ్యభట్టారకునియం దెక్కుడు గౌరవమును గొందఱు లాక్షణికులు సూచించి యున్నారు. ఇందుల కప్పకవీయములోని.

ఉ॥ ఆదిని శబ్దశాసన మహాకవి చెప్పినభారతమ్ములో, నేదివచింపఁగాఁ
బడియె.

అనుపద్యమును, అహోబలపండితీయమున నన్నయ ప్రయోగసరణిని మహాభాష్యకారవచోరచనబలెఁ గైకొని యక్కడక్కడఁ దిక్కనాదులవచోరచనల ఖండించు నుద్యమంబును, బోధకములు కావచ్చునుగాని, వారుమువ్వురును నాంధ్రకవిలోకమునకు మార్గప్రవర్తకులే కావున మూర్తిభేదముం జేసి వారిలో వారికొక్కింత భేదమున్నను మనకువారు ముగ్గురు నొకటేతీరున శిరసావహింపఁదగినవారు. భారతమెల్లఁ బ్రమాణమే యగునుగాని భారతైకదేశమాత్రమే ప్రమాణమై తదితరము కాదనుటకు వలనుపడదు. ఈసిద్ధాంత మనా

దిగా తప్పుచున్నది గాని నేఁటిది కాదు.

చ॥ ఎవరు కవిత్వముం గలిపి రేనియు భారతపుం బ్రయోగముల్
చవి గొనియే రచించిరి విచారణ చాలనిచోట నవ్యథా
భవనము గల్గుఁగాక పొరపాటది దానికి నేమి నేఁడు మీ
రెవరియొ కతమ్ము లేర్పఱిచి యేటికి భారతముం గలంచుటల్.

ఉ॥ భారత మిట్టి యుండు నని పండితమండలి నమ్మి దానియా
ధారమునం గవిత్వము పదంపడి గట్టికొనెన్ గదా! తదా
ధారముఁబట్టి లాక్షణికతండము లక్షణముల్ రచించె నేఁ
డారసి దిద్ది యేమి ఫలమయ్యె చెడుంగద వారిపూనికల్.

ఇయ్యది మహావిషయము, స్వల్పముగా వ్రాసినం దేలెడునది కాదు. దిఙ్మాత్రము నేఁటిదిద్దుబాటులనుజూపి వానివలన వచ్చెడిహానుల నుదాహరించు న్నారము.

క॥ జ్ఞానము కేవలకృపన, జ్ఞానికి నుపదేశవిధిఁ బ్రకాశము,

ఈపద్యములోని ద్వితీయచరణమున నుండు యతి నాధారము చేసికొని అప్పకవి.

«సోమయాజులు వాడుకతన".

అని హేతువును జెప్పుచు జ్ఞాకును కాకును విశ్రమమును విధించి యున్నాఁడు. ఇటీవల దీనిని.

«ప్రజనితము".

అని దిద్దియున్నారు. ఈ భాగము వెనుకటిపాఠమున కన్నఁ దీనిపోఁకుట యటుంచి దీనింబట్టి యప్పకవిలక్షణమేమి కావలయునో, అతనింగాని తిక్కన్నగారి ప్రయోగముంగాని యనుసరించిన కవుల ప్రయోగములకు నేమిగతి చూపితిరో తెలుపఁగోరెదము. మఱియు,

క॥ నమ్మమిమృత్యువు పెద్దయు, నమ్ముట యపమృత్యువగుట నరపతినమ్మీ
నమ్మకపనిగొనువది నిత్యమ్మును సూక్ష్మమతి దానచరయుఁగవలయున్
శాంతి—౪—ఆ 350వ పద్యము.

ఈపద్యములో నిన్న మొన్న నచ్చైన భారతములో.

‹‹నరపతి మిత్రు, న్నమ్మి పనులు గొనునది.

అని విపరీతమైన మార్పు కనపట్టుచున్నది. ఆమార్పువలనఁ దిక్కన్నగారి యభిప్రాయము పూర్తిగా నన్యథాత్వమునఁ బొందుటయే కాక సంస్కృతభారతమునకుఁ గూడ వైరుధ్యము కలుగుచున్నది.

శ్లో॥ ఏకాంతేనహి విశ్వాసః కృత్స్నో ధర్మార్థనాశకః। అవిశ్వాసశ్చ సర్వత్ర మృత్యునాచ విశిష్యతే। అకాలమృత్యుర్విశ్వాసో విశ్వసన్హి విపద్యతే। యస్మిన్ కరోతి విశ్వాస మిచ్ఛత స్తస్య జీవతి। తస్మాద్విశ్వసితవ్యంచ శంకితవ్యంచ కేషుచిత్. ఏషానీతిగతిః—

(శాంతి— అశీతితమాధ్యాయము ౯వశ్లోకము మొదలు ౧౨ వఱకును జూడఁదగు)

తిక్కన్న సోమయాజి.

‹‹క॥ నమ్మమి".

అను పద్యమునందు పైశ్లోకముల తాత్పర్యము సూత్రప్రాయముగా నిమిడ్చి తనయసమానకవితాధురంధరత్వమును వెల్లడించెను. ఆశ్లోకానుసరణమున కొప్పికొన్నచో.

నమ్మీనమ్మక.

అను పాఠమునకుఁ గలయోగ్యత

‹‹మిత్రున్నమ్మి".

అను పాఠమునకు లవమైనఁ గలుగ నేరదుగదా! అయినచో నీదిద్దుబాటెంత బాధకరమో పరికింపుఁడు.

తే॥ గీ॥ సంస్కృతపు భారతమునకు సంకటమ్ము
తెలుఁగుఁ బ్రతుల కన్యోన్యము కలఁతపాటు
తదనుసారికవీంద్రుల దారికడ్డు
భారతం బిట్లు దిద్దుట పాడియగునె.

మహాకవియగు సోమయాజిగారి.

"నమ్రానమ్రక".

ప్రయోగము దిద్దఁదగిన స్థలమెందు లేమిం జేసియే కదా! శ్రీనాథుఁడు.

"వినీవినక".

యని తన శృంగారనైషధమునందుఁ బ్రయోగించికొనియె, మఱియు. ధూర్జటాద్యులు.

"రోసీరోయక" "చేసీచేయక".

లోనగునవి ప్రయోగించికొనుట కాధార మాయుక్తప్రయోగమే కదా! దానిని మీరురూపుమాపి తిక్కన్నగారికక్షతను గల్పించుటయే కాక యిటీవలి మహాకవుల కెందఱికిఁ గల్పింపవలసి వచ్చునదో విచారించుకొనుఁడు. ఆప్రయోగము వ్యాకరణసిద్ధముగాదని దిద్దితిరో! అట్లైని, యెన్ని చోటులనో భారతము దిద్దవలసివచ్చును. దీనికి సమగ్రమగు వ్యాకరణమింకను జనింపలేదు, సంస్కృతమునకు మహాభాష్యప్రయోగమెట్టిదియో తెల్గునకు మహాభారత ప్రయోగ మట్టిది. సూత్రకారుని సమ్మతిలేకున్నను భాష్యకారునిప్రయోగమున్నచో నది సూత్రమును బుట్టించును. అట్లే మహాభారత ప్రయోగమునునని యెఱుంగఁగ దగు.

చ॥ "వరదుఁడు" అను పద్యములో "వృత్తికిన్నరుదుగ".

అనుప్రయోగముండుటం జేసి పోతన్నగారు తమభాగవతమునందు.

"సర్వమున్నతని".

లోనగుప్రయోగములు ప్రయోగించికొనిరి. అహోబలపండితీయరచనవలనను పైభారత ప్రయోగమట్లే యున్నదనుట కాధారముకలదు. ఇటీవల దా

నని దిద్దిరి. మఱియు.

„మదీయభాషిత మెన్నఁడు, న్నేని".

అనుభారతప్రయోగమున కీమధ్యనొకరసజ్ఞశానిద్ధిని దెల్పుచు నాంధ్రభార తిలో నొకవ్యాసమును బ్రకటించియున్నారు. అందు.

„ఉండును" అనురూపమునకు „ఉన్న" అనునది రూపాంతర మనియు, కావుననే „ఉన్నే".

ఇత్యాది మహాకవి ప్రయోగములు సంగచ్ఛమానము లగుచున్నవనియును నభిప్రాయపడి.

ఎన్నఁడు+ఉన్న+ఏని.

అనివిడఁదీసి.

ఎన్నఁడున్నేని.

ప్రయోగమును సాధింపసాహసించిరి. కాని అది సరియైన త్రోవ కాదు. „ఉండును". అను దానికి "ఉన్న" అనిరూపాంతరము లేదు. "ఉన్నే" అనునది నిపాతమని శబ్దరత్నాకరములో వ్రాసిన మార్గమే యుక్తమైనది, ఆరూపాంతర మున్నదనుకొన్నను. "ఉండును" అనుదానికి "ఉన్నును" అనియుండును గాని "ఉన్న" అనిమాత్రముండదు. అయినచో, ఉన్నునేని, అగును గాని "ఉన్నేని" కాదు. విస్తరింపవలసిన విషయమేయైనను ప్రకృతము గామింజేసి యుపేక్షింపఁ బడిరి. వీరుతమయభిప్రాయమును మాత్రము తెల్పిరి కాని యేపుస్తకమును దిద్దినవారు కారు. పై వారో! ఇచ్చవచ్చినట్లెల్ల దిద్దుచున్నారు..

„చేతుఱ".

అనుప్రయోగము లొకటిరెండు భారతములో నున్నవి కదా! యని శ్రీనాథులు ప్రయోగించికొనిరి, చిన్నయ్యసూరిగారు దానిని మాట దక్కించుకొనిరి. పదపడి ఈప్రయోగము బూతనికూడఁ గొందఱు వ్రాయసాహసించుచున్నారు. బాలవ్యాకరణములోని ప్రాఁతనాధారము చేసికొని ఆరెండు ప్రయోగములును.

చేయుఱ అని యొకటియు, సేతుఱ అని యొకటియు.

దిద్దివేయఁబడినవి. సూరిగారువిశేషపరిశీలకులే యైనను భ్రాంతి పురుష ధర్మముగాన నెందేనిఁ బొరపాటురావచ్చును. దానిఁబట్టి భారతము దిద్దుట కన్న బాలవ్యాకరణమే దిద్దుట యుక్తముగదా! లేదా సంస్కృతవ్యాకరణము వేదమును దనశిక్షకులోఁగని దానిఁగాఁదలఁచి వదలినట్లు భారత మీవ్యాకరణములకు లోఁగనిది యనియేని భావించుటయుక్తము. అంతియకాని యిప్పటి వాఁతలంబట్టి దానిని సవరింపఁబూనుట "రాట్నమురాకకు బండి తప్పికొనుట" వంటిది కాకతీరదు. నన్నయ్యభట్టు.

చ॥ అమలినతారకా సముదయమ్ముల.

అనుపద్యములో మహాభారతమును సముద్రముగ రూపించి.

"సముద్రము దరియంగనీఁదను విధాతృనికైన నేరఁబోలునే.

అని నిక్కపవాక్కాణించి యున్నాఁడు. అట్టివాగను శాసనునికే మహాభారతమట్టిది యైనచో నితరులు దానిని దరింపఁగలరా! అందిప్రయోగములు మాత్రమేయున్నది. ఇదిలేదు. అని నిశ్చయింపఁగలరా! అట్లుచేయఁగలమనుట కాని కలరనుట కాని సాహసమాత్రమని మాయభిప్రాయము. ఇట్టిదుష్కరవిషయములలో నేఁటిపరిశోధకులు మిక్కిలిగ సాహసించుచున్నారు. 1910 వ సం॥ అచ్చయిన నుత్తరరామాయణ పీఠికలో ౧౨ వ పుటలో.

"పోవలయుఁ" అనుటకు బదులు "పోవలెఁ" అనియును,

"కావలయుఁ" అనుటకుబదులు "కావలెన్" అనియు.

పావరాజుగారు ప్రయోగించినట్లును అదిప్రాచీన మహాకవి సమ్మతము కాని యట్లును వ్రాయఁబడియున్నది. భారతములో, ఉద్యోగములో 3 వ ఆశ్వాసమున.

"ఉ"... శ్రీ "గావలె" నంచు

అనితిక్కన్నగారు వాడియున్నారు. అది యిప్పటివఁకేరును దిద్దలేదు. ఈపీఠికననుసరించి యెవరేని ముందుఁబుణ్యము గట్టికొందురని యూహింపవలసి యున్నది. మనపరిశీలకతా లోపము గ్రంథకర్తలయందుఁ బెట్టుటన్యాయము కాదని పరిశోధకులను వేఁడికోవలసియున్నది. తిక్కన్నగారు శాంతిపర్వమున.

«అడరు" అనుపదమును, సంకటము, అను నర్థమునఁ బ్రయోగించిరి.

దానింబట్టి ఆముక్తమాల్యదలోఁగూడ నదే యర్థమున శ్రీకృష్ణదేవరాయలు ప్రయోగించె. తిక్కన్నగారి ప్రయోగము యతిలో లేమింజేసి నిన్న మొన్నటి భారతమున దిద్దఁబడినది. ఈదిద్దఁబాటునకు హేతువు శబ్దరత్నాకరములో నది యాయర్థమున వ్రాయకుంటయే, నిఘంటువుంబట్టి కవిత చెప్పువారుందరు, ఉన్నచో.

"పుంసివాకొమ్మెక్కి".

అనులోకోక్తికి భాజనులగుదురు, లోకానుసరణముంజేసియుఁ బూర్వమహాకవుల రచనల ననుసరించియుఁ గవితాధార ప్రవహించెడిని, ఆ పూర్వమహాకవి ప్రయోగముల ననుసరించి నిఘంటు వ్రాయువారొకకొన్నిటిని వదలినచో నీనిఘంటువువలన నవిదిద్దఁబడి తుదకుఁ దదనుసారులకు తప్పుట తటస్థించుచున్నది. యతిస్థానమున లేదని దిద్దుదురేని యెన్నియో దిద్దవచ్చును. తెల్గున నింత సాహసించు చుండిరేకాని సంస్కృతమున సాహసించుటలేదు.

అవైహి, అవేహి,,

అనురఘువంశ పాఠమునకు సంబంధించిన చర్చలనఁ గైసంగతి విస్పష్టమగును. కేవలయతిప్రాసస్థానములం బట్టియే, యీపదము కారాది యనియు నిది యీకారాది యనియు నిర్ణయింపఁబూనుచో శబ్దరత్నాకరాదులగు నేఁటినిఘంటువులలో ననేకములు పోవలసివచ్చును. సుప్రసిద్ధులగు పెద్దలవ్రాఁతప్రతులనే తప్పుగాఁ బ్రమాణీకరించికొనుచుఁ బూర్తిగాఁ దప్పుగాఁదోఁచినచో నదివ్రాఁతపొరపాటనుకొని దిద్దికొనుట యుక్తముగాని యేదియైనను నేఁటినిఘంటువులలో లేదని ప్రాచీనగ్రంథములు దిద్దుట యుక్తముగాదు. అశ్వమేధపర్వములో.

"అత్తనికాహారమొనరఁ, జేసికొనుట కతివముయి చెల్లుచుండ,!

అని తిక్కన్నగారి ప్రయోగము ప్రాచీనప్రతులయందేమి యింటివలఁ గొంతకాలము వెనుక నచ్చైన ప్రతులయందేమి కానవచ్చుచున్నది. దానిని.

"దుర్ఘటమయి,, అనిదిద్దిరి.

వీరితాత్పర్యమిది. కఠినశబ్దమునకు కష్టము అనునర్థము నిఘంటు ప్రసిద్ధము కాదు గాన దిద్దవలయును. లేనిచోఁ దిక్కన్నగారి కజ్ఞత సంభవించును. అనిరాజించినట్లు పొడకట్టెడిని. "దుర్ఘటము" అని దిద్దిన దిద్దుపాటు హృదయంగమము కాదని మాయభిప్రాయము కాదు. కానితిక్కన్నగారి ప్రయోగ మౌపచారికమనియు వారు లోకమున ననుసరించి యట్లు ప్రయోగించియుండిరనియు దేశభాషలవిషయమున. "వ్యవహారతశ్చ"

అను నదియే శబ్దగ్రాహకకరణములలో నెల్ల మిన్నయనియుఁ జెప్పుచున్నారము. భారతములో.

"దిక్కు" అనునది పలుచోట్ల "శరణము" అనునర్థమున వాడఁబడియున్నది.

ఇదిసంస్కృతపదముగదా! దీని నేసంస్కృతకవిగాని శరణార్థకముగా వాడినట్లు లేదు. లోకమందో,

"వాఁడు దిక్కుమాలిన వాఁడుగా నున్నాఁడు".

లోనగుచోట్ల శరణార్థకముగా వాడుచున్నారు. దానింబట్టియే తిక్కనాదులు వాడియుండిరి. అట్లే లోకమున దరిద్రుఁడు "నాకు సంసారము గడపి కొనుట కడుఁగఠినముగా నున్నది" యనియును "దుర్ఘటముగా నున్నది" యనియును వాడుట కలదు. ఈదుర్ఘటపదముకన్నఁ బలువురు "కఠిన" పదమునే ప్రయోగింతురు. తదనుసారముగఁ దిక్కన్నగారు వాడఁగా దానినేలదిద్దవలెను? దిద్దిరిపో! పాఠాంతరముగా నేని ప్రాచీనపాఠమును జూపకపోవుటయన్యాయము కాదా! సామాన్యముగాఁ బరికించినచోఁ గుదురని ప్రయోగముల నేకములున్నవి. అవియెల్ల దిద్దుట యుక్తమా! ఒకచో.

"చతుర్దసుల నుభయపక్షవశత వచ్చు"

అని శసలకుఁ బ్రాసము భారతమునఁ దిక్కన్నగారు వాడిరి. దీనింబట్టి యిటీవలి కవులు ప్రాసస్థానముల నీయభేదమును గైకొనుచుండిరి, అదియిప్పుడు దిద్దఁబడినది. శోధకులకు గ్రంథస్థ పాఠము హృద్యమని తోఁచనియెడలఁ బీఠికలోఁ దమయభిప్రాయమును దెల్పి యిట్లు దిద్దినచో యుక్తమని మాత్రము వ్రాయుటతో విరమించుట యుక్తమనితోఁచెడిని. భారతాదులలోన నచ్చటచ్చట నఖం

యతుల కాధారములు గానవచ్చుచున్నవి. దానింబట్టియే అప్పకవి "అఖండయతిప్రాప్తిగు నాదికవిప్రణీతమై" అని కొంతయాధారమును జూపెను. ఇప్పటిభారతములో నాయాయిచోట్లు చాలవఱకు మార్పఁబడినవి. ఎట్టిదేనియు నదిభారతసమ్మతమైనచో మనము శిరసావహింపఁదగినదియని పూర్వలాక్షణికుల మార్గమువలనఁ దెలిసికొనవచ్చును. చూడుఁడు.

చేసెఁ + మహా, అనునది ప్రాసస్థానమున «చేసెమ్మహా,,

అగుట కేవ్యాకరణమని యంతమున్నకలదా! అందులకు శబ్దానుశాసనుని ప్రయోగమేకదా? శరణము. అట్టిచో వారి బుద్ధిపూర్వప్రయోగముల నేల దిద్దవలయును? ఈదిద్దుఁబాటులనుగూర్చి ముందు విపులముగాఁ జూపఁబడును.

ఉ॥ దిద్దకుఁడయ్య భారతము దీనిని దానినిబోలె దాన నా
పద్దెమునాఁడి పూర్వకవిపద్యము లెన్నిరొయి వన్నెఁ దక్కు మీ
రెద్దియు నేని దిద్దు నెడ నించుక సంస్కృతి భారతమ్ముపైఁ
దద్దయుఁ జూడ్కి నింపుఁడు పదంపడి దిద్దుఁడు హాని లేనిచో.

ఆ॥ వె॥ సంస్కృతిమ్మున కిది సమమైన తెల్గు గా
దందు రేమొ? నిక్కమగును గాని
యెల్లయెడల నట్టులే యుండ దొక్కింత
శ్రద్ధ గలిగి మనము చదువవలయు.

(సశేషము.)

(శృంగారరసమునుగూర్చి.)

ఈశ్వరునికిఁగూడ దేనిలోఁతు తెలియరానిదని మనపూర్వులు నిశ్శంకముగాఁ జెప్పసాహసించిరో, దేని రసమ్మున నిమగ్నులై బ్రహ్మానందాస్వాదమునుగూడ నంతగా మన్నింపక తృణీకరించుచుండిరో, దేనిసాహాయ్యమునఁ దమయశఃకాయము, నస్థాయముగాఁ జేసికొని.

శ్లో॥ జయంతి తే సుకృతినో రససిద్ధాః కవీశ్వరాః ।
నాస్తియేషాంయశఃకాయే జరామరణజం భయమ్

అను సూక్తి కుదాహరణములుగాఁ గలిగిరో అట్టిమహాకవుల సూక్తులయం దుఁ గూడఁ గొందఱు జ్ఞానలవదుర్విదగ్ధులు వృథాదోషారోపణము చేసి తమ యజ్ఞానవిలసితత్వమును బ్రకటించుచు.

"అహో మూలచ్ఛేదీ తవపాండిత్యప్రకర్షః".

అను ప్రాచీనోక్తికిఁ బ్రథమలక్ష్యకక్ష్యయందుఁ బ్రవిష్టులగుచున్నారని వినుటకెంతయుఁ జింతింపవలసి యున్నది.

శ్లో॥ శక్తిర్నిపుణతా లోకశాస్త్రకావ్యాద్యవేక్షణాత్
కావ్యజ్ఞశిక్షయాఽభ్యాస ఇతి హేతుస్తదుద్భవే.

శ్లో॥ నస శబ్దో న తద్వాచ్యం న సా విద్యా న సా కలా
జాయతే యన్న కావ్యాంగ మహో భారో గురుః కవేః.

లాక్షణికు లుదాహరించిన పై శ్లోకముల వలన నేమి, యింకను వారి శాసనముల వలన నేమి కవి కాఁదగువానికి 'నానావిషయములయందుఁ బరిశ్రమ కల్గి యుండుట యత్యావశ్యకమై యున్నది. తక్కిన విషయములట్లుంచి ప్రకృత మతన్న్యసింపఁ బూనుకొన్నది శృంగారరసమును గూర్చినది కావున దాని తత్త్వవేత్తృత్వమున కుపకరించు వాత్స్యాయన శాస్త్రపాండిత్యముఁగూర్చి కూడ లాక్షణికులు శాసించి యుండి రను నంశమును మఱవకుందురుగాక.

శ్లో॥ వ్యవహారయతి యథేష్టం సుకవిః కావ్యే స్వతంత్రతయా.

శ్లో॥ అపారే కావ్యసంసారే కవిరేవ ప్రజాపతిః
శృంగారీచేత్కవిః కావ్యం జాతం రసమయం జగత్
స ఏవ వీతరాగశ్చే న్నీరసం సర్వమేవ తత్

ఇత్యాది లాక్షణికోక్తులవలన శబ్దార్థదోషదూషితము గాకుండ నిరంకుశముగాఁ గవివాణి ప్రసరింపవచ్చునని తెలుచున్నది.

"నిరంకుశాః కవయః".

అనువారోక్తి నేఁడు పుట్టినది కాదు. ఇట్లుండఁగా నేఁటివారు పూర్వ

లనాగరికులని యును వారయుక్తముగా శృంగారమును వర్ణించిరనియు నప్పడుం తగినపరిశీలకులు లేమిం జేసి యవి యట్టె నిల్చిపోయిన వనియు నేఁడంతకన్నమిన్నలగు పరిశీలకులుద్భవించిరి కావున వారువానిని సంస్కరించి కొన్నిటికి మూలచ్ఛేదమును గొన్నిటికి నంగమాత్రచ్ఛేదమును విధించి ప్రబంధమునకు మహోపకార మొనరింపఁ బూనిరనియు వ్రాయఁగా నీవిషయములను బత్రికలయందుఁ జదివికొని ప్రాజ్ఞులనుభవించువిచారమునకుఁ బారమే కానరాకున్నయది.

,,దోషాఃఖలు సాకల్యేన పరిగణితాః”.

అని మహాభాష్యకారులు చెప్పినట్లు పూర్వలాక్షణికుల నిమర్శనాముకురము నందుఁ బ్రతిఫలింపనిదోషముగాని గుణముగాని నేఁటినాగరికుల హృదయాదర్శము నందుగోచరించునది లేశమును నుండదని చెప్పుటకు జంకవలసిలేదు. వారు సంభోగశృంగారవర్ణనము దూష్యమని యొకక్రోఁ గాకున్న మఱియొకచోనైన నొకరుగాకున్న మఱియొకరేని వ్రాసినట్లు మామాగురువులు మాకెవ్వరికిని నుపదేశించినదిలేదు. ఎవరేని యెచ్చటనేని యీవిషయము త్యాజ్య మని వ్రాసిన దున్నచోఁ దెల్పి యీసంస్కరణమునకుఁ బూనినచో దీనిని శిరసావహించుట కభ్యంతరము లేదు కాని వట్టిపొడిమాటలచే మహాకవుల కావ్యములను దుష్యదూషి గావింపయత్నించువారి వాక్యములను విశ్వసింపఁజాలము సరికదా! పైపెచ్చు మాకుఁగల ప్రాచీనలాక్షణిక గ్రంథవిశ్వాసముచే నవ్వారియుక్తులను ఖండించి మాకృతజ్ఞతను బ్రకటించుకొని యాజన్మమునకు సార్థక్యమును గల్పించుకొనుటకు సంసిద్ధులమై యున్నారము.

,,అదోషా సగుణౌ సాలంకారౌ కావ్యమ్”.

అని కావ్యలక్షణమును జెప్పుచు మొట్టమొదటనే “అదోషా” అనువిశేషణము సంఘటించినవారి శాసనముకన్న నితరుల పొడిమాటలు మాకుపాదేయములు గావు.

శ్లో॥ ,,తదల్పమపి నోపేక్ష్యం కావ్యే దుష్టం కథంచన,
స్యాద్వపు స్సుందరమపి శ్విత్రేణైకేన దుర్భగమ్”.

అని చెప్పినమహాభాగులు సంభోగశృంగారమును వర్ణించుట దోషముగాఁ

బరిగణింపఁబడిరి. అట్టిచో దాని నిటీవల నిన్న మొన్నటి వారేల గర్హింతురో మాకెఱుఁగ రాకున్నయది. అది రహస్యవిషయ మనియు గోప్యతయవగోపన మెంత యావశ్యకమో ఇదియును నంతయావశ్యకమనియుఁ జెప్ప వత్తురేమో? వాదసౌకర్యమునకు క్షణకాలము వీరియుక్తి నొప్పుకొందుము గాక, ఈవిషయమును గూడఁ బూర్వులే కనిపెట్టియున్నారు. దీనిని బ్రత్యక్షముగాఁ జూపరాదని నిషేధించిరి. వర్ణింప రాదని నిషేధించిన వారెవ్వరును గానరారు. అనిషేధమును బ్రధానముగాఁ జేసికొని యీవాదమునకు దిగుట యుక్తము కాదు. ఇదిగాక యౌచిత్యముంబట్టి సంభోగ శృంగారవర్ణనావిషయమునఁ గొందఱు పూర్వలాక్షణికులు కొన్ని రహస్యములను దెల్పియున్నారు. అందొకటినిటఁ జూపుచున్నారము. పార్వతీపరమేశ్వరాది విషయమును పితృమాతృవిషయమును మఱియుఁ దత్తుల్యవిషయకమును నగు సంభోగ శృఙ్గార మంతగా వర్ణ్యము కాదని కొందఱు నౌచిత్యవిదులు వ్రాసియున్నారు. ఆవ్రాసిన వారే కాళిదాసాదులు వర్ణించిరని కూడ నుగ్గాటించి కొంత చర్చించి "తథాపి" అని యేదో పరిహారోక్తిని జూపియున్నారు. అది యిటనంతగాఁ బ్రస్తుతము కాదు. ప్రకృతమావిషయము నెఱిఁగొనుటకుఁ బూర్వులు సర్వజ్ఞు లనియు వారికి మనకన్న నెక్కుడుశంక లేతోఁచెడిదనియు నట్టివారేగాను నిషేధింపనివిషయమును మనము తెలిసియుఁ దెలియని జ్ఞానముతో బయటికిఁ బెట్టి పండితులయు రహస్యముల కాస్పదత్వమును వహింపఁజేయుటయే కాక యీ యవకాశమ్మున మనకు లభించిన యోగ్యతనుబట్టిగాని మఱియొక దానిఁబట్టిగాని వారిగ్రంథములను భస్మసాత్కరింపఁ బ్రయత్నించుటకన్న మహాపాపము వేఱుండఁబోదనియు సిద్ధమ్మది.

"వచనాత్ప్రవృత్తిః, వచనాన్నివృత్తిః".

అను శాసనమును బట్టి చేసినప్రయత్నము కాకుండుటచే సర్వజ్ఞుఁ డగు చికిత్సకుండు నిర్దుష్టాంగమును దుష్టాంగభ్రాంతిచే ఛేదించి యంగవైకల్యము నాపాదించి పిదపఁ బశ్చాత్తప్తుఁడైనట్లు పరిణమించెడి ననియు నుత్ప్రేక్షించుచున్నారము. వెనుక నెవఁడో ముగ్ధుఁడు తన భార్యకు యౌవనచిహ్నములు కానరాఁగా నయ్యవి పిటకము లని.

"భ్రాంతిపడి".

తియకాని విస్తరించి వర్ణించిన కావ్యమునే త్యాజ్యమని కాని పఠనీయము కాదని కాని భాషకు నష్టము కల్గించునని కాని దేశోపద్రవకరమని కాని యెవ్వరును ప్రాజ్ఞులు చెప్పసాహసింపరు. రసమనగాఁ దన్మయత్వము నందించునదియే.

“క॥ ఏరసము చెప్పఁబూనిన, నారసమాలించువారి వలదింపని యా
నీరసపుఁ గావ్యశవములఁ, దూరముననపరిహరింపుదురు నీతిజ్ఞుల్”.

విభావానుభావాదులచేఁ బూర్తిగాఁ బోషింపఁబడనిరసము స్వరవిన్యాస మూర్ఛనాదులచేఁ బోషింపఁబడని రాగమువలె వికలావస్థనందును. కావుననే శృంగారరసాలంబన భూతులగు నాయికానాయకుల విషయమునఁ బూర్తిగాఁ వర్ణించుటయనఁగా? చక్షుఃప్రీతి మొదలు క్రియానివృత్తివఱకును నభ్యనుజ్ఞనిచ్చియున్నారు. అరసికు లీమర్మముఁ నెఱుఁగక గురుశుశ్రూష లేక నిర్భయముగా నేమో యాక్షేపింపఁబూనుటయే కాక వృథాప్రయత్నము లొనర్చుట కడుశోచనీయము. ప్రతిమనుజుని జన్మమునకును ముఖ్యకారణము గదా శృంగారరసము నెంతయభ్యర్హితముగాఁ బరిగణింతుమో దాని నెంత పోషించికొన నెంతుమో అప్పుడే మనకు నత్యంతానందప్రాప్తి కల్గి యిహపర లోకములయందు సుఖము నిర్బాధమగునని యెఱుఁగునది. ఇదిగాక ప్రతివిద్యార్థియును బహుకావ్యపఠనానంతరము కేవలశృంగారరసపూరితములగు భాణప్రహసనాదులు చదివి సాహిత్యజ్ఞానమును సంపాదించి కొనుచున్నాఁడు. దానిని నేఁటివఱకే గురువును నిషేధించి నట్లులేదు. తత్పఠనము వలన నే విద్యార్థియుఁ జెడినట్లు వినము. ఎవఁడేని యొకఁడుండిన నది యన్యథా ఘటించినను ఘటింపవచ్చును.

“నహ్యేకం లక్ష్యం మోఘాగంధం ప్రయోజయతి”.

కావున నంతమాత్రమున నది శాస్త్రమునకుఁ బ్రతిబంధకత్వము నాపాదింపనేరదు. శృంగారకావ్యపఠనమునకుఁ బ్రసరించినట్లు నవనవయౌవనులగు విద్యార్థులహృదయములు భగవద్గీతాపఠనమునకుఁ బ్రయత్నింపవు- కష్టించి మనమట్లు మరలించినను లాభము లేదు. ఏవోశోషించు గ్రంథములను జదివినంగాని సాహిత్యజ్ఞానము కుదురదు. చిక్కని సాహిత్యజ్ఞానము గుదిరినవానికిఁ గావ్యరసాస్వాదన మనసెట్టిదియో తెలియుట గడుసుకరము యగును గాన భాణప్రహసనాదులవలనఁ దెలియఁదగు నీతి విటాది ప్రవర్తనము హేయభాజన

మనియు సత్ప్రవర్తన మావశ్యకమనియు నేర్పని యనర్థము కాదని విస్పష్టమగును. దానిచే వాఁడు విటుఁడు కాక విటవృత్తమును దెలిసికొనిన వాఁడుకూడ నగును. దానివలన మున్నుదాహరించిన,

"శ్లో॥ వనశబ్దా".

అను శ్లోకమునఁ గల కొన్ని విషయము లనాయాసముగాఁ దెలిసికొనిన వాఁడుగూడ నగును. ఇప్పటి నవనాగరికుల సాహసమును వర్ణించుటకు నాకుం వమును నుపాయము దోఁచకున్నయది. వీరికిఁ గచాదివర్ణనమే దూష్యమగు నెడల దశరూపకములును, తద్గ్రంథకర్తలును, తచ్ఛాస్త్ర విధాతలునుగూడ దూష్యులే కావలసివచ్చునుగదా! ఆయాగ్రంథములెల్ల దుర్నీతినే బోధించు నెడల నిందలనుగూడ నట్టి దుర్నీతిని సమ్మతింతురా! వారెల్లరును సమస్తశాస్త్రములను బఠించి ధర్మాధర్మము లెఱిఁగి వానిని వేదపురాణాదులచే బోధించుటకన్న కావ్యరూపమున బోధించుట సుకరమని యెంచి కదా యిందుఁ బ్రవర్తించి యున్నారు. కావుననే సాహిత్యకౌముదిలో, ప్రభుసమ్మితమగు వేదముకతనఁ బ్రభువులు దక్క నితరులు శాసింపఁబడరనియు మిత్రసమ్మితములగు పురాణాదులకతనఁగూడఁ బ్రభువులు నియమముగా శాసింపఁబడుట దుశ్శక్యమనియు శంకించికొని కాంతాసమ్మితమగు కావ్యము చక్రవర్తినిగూడఁ గడు సుకరముగ లోఁగఁజేసికొని సత్కార్యప్రవర్తనమునందును నసత్కార్య నివర్తనమునందును బ్రవర్తింపఁజేయునని వ్రాయుచున్నారు.

"కావ్యాలాపాంశ్చ వర్జయేత్".

అను నిషేధముకూడ సంభోగశృంగారాదివిషయములుండుటచేఁ జదువఁగూడదని ప్రవర్తించి యుండలేదు. సంభోగశృంగారమును నిషేధించినచోఁ దదంగభూతములగు చక్షుఃప్రీత్యాదివర్ణనలకు సార్థక్యమే యుండదు. ప్రధాన దేవతకుఁ బూజలేనిపట్టున నంగదేవతలకుఁ బూజ నంగీకరించువారుందురా!

"అంగానాం ప్రధానఫలేనైవ ఫలవత్త్వాత్".

ఇదకుఁ బూర్తిగా శృంగారము త్యాజ్యమని తేలును. తత్త్యాగము సిద్ధమగునేని తన్మూలకము లగురసములన్నియుఁ ద్యాజ్యములు కావలసివచ్చును. ఏవో కొన్ని రసములు మిగిలినను నయ్యవి యట్టియానందమును గలిగింపనేరవు.

కావుననే యీరసమునకుఁ బ్రాధాన్యము నొప్పి పూర్వప్రాజ్ఞులెల్లఁ దమతమ ప్రావీణ్యమును జూపియున్నారు. ఆయీ విషయములకు లక్ష్యలక్షణములు గీర్వాణ భాషయందే కల్గియున్నవి. అది అంతో యింతో చవిచూడక స్వతం త్రించు వారికిఁ జెప్పఁదగు ప్రత్యుత్తరమే లేదు. ఏవిషయము నేని సంస్కరించు వారు శాస్త్రవ్యతిరేకమును గనఁజేని సంస్కరించుట యుక్తము. కుజాదిమతము లను శంకరాచార్యులట్లే ఖండించి నిజమగు వేదమతమును నిల్పియున్నారు. భ్రమ ప్రమాదదోషసంయుతమును బక్షపాతాదిసంవృతమును నగు మనుజానిమనము సం స్కరణస్వాతంత్ర్యమును వహింపఁ జుటకుఁ దగదు. కావుననే లక్షణగ్రంథములు పుట్టియున్నవి. అందుఁ బలుమతములు గలవు. వారిమతములలో దేనికిఁ గని పాడు పుస్తకము లేవేని యున్నచో నయ్యవి సంస్కార్యములో బహిష్కార్యము లో కావలసివచ్చునుగాని లక్షణజ్ఞుల పోకడలకు సంబద్ధములైన గ్రంథములను వృథాశంకలవలన నాక్షేపించి మన నాగరికతకే కాక మన పూర్వులకెల్ల నపకీర్తి నార్జించుట మనకు యుక్తము కాదు, వెనుకటి లాక్షణికులు చూపిన మార్గము ననుసరించి గ్రంథములు చెప్పిన మన పూర్వులను, మనము తద్గ్రంథములను జగువ క యేదో నొకయాత్మసిద్ధాంతమును బురస్కరించికొని త్యజించి క్రొత్తచట్టము లను విధించితిమే యనుకొనుఁడు, నిర్వ్యాజముగ—

శ్లో॥ బ్రాహ్మణేన నిష్కారణో ధర్మః, షడంగో వేదోఽధ్యేయో జ్ఞేయశ్చ॥

అను తెలుఁగున విద్యనభ్యసించి లోకోపకారమునకుఁ దమజీవితమును వెచ్చించిన వారిపోకడలే నింద్యమగునెడల నవ్యాజముగ విద్యనభ్యసించు మనశాసనములు మాత్రమెంత కాలము నిలువ నేర్చునో? ప్రాజ్ఞులు విచారించుకొందురుగాక. శృంగారవర్ణన విషయమున ధర్మశాస్త్రాది ప్రతిబంధకమునుగూడ మహాకవులు పరిగణించినట్లులేదు. కాళిదాసు, శకుంతలాదుష్యంతసమాగమమును బగటి కాలమందు జరిగినట్లు వర్ణించియున్నాఁడు. ఇది ధర్మశాస్త్రవిరుద్ధము. దీని వలన గ్రహింపఁదగిన నీతి కాముకునకు శాస్త్రోల్లంఘనముగూడఁ దృణప్రాయము గనుండును. కావున కాముకుఁడు కాకుండుటకై యత్నింపవలసినది. అను నంశమే కాని దోషాకరము కాదని కావ్యరసజ్ఞులు నిర్ణయింతురు. ఈ విషయమున నియమమును బాటించుట చాందసత్వమని కొందఱు తెల్పియున్నారు.

"శ్లో॥ సామగాయనపూతం మే, నోచ్ఛిష్ట మధరం కురు
ఉత్కంఠితాసిచే ద్భద్రే వామం కర్ణం దశస్వ మే"
"కావున నెల్లరుఁ గవులు...యీగతి నుండునటం చెఱుంగునే"

(మానానారాజసందర్శనము చూడుఁడు.)

ఇదియిటులుండుఁగాక, వర్తిలాక్షణికుఁడును వసలక్షణగ్రంథమునందు
"శ్లో॥ నిశ్శేష చ్యుతచందనమ్,,

అను శ్లోకమునెత్తికొని చర్చింపయున్నాఁడు. కచకుచాదివర్ణనలు పనికిరానివారికాయాగ్రంథములేల పనికివచ్చును. నాయికాదిభేదములను నిర్వచనము చేసి లక్ష్యములను జూపినరసమంజర్యాదు లేలపనికివచ్చును? తుదకుఁగావ్యధోరణి ధర్మశాస్త్రరీతిని జెప్పవలసినదని తేలును. దానిచేఁ గాంతాసమ్మితత్వము మాలఁబట్టును, దానితోఁ జమత్కారకారిత్వముడుగంటును. దానితోఁ గావ్యమనఁగా—

"తుమ్మచెట్టుమీఁదఁ గాకి గూర్చున్నది తుపాకితేరాకొడదాము"

అనునదియే కావలసివచ్చును. అంతదుస్థితియింకను మనసంస్కృతాంధ్రములకుఁ బట్టనితలఁచెదను, ఏమందురా! మనదేశమునందే కాక జర్మనీలోనగు దేశములయందుఁగూడ మనమాతృభాషావిషయక పాండిత్యముకలవారు పెక్కండ్రుండియున్నారు. వారలీవిషయము ననన్యభాషాధ్యేతలపాలుచేసి మిన్నకుందురని తలఁచను. ఇయ్యదినిన్నమొన్న తలచూపి వృద్ధి నందుచున్నయాంధ్రభాషపైఁ బడుట చేఁగాని సంస్కృతభాషపై వచ్చినచో నీనఖశెంతము మహాపండితులు కాశ్మీరాల నుండివచ్చి యెట్టియుపన్యాసములనిచ్చియుందురో తెలియవచ్చెడిని. అంత్యమిము సర్వమును సంస్కృతలక్షణమును బురస్కరించుకొని వర్తించుచున్నది. ఆగ్రంథములను జదివికొని మనపూర్వులాంధ్రమునఁగవిత్వమును రచించిరేకాని అరబ్బీభాషనుగాని, వేఱొకభాషనుగాని, యత్యంతమనమొనర్చి రచించిన వారుకారు. కావుననే సంస్కృత సాహిత్య వేత్తలకు మనయాంధ్రగ్రంథములయందును నేఁటి నవనాగరికసోదరులాపాదించుదోషములు కనుపట్టవు. ఇప్పటికే విస్తరింపఁ

బడినదిగాన మన పూర్వుల పరిశీలనాజ్ఞానము నొకింత పరాక్రమించి విరమించుచున్నాఁడను.

‹‹శ్లో॥ చకాశే పనసప్రాయైః పురీ షండమహాద్రుమైః”

ఇందశ్లీలాదుల నాపాదించి వర్ణించియున్నారు. ఇట్టివారు సంభోగశృంగారవర్ణనము నింద్యమేయగు నెడల సహింతురా! గ్రామ్యాదిదోషములుకూడ నౌచిత్యముంబట్టి క్వాచిత్కముగా సమ్మతించియున్నారు.

‹‹శ్లో॥ ఉత్తానోచ్ఛూనమండూకపాటితోదరసన్నిభే
క్లేదిని స్త్రీవ్రణే భ్రాంతి రకృమేః కస్య జాయతే”

ఇది జుగుప్సాకరమైనను శాంత్యుక్తియందు దోషముకాదని కావ్యానుశాసనాదులలో వ్రాకుచ్చియున్నారు. కొన్నివిదూషకోక్తులలో దుష్టములు కావని విడఁదీసియున్నారు, ఆయావిషయము నెత్తికొన్నచో నివ్వది తుదముట్టదు. మీవంటి ప్రాజ్ఞులెఱుఁగనివిషయము నావంటి కించిజ్జ్ఞునకు సులభసాధ్యముకాదు.

‹‹అనుక్తమన్యతో గ్రాహ్యమ్’’

తేలినసారమిది. నేఁటినవనాగరికులశంకలు పిచ్చిశంకలు. కొందఱు లేనిపోనిరోషమునుగల్పించికొని తక్రాదిపానమును మానుకొనుచున్నవారు కలరు. అట్లే వీరును నని యెఱుఁగునది. వీరిని మనము సంస్కృత విద్యాభ్యాసమునకుఁ బురికొల్పవలసియున్నది. వారే తదనంతరమున దీని మంచిచెడ్డలు గుర్తింపఁగలుగుదురు.

‹‹గోకులాష్టమికి తురకసాహేబు నడుగుట యుక్తముకాదు.,,

మఱియుఁ గావ్యనాటకాది పఠనము నిర్భరమును నిరతిశయమును నిర్ద్వంద్వమును నగు బ్రహ్మానందము ననుభవించుటకే పుట్టినదికాని కేవల చరిత్రమాత్రవిజ్ఞానమునకుఁ గలుగలేదు. తత్తద్వర్ణనలు మానుకొన్నచో నది కావ్యమే కానేరదు. వలసినచో గుహ్యద్వయవయవములనుగూడ వర్ణించుటకుఁ గ్వాచిత్కముగ సమ్మతించియే యున్నారు. కాని నైఘంటిక పదములచే వర్ణించినచో నశ్లీలాదులలోఁ జేర్చియున్నారు. మోహనాలయాది పదములచే వాడుట తప్పుగాదని రఘువంశాదు లుద్ఘోషించుచున్నవి. వ్యంగ్యమునకు లక్షణము చెప్పుచు.

‹‹కామినీకుచకలశవచ్ఛమత్కారకారిత్వమ్’’

అని లక్షణవేత్తలు నిర్వచించిరనుచో సహృదయులకు సర్వమును విస్పష్టమే యగునుగాన విస్తరింపక యింతతో ముగించుచున్నారము.

(చతుర్థాంధ్ర మహాజనసభ, కాకినాడ.)

శ్లో॥ వందేమాతర మార్యచుంబితపదా మాసేతుశీతాచల
ప్రఖ్యాతాం కమనీయశైలవిపిన స్వాదూదకప్రహ్లాదినీం
నైకస్వాదిమపూరపూరితఫలత్కారుట్సమేతోర్వరాం
నానాభాషిత భూషితాంచ విదుషీం వీరప్రసూ శేఖరాం. 1

సీ. అభ్రచుంబితశిరో దభ్రంబులగు పూర్వ
పశ్చిమోత్తరగిరిప్రతతిచేత
మధురనిర్మలపయఃప్రథితంబు కామ సం
తతముగఁ బ్రవహించునదులచేత
తరులతాగుల్మకందవనౌషధీనిదా
నములచేఁ దగు కాననములచేత
సంపూర్ణసర్వసస్యప్రశస్యములైన
కమనీయభూమిభాగములచేత

గీ. నుప్పతిల్లెడు దొమ్మిదింటికిం గాకప్రదేశ
మునకుఁ బోకుండ సంసారమును భరించి
శూరులును పండితులునగుసుతులఁగన్న
తల్లులకు తల్లి! భరతమాతకు జయంబు. 2

సీ. చాళుక్యభూపాల సర్వతోముఖరాజ్య
పరిపాలనంబున గరిమవడసి
కాకతీయనరేంద్రకలితసింహాసన
శాసనంబున సుప్రశస్తిఁగాంచి

ఆర్వీటివంశజాంగోర్వీశ్వరప్రాభ
వమున నిస్తులితవైభవముఁ బొంది
విజయనగరరాజ్యవిక్రమసాహచ
ర్యంబుచే విఖ్యాతి నగ్గలించి.

గీ. రెడ్డిరాజులచేత కీర్తినివహించి
వెలమ సంస్థానములచేత వినుతికెక్కి
నేటి కాంగ్లేయ సామ్రాజ్యపాటవమున
ప్రబలు మన యాంధ్రమాతకు వందనములు. 3

సీ. గోదావరీనదీపాదోదకముఁ ద్రావి
ఫలియించు కేదారవసతివలన
కృష్ణానదీమహాత్మ్యదృష్టినిగ్రహయో
గముచే ఫలించుభూభాగమువలన
తుంగభద్రానదీతోయంబు సస్యసం
పూర్ణంబుగాఁ బెంచుపుడమివలన
పెన్నాతరంగిణీసను ... బనిగ
సౌరభిఁ గనుచున్న నేలవలన.

గీ. మఱియు ఋషికుల్య మొదలైన సరిత్తులవలన
తనుజులను కష్టపడి పెంపొనరుచు నాస్థ
గౌరవముతోడ తనసునానాంగోక
దనరు మాయాంధ్రమాతకుఁ బ్రణతిశతము. 4

సీ. రాజరాజనరేంద్రు తేజోవిభూతితో
నెయ్యంబుగన్న నన్నయ్యవలన
కుమారసిద్ధినృపాలుమహనీయకీర్తిచే
మహిమఁ గన్న తిక్కన్నవలన

సన వేమభూపాలుఁ డునయుతో లక్ష్మికిఁ
బట్టైన శ్రీనాథభట్టుని వలన
కృష్ణరాయునికీర్తి కిరవులై పేరు జెం
దిన ఘనుల్ పెద్దనాదికులవలన
గీ. మఱియు సోమన పోతన మారనాది
కవులవలనఁ గవిప్రసూఖ్యాతిఁ గాంచి
యాంధ్రభాషాప్రపంచ మేమంతకనేటి
దనుక నిలిపిన యాంధ్రమాతను జూడుఁడు. 5

సీ. మనభాషతోడనే మనతల్లికి సమగ్ర
విభవు లేకుండఁ గాపింపవలయు
మనయింటికిపెత్తనం బొనరించుచును మన
యమ్మయే మనలఁ గాపాడవలయు
మనమండలంబున మనతల్లి వేఱున
సింహంగా గృహముఁ గట్టింపవలయు
మనసహోదరులు సామంజస్యమున నేస్తు
చనువులే మనమెల్ల చనువవలయు
గీ. మనను గాపాడఁదగు ప్రయత్నములెల్ల
వలభమున కిత్తిగా మన సోదరులకు
మాతృభాషను వార్తఁ బఱగవలయు
నాంధ్రవీరులారా మా యన్నలార. 6

సీ. ఆంగ్లేయసామ్రాజ్య మధిపతి స్వాతంత్ర్య
మునొసంగ మనకిది మొదటిమెట్టు
మన మెల్ల నైక్యసంపద మీరఁగావించు
మనపురోవృద్ధికి మునికిపట్టు

మనభాష యభివృద్ధి ఘనతయు సర్వశా
స్త్రపరిపూర్తి వహింప రచ్చపట్టు
మాతృసేవ త్యజించి మన మన్యసేవకై
దాటిపోనీయని త్రాళ్ళకట్టు
గీ. మొనయుసంఘదురాచారములను నెట్టు
రాజభక్తిని గూల్పని రాతిగట్టు
స్వీయగౌరవ మరికట్టు చెంపపెట్టు
మానకుం డాంధ్రజనులార మనలపట్టు. 7

సీ. విభజించియును ప్రజాభిప్రాయమునుబట్టి
వంగదేశము గలుపంగలేదె
కోరినమాత్ర బేహారురాష్ట్రంబది
ప్రత్యేకముగఁ జేయఁ బడఁగలేదె
శాసనసభకుఁ బ్రజాప్రతినిధులను
నెన్నుకో నధికార మీయలేదె
అనుమతింపఁగలేదె హైందవంబగు విశ్వ
విద్యాలయంబు స్థాపించుటకును
గీ. కోరికలు కోరినంత చేకూరలేదు
మానకటంచుఁ బ్రయత్నంబు మానరాదు
పట్టుదలమానకుం డాంధ్రపట్టులార
తెగువఁ జూపిపుడీ తెల్గుదిట్టలార. 8

సీ. మనపురోవృద్ధి సాధనము లాలోచించు
సభ లిట్టులే యేట జరుగుఁగాత
మొలకలెత్తిన తెల్గు 'మూమెంటు' మనపెద్ద
యన్నల కభివృద్ధియగునుగాత

ఆబాలగోపాల మాంధ్రు లందఱు రాష్ట్ర
విభజన కేకీభవింత్రుగాత
సామ్రాజ్యశాసనసభలోన నీరీతి
తీర్మాన మొక్కటి తెత్రుగాత
గీ. భాషలంబట్టి రాష్ట్రవిభాగ మొకటి
మొదటఁ గావించుదురుగాత పిదప నిండి
యాను నాస్ట్రేలియాఁబోలునట్టిదాని
నొనరుతురుగాత మన దొరతనమువారు. 9

(ఆంధ్ర సాహిత్య పరిషత్తు, కాకినాడ.)

గీ. చెన్నపురమునఁ గాఁపుర మున్నయట్టి,
యాంధ్రపరిషత్తునకు శుభప్రాప్తిరస్తు
ఆంధ్రభాషకు వాదంబు లాడుచున్న
యుభయపక్షంబులకు నైక్య మొదవుఁగాక.
సీ. ఆంగ్లేయభాషాంగనానుకూల్యంబున
సరిలేని సాహిత్యగరిమ నడసి
దేవభాషాంగనాసేవనాబలమునఁ
దులలేని సౌభాగ్యకలనఁ గాంచి
నన్నయాదులు కవినాథు లేర్పఱచిన
మొనలేని మార్గంబు ననుసరించి
ప్రతివేశినుల నన్యపరిషత్కులస్త్రీల
ప్రతిలేని యాచారపటిమఁ గాంచి
గీ. ముద్దుబిడ్డలు మాటాడుసుద్దులెల్లఁ
జక్కపఱచుచు నభివృద్ధి కెక్కుఁగాక

నాంధ్రసాహిత్యపరిషద్భాగ్యలక్ష్మి
సద్యశోశక దిక్కులఁ జాటుకొనుచు.

సీ. దాతృత్వమందు రాధాతనూజాతున
 కవల నేఁడాకు లెక్కువ పఠించె
నపరిమితాదృష్టమందు సుదర్శన
 ధరణిజానిని దలదన్ని మించె
శాల్యంబునందు సౌశీల్యాదిగుణముల
 ధర్మరాజును దఁజాఁటి మించెఁ
జిన్నతనంబునం దన్ని దిగంతంబు
 లును తనకీర్తికామినికిఁ జూపె
గీ. నాంధ్రభాషను బోషించె నట్టిఘనుఁడు
రావుకులమణి శ్రీసూర్యరాయనృపతి
నేఁటియుగ్రాసనాధిపుం డౌట మూడ
నాంధ్రపరిషత్తు చేయుపుణ్యంబు గాదె.

సీ. ఇంగ్లీషుభాషలో ఎం. ఏ. బి. ఎల్. దాఁక
 ప్యాసు చేసిన మహాపండితుండు
సంస్కృతాంధ్రంబుల శతఘంటకవనంబు
 పచరించినట్టి విద్వత్ప్రభుండు
ఆనందదంతీశ్వరాఖ్య రాజాఖ్యుండ
 లుస కెంతయును బ్రీతి మనిన మేటి
విజయపురీమహారాణవిద్యామహాశాల ప్రి
 న్సిపల్ పదవి గాంచినఘనుండు
గీ. ధరఁ గిలంబ్యాన్వవాయసుధామకిచి
యనఁగ నొప్పారు రామానుజార్యమౌళి

నేఁటియగ్రాసనాధిపుం డౌట చూడ
నాంధ్రపరిషత్తు సేయు భాగ్యంబు గాదె.

(ఆంధ్ర సాహిత్య పరిషత్తు, రాజమండ్రి)

మ. స్మయమానాంధ్రిమయప్రసిద్ధకవితాసామ్రాజ్యపట్టంబు న
న్నయ కర్పించిన నీపయఃప్రసృతి కీనాఁ డాంధ్రసాహిత్యవా
జ్మయవల్లీతతి నాంధ్రలోకహృదయాహ్లాదస్థితిఁ బెంచి భ
వ్యయశోభూతులు గూర్చు టొక్కవిషయంబా? తల్లి! గోదావరీ. ౧

సీ. చినిఁగిపోయినప్రాఁతచీర కట్టక పట్టు
కోక లేటి కటంచు గొణఁగువారు
ముసుఁగు వేసి విభూతి నొసటిపైఁ బూయక
సింగార మేలంచుఁ జెప్పువారు
ఇష్టమైనట్లు లూహింప కేటి కీ
పదసౌష్ఠవం బంచుఁ బలుకువారు
పడిసువర్ణములు సంపాదింపఁ జాలక
కైసేఁత లేలంచుఁ గనలువారు

తే. గీ. నీమతము నీస్వరూపంబు నీనియమము
పాడుసేయక యుండఁ గాపాడుఁగాత
మాంధ్రసాహిత్యపరిషద మహరహంబు
సరసగుణపేటి! యాంధ్రభాషావధూటి! ౨

సీ. అష్టభాషలకు వాగనుశాసనుండైన
నన్నయ్యకవి పెంచినాఁడు మున్ను
ప్రేమానుబంధమ్ముతో ముద్దుముచ్చటల్
తిక్కన్నకవి మున్ను తీర్చినాఁడు

పసువుగాఁ బల్లకీపై సర్వదేశముల్
శ్రీనాథకవి మున్ను త్రిప్పినాఁడు
లలితశయ్యారసాలంకారవస్తువుల్
పెద్దన్నకవి మున్ను పెట్టినాఁడు
తే. గీ. అట్టికవితావధూటి కోయార్యులార!
యిచ్చవచ్చినయట్లు మీరానచ్చినట్లు
నగలు నాణెమ్ములును బెట్టఁదగును గాని
సూత్రములు త్రెంపకుం డాంధ్రసూరులార! 3

—♦ భక్తి ♦—

(శ్రీ సత్యనారాయణస్వామి.)

సీ. ఇనుగంటిరామరాయనికొండయందు స్వ
యంవ్యక్తమయ్యె నేయనఘమూర్తి
తాఁజనించినవాఁడి తత్పర్వతమునకు
రత్నగిర్యాఖ్య నేర్పఱచె నెవఁడు
అన్యసంసేవనం బంగీకరింపక
యినుగంటికులులఁ గైకొనియె నెవఁడు
ఎన్నివిఘ్నములాఁగ నున్న నవ్వాని నొం
టరి సేవకులచేత నడిపె నెవఁడు.
తే. గీ. తనదుభక్తుని నినుగంటిఘనకులీను
సుప్రకాశుఁ బ్రకాశుఁ బ్రోచుత మతండు
ఇంతకన్నను విభవమ్ము లెసక మెసఁగ
సత్యనారాయణస్వామి నిత్య మోమి. ౧

ఉ. ఎన్నియొ యుత్సవమ్ములు మహిం గల వయ్యెడ కేగువార లా
ఘన్నత గాంచుటల్ గల దబద్ధము గాదిట నట్టిపీడ మే
మెన్నఁడుఁగాని మోదునకు నేనియుఁ గన్నది లే దొకప్పుడున్
విన్నది లేద యీమహిమ వే లిటువంటిశరణ్యు లుండిరే? ౨

సీ. ఇనుగంటివంశపావను లైనరాజుల
ప్రాభవంబునఁ బ్రోవఁబడినవారు
సత్యనారాయణస్వామి కళ్యాణోత్స
వంబులకై సాయపడెడువారు
బ్రాహ్మణభక్తి దైవప్రపత్తియు గల
వినయంపుఁగలిమిచే వెలయువారు
బండిమీఁద నిలఁబడి వంచి కొబ్బలినైన
నడిదంపుఁబోఁటుచేఁ బొడుచువారు

తే. గీ. అన్నవరమునఁ గాఁపురం బున్నవారు
నేఁటికిని బూర్వపద్ధతి నిలుచువారు
పరమభక్తులు నైన కొంటరులనెల్ల
సత్యనారాయణస్వామి సాఁకుఁగాక. 3

సీ. పదిమూఁడువేలగోపస్త్రీలపాలింట్ల
నిల్లటం బుండిన యెమ్మెకాఁడు
పంపానదీతీర శాలపుష్పారామ
మాకంద లలిత పుంస్కోకిలంబు
మహాఁడుకన్నులవేల్పు మొదలైన జేజేల
కెల్ల నీడ నొసంగు నల్లమబ్బు
సూర్యప్రకాశ భాసురచిత్తనీరజం
బిల్లుగా నెపుడు వత్తిల్లుబాల

తే. గీ. అన్నవరమునఁ గాఁపురం బున్న గేస్తు
రమ్యగుణుఁ డైన సత్యనారాయణుండు
మమ్ము మాప్రభువర్యుని మమతఁ జూపి
ప్రోచుఁగావుత మెప్పుడు ప్రభూతకరుణ. ౪

దశావతారము.

ఉ. ద్రుచ్చిలి వేదముల్ జలధి మున్గినరక్కసు నుక్కడంపఁగా
మచ్చెమవై మహాజలధిమధ్యమునన్ జొరఁబాఱి యచ్చటన్
గ్రచ్చఱ వానిఁ జంపి యలకాంచనగర్భున కాగమంబు లం
దిచ్చిన నీచరిత్ర కివియే పదివేలనమస్కృతుల్ హరీ. ౧

చ॥ జలనిధి పేరి హీరకలశంబున మందరభూధరంబు పే
ర్గలయులకవ్వమున్ జొనిపి త్రాడుగ సర్పవిభున్ బొనర్చి దై
త్యులు సురలున్ మథించుతఱిఁ దోడన మంధర మప్పయోధిలోఁ
పల మునుఁగంగఁ గూర్మమవు పైకెగనెత్తినదేవు నెంచెదన్. ౨

చ. తపమునఁ బద్మసూతికి ముదం బొనరించి వరంబుగాంచి దే
వపతి నదల్చి దేవతల బాధలు పెట్టుచు హేమనేత్రుఁ డి
ట్టిపనులచేత భూమికి ఘటించెడియాపదఁ బాపనెంచి యా
రిపుని కిటీంద్రమై త్రుటి హరించినదేవు హరిన్ దలంచెదన్. ౩

చ. కొడుకు హరీ! హరీ! యనుచుఁ గోవిదమాన్యుఁడు సంస్మరింపఁగా
దుడుకుతనం బటంచుఁ బగతోఁ గొమరున్ గను గోదు వెట్టునా
చెడుగును రూపుమాప నరసింహమవై యుకుకంబమందునన్
బొడమిన సర్వలోకజనపూజ్యచరిత్రుఁ దలంతు నిన్ హరీ. ౪

క. కడుఁ జిన్నివడుగవై మూఁ
డడుగులు పుడమిని బలీంద్రు యాచించిన యా

గడుసుందనంబు భక్తుల
యడుసుందనముఁ హరింప నగుఁగాక హరీ. ౫

చ. ఇరువదియొక్కమాఱు ధరణీంద్రుల నుక్కడఁగించి రక్తసా
గర మొనరించి యందుఁ బితృకర్మ మొనర్చి మహానుభావుఁడై
పరశువు మూఁపునుండి యిలపై నిడి శాంతమనస్కుఁడై శివం
కరముఁ దపం బొనర్చినజగన్నుతు రాముని సంస్మరించెదన్. ౬

చ. జనకునియానతిన్ గహనసద్మములన్ బదునాలుగేండ్లు దే
వన మొనరించి యయ్యెడ నపాత్రుఁడు రావణరాక్షసుండు భా
ర్యను హరియింపఁ గోఁతులదొరన్ జెలిగాఁగొని వానిసేనప్రా
పున దనుజేంద్రుఁ గూల్చి యశముం గయికొన్న నిను న్నుతించెదన్.

ఉ. ఘాతుకుఁ దల్లిదండ్రులను గాఱియవెట్టిన యుగ్రసేనజున్
మాతులుఁ గంసునిన్ గెడపి మధ్యమపార్థుని చిత్తశుద్ధికై
గీతలుసెప్పి కౌరవుల గీటడఁగించినవాసుదేవు వి
ఖ్యాతుని సంస్మరించెద మహాత్మునిఁ గృష్ణుని వీతతృష్ణునిన్. ౮

తే. గీ. బుద్ధరూపంబుచేతఁ బ్రబుద్ధుఁడవయి
జనులఁ దత్కాలదుర్మత శ్రవణమనన
దుష్టులను శిష్టుల నొనర్చి పుష్టి జగతి
కొసఁగు నీకు నమస్కార మోమహాత్మ ! ౯

తే. గీ. దుష్టజనతాప్రభూతమై శిష్టరహిత
మై యధర్మభూయిష్ఠమ్మునైనధరణిఁ
గలి హరించి ప్రోచుటకునై కలికిమూర్తి
వగుదువఁట ! దేవదేవ ! నీకగుత జయము. ౧౦

---

*

(శ్రీసర్పవరపు భావనారాయణస్వామి.)

సీ. ఇందిరాసుందరీమందిరాంతఃపురా
 లిందచారిమిళిందనందనములు
భక్తమానసవియత్ప్రదేశనిరాయాస
 సంచారభాస్కరస్యందనములు
అమరలోకాధిపప్రముఖసూత్రకిరీట
 కురువిందమాణిక్యకుందనములు
ఏకహారప్రసారాకులీక్రియమాణ
 రక్షఃకులాంగనాక్రందనములు
తే. గీ. నీకటాక్షమ్ము లోకకొన్ని నెఱపుమయ్య?
 కలితతులితేశ్వరత్వసంక్రందనములు
 భావనారాయణస్వామి పరమపురుష !
 భక్తరక్షణ నీ కివే వందనములు. ౧

సీ. శ్రీవైష్ణవులు ప్రక్క సేవకై గుమిగూడ,
 గాయకుల్ సంగీతకములు పాడ
విప్రోత్తములు వెన్క వేదముల్ పఠియింప
 నర్తనాంగనలు ముందఱ నటింప
వైణ్ణికులు బిట్టువాద్యముల్ వాయింపఁ
 జూచువారల కెల్లఁ జూడ్కి నింపఁ
బ్రతియింట మంగళారాత్రికల్ గ్రహియింపఁ
 జందనగంధులు సంచరింప
తే. గీ. గరుడవాహన మెక్కి శ్రీవరవరముని
 తోడ శ్రీదేవితోడను గూడి నేఁడు

భావనారాయణస్వామి బయలుదేరె
సర్పపురమున ముక్కోటిసమయమందు. ౨

సీ. జోహారు దుష్టరక్షోరాజశిక్షణ
దక్షచాయతంప్రతాప! నీకు
దండంబు భక్తవత్సలకటాక్షవిలాస
జాలపాలితజగజ్జాల! నీకు
వందనంబు దిగంతపాలమౌళికిరీట
పీడితమణిపాదపీఠ! నీకు
మ్రొక్కులు దేవతాపూజనీయాధిక
ప్రీయమాణవలచ్చరిత్ర! నీకు

తే. గీ. శరణు సంసారిరాఘవాచార్యహృదయ
పంకజాతనివాసనిష్పంద! నీకు
గరుడవాహన మెక్కి నిగ్రామమేగు
చుండుదేవుండ! నారాయణుండ! నీకు. 3

నా రా య ణ దా సు.

తే. గీ. ఎన్నియో వత్సరములాయె నేను నిన్నుఁ
గాంచి నారాయణుఁడ? నీకథను వినియు
మాప్రకాశరాయనుని కుమారిపెండ్లి
కారణమ్మున నినుఁ జూడఁ గల్గె నేఁడు. ౧

చ. కడియము వచ్చితంట? ననుఁ గాంచెడిపూనికతోడ, నాఁడు మా
బుడుతని నడ్గితంట! పోలమూర్ జనె నంచువదించెనంట! వెం
బడిగ 'మోటారు' నెక్కి మునువచ్చినత్రోవనె యేగితంట? మి
త్రుఁడ? యలరాజరాట్సురికిఁ దొందరపాటిటు సేయ నాయమే. ౨

క. తొందరపాటునకుఁ ఫల
మందితి మావిభునిచేత నానీతుఁడవై
యుందఱిలో నేదెప్పఁగ
సందిచ్చితి వౌర? యెంతచతురుఁడ వొక్కో? 3

గానము.

సీ. సంజీవరాయనిసంగీత మెచ్చన్న
నాగరత్నము నేమనఁగవచ్చు?
నాగరత్నముపాట నాణెం బటందుమా?
కోటయ్య కేమాట గూర్పనొప్పు?
కోటయ్యపాటయే గొప్పదటందుమా?
సంగన్న నేమి యనంగ నగును?
సంగన్నపాటయే సరసం బటందుమా?
కలుగునేమొ? వేఱొకండు ఘనుఁడు

తే. గీ. అదియునుంగాక గానరసాబ్ధి మునిఁగి
తేలలే కెట్టులో తేలి యోలి మరల
మున్గి మఱితేలి మఱిమున్గి మొనసి తేలఁ
జాలకున్నట్టిసభ కేమి శక్తి గలదు. ౧

క. సంగన్న యనుట కన్నను
సంగీతన్న యనఁ గొంతసంగతమౌ నీ
సంగన్నశాస్త్రిగారి న
నంగా వాయించి తపరనారదమౌనీ? ౨

ఉ. మ్రింగునొ లేక ముక్కుఁగొని మిక్కిలి నొక్కునొ? లేక మీఁదికిన్
జెంగున దాఁటునో? యనఁగ చేష్ట లొనర్చెడివారి పాటలే

రంగుగనూడుచో వినఁ గరంబుఁ గుతూహల మబ్బు రాముసు
బ్బాంగజు పాట శ్రోత్రముల కక్షులకున్ ముద మూరఁ జేయదే? ౧

క. తెగఁ బాడినవైఁ బాడెడి
వగనొక్కికలును ననంగు వగలఁ బొగులుపై
నొగిలిన మగువల కళలును
సొగియించున్ రామసుబ్బసూరి వరేణ్యా. ౨

శా. కాంతమ్మాగతి జంత్రము న్నపుడున్ గాంతమ్ముగాఁ జూపుటన్
గాంత్రప్రక్రియఁ గీర్తనల్ నుడువుటన్ గాంతాస్వనం బూనుటన్
'గాంతయ్యా' యని యూతనిం బిలుతురో? కాకంతయున్ మున్నె వా
కాంతుం డారయఁ గాన నీతని కిటుల్ గల్పించెనో? నామమున్ ౧

ఉ. పాడినపాట యంతయును బ్రాణదమై తనరారనప్పుడే,
సూడిదగా సుహృత్తతిని జొక్కఁగఁ జేసెడిఁగాక గానమే
జాడనో యెట్టులో యొకటి చక్కఁగ నుండిన నేమి? యంతయున్
గాడిదగత్తరైన నది గానమొ? గాయకుఁ డౌనె? యూతఁడున్. ౧

క. తన యెదుట నున్నవారల
ననయముఁ దలలూఁపఁ జేయునాతఁడు దాగా
యనుఁ డౌనుగాక మాటికిఁ
దనతలఁ దాఁ ద్రిప్పికొనునతఁడు గాయనుఁడే? ౨

క. మునిసాములనఁగ నెందును
ననురాగము నందువారలా? నీగాన
మ్మునయందు వెఱ్ఱిమోహము
గనునీమునిసామి యెట్టిగానమ్మొకదా? 3

ఉ. బాదుగుఁ దన్న కారణముఁ బట్టి వచించుటగాదు నిక్కమీ
చందపుగాత్రముల్ మృదులశైలియు నైపుణి గూడఁ గూడుటల్
వందలవేల మ్రొక్కులను వచ్చెడి లక్షలఁ గల్గు నేమొకో?
సందియ, మొంత యేనియును జక్కఁగఁ బాడితివయ్య! లక్ష్మణా? ౮

ఉ. గానమునన్ గవిత్వమున గాయనగాయనులన్ గవీంద్రులన్
ధ్యానమునన్ జపమ్మున మహాత్ములచిత్తములందు వెన్నెలన్
జ్ఞానమునందు మౌనమునఁ గల్గినశక్తి నెవం డెఱుంగు వి
ద్యానిధులైనవార లెవరైనను వంద్యులు వంద్యులెమ్మెయిన్ ౧

క. ధనకోటిపాట కేమి
చ్చిన ఋణముల్ దీఱఁగోరు చెప్పవలయు యు
క్తిని నొక్కఁ డిచట నయ్యా
ఖ్యను యిటునటు చేసి యొసఁగ గౌరవము గదా? ౨

తే. గీ. తిత్తి మన్నింపఁ బడదొక్కొ? దేవదారు
కట్టుకుతు లేదె మిక్కిలి గౌరవంబు
గుట్టుపుల్ వెండ్రుకల కెంతగొప్పలేదు
విద్యగలవస్తువుల కెంత విలువఁ గలదె. 3

మ. భువిలో విద్య లనంగ నెట్టివియొ? సంపూజ్యత్వ మవ్వానిలోఁ
గవు లెద్దానికి ముందొసంగ వలెనో? కాకన్నియుల్ విద్దెలో?
చవి యెద్దానికి నిర్వివాద్యమొ? యశస్సంపత్ప్రదం బేదియో?
యువతీగానము లెట్టివో? తెలిసె నోహో! నేఁటికిన్ గోటిరో. ౪

క. ధనకోటికి ధనమిచ్చుట
మనవి యేమొ? యిది యెట్టులుండ మన మందఱముల్
ఘనతయు వినుతియు విత్తము
ధనకోటికి నొక్క లెక్క? ధనముల్ గినముల్. ౫

తే. గీ. మోహినీవేషధారియా శ్రీహరిం గని
మోహవార్ధిలో మున్గు శూలి తీరు.
జనకు ననిమిత్తమగు కృపాధనమువలన
మోహినీగానసభ వృద్ధిఁ బొందుఁ గాత. ౬.

ఉత్పలమాలిక.

ఉ. 'కోటయగారు గానమున గొప్పవహించి' రటన్న యట్టి యు
ద్మాటకుఁ గోపమంది యొక మాన్యుఁడు నన్నుఁ దఱఁగాలుగా నిరా
ఘాటత నన్నియో గొణఁగెఁ, గాని యదేమి పురాకృతంబొ? యీ
పాటకు నామనమ్మున నసారముదంబు జనించినట్టు ల
ప్పాటకుపాటకుఁ గలుగు పద్ధతి నొప్పడ జేమి సేతు? నీ
కేటికి గానపుఁ విషయ మించుక యేని యెఱుంగ పూరకే
మాటికిమాటికిఁ దెలియుమానిసివోలె నటింతు వందురా?
నోటికి బుద్ధిచెప్పికొన నానువిధాల యతించినఁ నిరా
ఘాటతఁబూని వాఁగుటకుఁగాఁ బ్రయతించిన నేమి సేతు? నే
మాటల కేని యోర్చి తనమానసమందలి యూహ తెల్పుకే
బూటక మాడ నోరువనిపూరుషు లక్షణమయ్యె నేని "యీ
కోటయగారు గానమునకుఁ మన బాదరునందు మేటి" యం
టేటికి హెచ్చుగుఁ? జగతి నెల్లెడఁ బేరువహించు యోగ్యుఁ డీ
మాటకుఁజాలఁడే? యకట? మానుప్రపంచములోన సత్యపు
మాటకుఁగూడ నెట్టి యవమానము వచ్చుచునున్న దద్దిరే! ౧

చ. కనకయశాస్త్రి! నీ దయిన గాత్రము సర్వవిధాల మిక్కిలిఁ
వినుతికిఁ బాత్ర, మెంతయు గభీరము మేనురవోషమాంబు నీకే
వినుటకు నేఁడు చూచుటకు నీసము భేదము గానఁజొచ్చు గా
యనకశిరోవిభూషణము నైతివి నీ సుకృతంబు స్వల్పమే? ౧

తే. గీ. గాత్రముండిన జ్ఞానంబు గలుగఁబోదు
జ్ఞానముండిన గాత్రంబు గలుగఁబోదు
రెండుగల్గినవాఁ డొక్కఁడుండు నూట
నాఁట, వారలలోఁ గడు మేటి వీవు ౨

ఉ. మోము వికారచేష్టలకుఁ బో గమకింపదు, గొంతుకుస్వరా
ఖ్యామయదోషముం గొనదు, హస్తము శస్త్రము లంతివాద్యమం
దేయుట లోటు నీకు? స్వరమే గడిపట్టునఁ బర్వతాగ్రపున్
భూములనుండి క్రిందఁ బడఁబోవు ఝురంబు భరంబుఁ జూపెడిన్. 3

—: కవులు. :—

(రవీంద్రనాథఠాకూరు.)

శ్లో. సర్వద్వీపవతంసచారుకవితామల్లీప్రసూనస్రజే
వాగీశాయ రవీంద్రనాథకవయే కుర్మ శ్శుభాశంసనం
హేలానిర్మితయాఽపి కావ్యసుధయా భాషాంతరీభూతయాఽ
ప్యామోదం వితనోతి య స్సుమనసాం సర్వప్రపంచేఽధునా. ౧

శ్లో. ఠాకూరువంశాంబుధిపూర్ణచంద్రో
దేవేంద్రనాథస్య సుతో మహర్షేః
బంగాళహూణాముఁదేశభాషా
నిధిః పురో భాతి రవీంద్రనాథః ౨

శ్లో. ఖండేఖండే నగర్యామపిచ జనపదే దేశభాషా స్వనూక్తం
పుణ్యా దేకాగ్రచిత్తాః పులకితవపుషో యస్య కావ్యం పఠంతి
వాగ్దేవీ యస్య వాచి క్షిపతి మధురసూక్తిం శీతలాం భూతధాత్రీ
స ర్వేషా మక్షియుగ్మం సపది వితనుతా మాతిథేయం రవీంద్రః. 3

సీ. అఖిలదేశసముచ్చయం బైనబహుమతిఁ
గణియించె నేసూరికౌశలంబు
రసవత్కథానకప్రసరణావిఖ్యాతి
కల్పించె నేకవికల్పనంబు
భరతఖండము కవిప్రభుజన్మఖని యన్న
ఖ్యాతి స్థాపించె నేఘనునిపేరు
సర్వవిద్యాగారచత్వరమ్ములయందుఁ
దాండవం బాడె నేధన్యుకీర్తి
తే. గీ. సుకవితాశక్తి నట్టిభాసురగుణుండ
వరుగుదెంచితివయ్య మాపురికిఁ గాకి
నాడ కీనాఁటికి రవీంద్రనాథ సుకవి
సార్వభౌమ! యిదే నీకు స్వాగతంబు. ౪
సీ. వంగరాష్ట్రము గర్వపడునట్టులు మహర్షి
దేవేంద్రనాథుఁ బుత్రీకరించె
భారతీయులు తుష్టిపడఁగ "నోబిలు ప్రైజు"
గైకొనె సరసమాకవనమందు
సర్వానుభవనీయసంగతుల్ చొనుపుచు
వర్షించెఁ బెక్కుకావ్యములు జగతి
నన్యఖండముల బ్రహ్మైక్యమ్ము వివరించు
గీతాంజలి రచించి కీర్తివడసె
తే. గీ. జ్ఞానమునయందెకాక యైశ్వర్యమందు
సైతము రహించె భాగ్యవిస్ఫూర్తి మెఱయ
నవసుధాసూర్తికి రవీంద్రనాథుకీర్తి
కభ్యుదయ మబ్బుఁగాత నిరంతరంబు. ౫

(ఒకకవయిత్రి.)

మ. జనసంబందితి సత్కవిత్వకలయున్ సత్సేన కావించి పెం
చినకైతన్ బరమాత్మసాత్కృతిగ వారిన్ సర్వమర్పించి స
జ్జనమాన్యత్వము గాంచి శాశ్వతయశస్సంతాన మార్జించితో
కనకాంబా? సతులందు నీ కురమ లోకంబుదు లేదెందులన్. ౧

శా. కాశీనాథునివంశదీపకుఁ డనంగా నెందుఁ బెంపొందు నా
గేశుం డేనును శ్రీపదాన్వయుఁడు శ్రీకృష్ణుండు లోనా సుధీ
వైశంపాయనులట్లు నీకుకవితన్ వర్ణించి నాఁడిచ్చునా
యాశీర్వాదము చాలదే? సుకృతి బ్రహ్మానందమున్ జెందఁగన్. ౨

క. ఉవిదకుఁ దిలకముకన్నన్
బ్రవిమలభూషణము లేదు ప్రారబ్ధమునన్
తవులదది నీకుఁ 'బాస్,
కవితిలకమవైతి లోటు గనుపడ దింకన్. 3

—: నానా సందర్భములు. :—

(కాకినాడ మ్యునిసిపలు సంఘము.)

సీ. అనుకూలసభ్యుల నరసి నేమించుకోఁ
గల్గిన పౌరసంఘుంబు గల్గి
ప్రజలమాటలఁ బట్టి పట్టణసౌభాగ్య
మొనగూర్చు మంచిసభ్యులును గల్గి
పట్టణం బభివృద్ధిఁబొందించుచుఁ బరిశుద్ధి
సలిపెడి యుద్యోగిజనులు గలిగి
సకలకార్యమ్ములు సవరించుకోఁగల
మేటియైనట్టిచైర్మేను గలిగి

తే. గీ. అన్నిపట్టణములకంటె మిన్నవగుచుఁ
గీర్తినడయుచు సుజనైకగేయమైన
గౌరవమ్మున కెక్కినై కాకినాఁడ
మ్యునిసిపల్ సంఘమా? వృద్ధిఁబొందుమమ్మ? ౧

సీ. ఓటర్ల భయపెట్టి చాటులంచములిచ్చి
సభ్యతాపదవి కాసపడువారు
అధికారులగువారి యాశ్రయబలమున
"మెంబరీషిప్పు" కామించువారు
సభకు విగ్రహాపుష్టిసలుపుచు యజమానుఁ
జేదిచెప్పినఁ జేతులెత్తువారు
చదువుసందెలురాక పదిమందిలోఁ దలఁ
ద్రిప్పికోఁగోరి యత్నించువారు

తే. గీ. సభ్యతాపద మాసించు సమయమందు
దప్పఁ దమవీధిచూడని ధన్యతములు
నీకు మెంబర్లుకాకుండఁ గాకినాఁడ
మ్యునిసిపల్ సంఘమా? వృద్ధినెనయుమమ్మ? ౨

(జర్మనీయుద్ధము.)

సీ. కదనప్రసంగంబు కలలోనిదగుటచేఁ
గనుమాటు చెందిన కత్తిపోటు
ప్రస్తుతావస్థకు బనికిరాకుంటచేఁ
బ్రాఁతగిల్లిన ధనుఃపాటవంబు
సౌఖ్యానురక్తి విస్తారమైయుంటచేఁ
బ్రాలుమాలిన మేటి బాహుబలము

అవసరం బిసుమంతయైన లేకుంటచే
మాయమైపోయిన మంత్రశక్తి
తే. గీ. మరల మనమెల్ల నొకసారి స్మరణసేయ
సమయ మేతెంచె నిప్పు డాజర్మనీల
దోర్మదం బడంగింపం బయలుడ వదుండు
రండు లెండయ్య? సంగ్రామరంగమునకు. ౧

(వినుకొండ.)

శా. ద్రవ్యాశన్ గాని కాని లోకమున సంస్తవ్యత్వసంపాదక
త్వవ్యామోహముచేతఁగాని యిటులేతాదృఙ్మహాధారణా
దివ్యాప్యంబవధానమున్ సలుప నేతేఁబోము ప్రాజ్ఞుల్ కవి
త్వప్యుత్పన్నులు పిల్వనంప నిరసింపన్ రాము నేతెంచుటల్. ౧
మ. అవధానమ్ములు మానుకొందమన మా కాయేఁటి కాయేఁడు చి
న్నవా లేకుండినఁ బెద్దవో యొనరుపన్ మాన్యుల్ కవిత్వాభిలి
ప్సునులీరీతిగ శ్రద్ధసేయునెడ నిష్టుల్ గామి మా కేల? యీ
వ్యవసాయమ్మును మాన మామరణ మో వాగ్దేవి! వీక్షింపుమా.
మ. సెలవమ్మా వినుకొండ! నీకిదె శుభాశీర్వాదపున్ దండ, ని
మ్మలబావి! భవదీయ నిర్మల పయోమాధుర్యముల్ క్రమ్మఱన్
గలుగుంగావుత మాకుఁ దావకశుభాకారాంఘ్రియుగ్మంబు నేఁ
డలఁబాల్తున్ దయయుంచు గుంటుహనుమద్దైవంబ! రామేశ్వరా. 3

(ఒక ప్రశ్న.)

మ. కవితాశోచ్యులు మాననీయులనియున్ గర్వగ్రగణుల్ తాదృశో
క్తివిశేషమ్మును నోఁచిరోరనియునున్ దెల్లమ్ముగావించు నీ

దు వివేకమ్మున కీపుర మ్మఖిలముం దుఃఖంబు చేయున్ దీని నే
సువివేకమ్మున మెచ్చఁ జేసెదవొ? యోసుబ్రాయ! వాక్రుచ్చుమా

మ. కవినా? నెట్టిఁడొ? కాకవిత్వకలనాకష్టుండనా? నెట్టిఁడో?
కవియే మాన్యుఁడొ? కాకవిత్వకలనా కష్టుండె తా మాన్యుఁడో?
సువివేకుల్ గుఱితింప నేరుతురు శోచ్యుల్ నేర రీకర్మ, మీ
వో? పరీక్షించి వివేకి, వేటిభ్రమ నీకో సుబ్బరాయా? యిటన్. ౨

శా. శాఖైక్యభ్రమఁ గల్మి మానసమునన్ జాడ్యంబు జన్మించి యా
లేఖన్ దాదృశరీతిగా నడపెనో? లే కన్యమేమున్నదో?
మౌఖర్యమ్మున మ్రోఁగు బాదరుపురిన్ మన్నించి వాక్రుచ్చు భూ
లేఖాగ్రేసర! సుబ్బరాయ! తెలియన్ లే నేను నీ భావమున్. ౩

శా. నీ తేజం బభివర్ణనీయము కదా నీ తెల్వి మాన్యమ్ము నీ
చాతుర్యంబు కవీంద్రగణ్యము, యశస్సాంద్రమ్ము నీరీతి నీ
కేతాదృఙ్మతిభేద మెట్లొదవె? నెంతే మూఢుడన్ లోక మీ
పాటిత్య మ్మెట్టు దాఁటెదో? తెలుపు సుబ్బారాయ! నాతోడుతన్.

శా. ఆలేఖన్ గని బాదరట్టుడికి న ట్లాబాలగోపాలమున్
"జాలున్ జాలునుఁడో?" యటంచు నెచట న్జాల న్నినున్ దూఱు నీ
శీలంబెట్టిది? తెల్వి యెట్టి? దకటా? చేతమ్ము తా నెట్టి దా
యాలోప మ్మొనరింపఁ గారణ మదేమీ? తెల్పు సుబ్రాణ్మణీ. ౫

శా. సామాన్యుండవుగా వుదారుఁడవు వాక్చాతుర్యధుర్యుండవున్
ధీమన్మౌళివిభూషణుండవు జగద్విఖ్యాత పాండిత్య వా
గ్భాముల్ మాన్యులుగాక కాకవులు నీకున్ మాన్యులైరి? నీ
యామోదం బది యెట్టిదో? తెలుపుమయ్యా? సుబ్బరాయాగ్రణీ.

శా. ఉండున్ గాక స్వశాఖగౌరవము లేదా కొంత? మహాపాండితీ
శౌండీర్యమ్మున నట్టి ప్రేమ లవలేశమ్మున్ గలా? దీని కా

క్క్రించుచున్ మెచ్చిన వాఁడు గన్పడఁడు నీ కార్పణ్యమిట్లింతలో
బాడాయమ్ముగ బైటవైచె నటు సుబ్బారాయమాత్యాగ్రణీ. ౭

మ. జరిగెన్ జాలో పొరపాటు, దీని కిదియో శాంతిన్ వచింపంజనున్
బొరపాటే యిది గాకయున్న యొక నిష్ఠో రేఖ తద్ధేతుతా
స్ఫురణమ్మున్ వెలిఁబుచ్చి బాదరుపురీశోకంబు నాఁగన్ దగున్
వ్యారలో నిందులకున్ గడంగఁదగు సుబ్బారాయ! వేయేటికిన్. ౮

శా. నా కాలేఖకతానఁ బొందగినవిన్నాణమ్ము లేశమ్మునున్
లేకున్న న్నను శోచ్యుఁగా నొడువ నాలీలల్ సహింపంగ రా
కేకాంతమ్మున నీకుఁ దెల్పితిని నీవేమేని బ్రత్యుక్తిచే
లోకమ్మున్ దనియించు పద్ధతుల నాలోచింపు సుబ్బాయఁడా! ౯

శా. శాఖాగౌరవమూని మొదలు యశస్సన్న్యాసమున్ గాంచిరో
మౌఖర్యమ్మున మ్రోఁగు గర్తపురిసీమన్ గబ్బముల్ జూడు వి
ద్యాఖమ్యల్ కదుమాన్యులై సుకవితాధన్యుల్ తదన్యత్వధీ
రేఖన్ జేరిరే? సుబ్బరాయ! మొఱ లీకీర్తిన్ లిఖింపించితో. ౧౦

శా. చాలున్ మూలము లేని తప్పుకవితాసంసారమం దీఁదుటే
వాలాయమ్మును వృత్తిగా మెలఁగు కొంప్రం బక్కటా? మాన్యమై
హేలాపాలితదిక్కటాహకవితాహేవాకవైభవుల్
తూలన్మోసయుఁ గాకపోయి రెటు లీదుఃఖమ్ము? సుబ్రహ్మణీ. ౧౧

మ. ఎవనిన్ స్వప్నమునందుఁ గన్గొనిననో నేవారి వాచాలతా
ద్యవివేకంబులు కొంపుమాయునొ కటా? యవ్వారుమాన్యుల్ మహా
కవి నీకట్టిఁడు కాఁడ నే ఘనులు దుఃఖంబొందరో దీనికిన్
సువివేకం బుఁడి సేయకే నొడువుమా! సుబ్బాయమాత్యాగ్రణీ. ౧౨

మ. అవధానంబు, బవధానమున్ దలఁచి యేయార్యుండు రాఁజొప్పు వా
ర్తవినాగాఁ బడఁగాని పాటిఁ గల ధీరమ్ముల్యశా కావ్యుల్

కవితాలోకమునందు మాన్యులె? యటుల్ కాతర్యముంగూర్పు నా
కవివర్యుండటులుకాఁడె? యెట్టులిది? చక్కంగ దెల్పు సుబ్బాయఁడా?

శా. నీకే తోఁచెనొ? యెవ్వరే నొడివిరో? నీవంటి ప్రాజ్ఞాళియుల్
లోకంబుం దురపిల్లఁ జేయు నయశోలోలత్వపున్ మానికిన్
బ్రాఁకంగ గోరుదురే? యశేని జగతిం బ్రాజ్ఞత్వ మెందుండునో
వాక్రుచ్చంగదవయ్య? నాకిపుడు సుబ్బారాయమంత్ర్యగ్రణీ. ౧౪

శా. నీశాఖం జనియింప నంతటనె నన్నేల్ దక్కునే? తెల్పు స
ర్వాశామండలమండనాయితయశఃప్రాగ్భారధౌరంధరీ
వైశాల్యప్రథమానుఁడౌ సుకవి, గవ్వల్ నీకుఁ జుట్టమ్ములై
యాశత్వమ్ము వహింతురే? కవితయుం దేమయ్య? సుబ్బాయఁడా?

శా. చుట్టాలన్న మహాభిమాన మది యచ్చో నున్నచో వారికిం
బెట్టింపందగు భక్ష్యభోజ్యములు నీ పెంపెందు నింపొందఁగాఁ
బట్టంబుట్టము లిచ్చి పుచ్చఁదగు, సంబంధంపు బాంధవ్యముల్
రెట్టింపందగు నంతెకాని యొరుఁ గాఱింతయ్య? సుబ్బాగ్రణీ. ౧౫

శా. నీయూహాఘాతికి నేను వచ్చునెడల న్నిన్నప్పుడే "యేమియ
న్యాయం బియ్యది" యంచుఁ బెండ్లిసభలోనం జేర్మిఁ బ్రశ్నించి పై
నీయాంతర్యము బైటఁబెట్టి పురము న్నీ చేతఁ దన్పింతుఁ గా
నీ యట్టబ్బని నేఁడు గోరవలసె న్నిన్ సుబ్బరాయాగ్రణీ. ౧౬

శా. లోకం బొప్పిన నొప్పకున్న నెటు లాలోచించియో వ్రాసి తా
కాకవ్యగ్రణులంత మాన్యులని నిక్కం బస్మదీయాగ్రమం
దాకాంక్షించెదు బంధురుం దనిపి నీ వవ్వారికిన్ మాన్యతన్
నా కన్యాస్వము సంఘటించెదవె? యన్నా! సుబ్బరాయాగ్రణీ. ౧౭

శా. ఏసారస్యము లేని పిప్పికవితం "హీంహీలు" లోకమ్ములో
ధీసంపన్నులు సారెకుం గుఱియ, వందిస్తోత్రముల్ సేయు మీ

దాసుల్ మాన్యులె? కాకవిత్వకలనాదైన్యంబు మాఱుంచు వి
ద్యాసంపన్నులుకారె మాన్యు? లిదియన్యాయమ్ము సుబ్రాయఁడా?

శా. నీ కీసంగతి లేశముం దెలియదో? నీకంటికిం జూపకే
యేకస్తాత్ముఁడుగాని ముద్రణమునం దీతప్పు గల్పించెనో?
లే కీపాకము నీకె తోఁచినదొ? యాలింపం బ్రయత్నించు నీ
లోకంబుం దనియించి నీనోడువు వెల్గుం గాక సుబ్రాణ్మణీ. ౨౦

మ. "ఎవఁ డాపండితుఁ?" డన్న యంతఁ దెగనీ ల్గింతేల? మీకక్కటా
కవితామర్మ మెఱుంగవైతిరి వృథాకాఱుల్ వృథా ప్రల్లదాల్ ?
వివిధమ్ముల్ లిఖియించుచుంటి రెవఁ డావిద్వాంసుఁ డీలాటిదు
ష్టవిధుల్ నేర్పినవాఁడు? చెప్పఁ దగదే? సర్వజ్ఞ నా ధీనరున్.

మ. ఎవఁ డాతం డతఁ డెందునుండు, నతఁ డేయేపిద్దెలన్ మేటి? పే
రెవ, రూ రెయ్యది? యీసమస్య యెడఁ దప్పేలా నిరూపించె? స
త్కవియేనా? యతఁడైన చోఁ దమకుమిత్రం బెట్టులయ్యెన్? వృథా
డివిడివ్వల్ లిఖియింప నేల? చెపుఁడా? డీకొందు మాసూఱతో.

మ: ఎవఁ డాపండితుఁ డన్నఁ దప్పగునె? యేమీ? తెల్వి తేటల్? వృథా
శివమున్ బూని దురాగ్రహాగ్రహములై "సీ"యంచు విద్వద్వరుల్
"తుపుతు" వ్వంచు నిరాకరింపఁ దగు మీదుష్పంకపుంబ్రల్లదా
"లవు మే"లంచని మెచ్చునాతఁ డెవఁడయ్యా? యెవ్వఁ డెవ్వండయా.

మ. ఎవఁ డాపండితుఁ డెవ్వఁ డెవ్వఁ డతఁ డేఁడీ? యేఁడీ? సాక్షాత్తుగా
శివుఁడో? బ్రహ్మయొ? చక్రపాణియొ? భవత్సేవ్యుండు చెప్పుండు మీ
కవనమ్ముం సభ నిల్పునేని యపు డక్కవ్యగ్రణీపాదవా
ర్భవముల్ శీర్షమునం ధరింతు మతఁ డెవ్వం, డెవ్వఁ, డెవ్వండహో.

ను. సవిశేషమ్ము నెఱుంగనప్డు పయిపై సవ్వార్లు గావించి యి
ష్టవివేకమ్మది వైటఁబడ్డయపు డేలా? రాఁడు. విద్వత్సభా

భవనప్రాంగణసీమ కెవ్వఁ డతఁ డెవ్వండో? వచింపుండు ధీ
రవరేణ్యుల్ విని సంతసించెదరు సారజ్ఞత్వమున్ మెచ్చుచున్. ౬

మ. ఎవఁ డెవ్వం డతఁ డెవ్వఁ డెవ్వఁ డలవాఁ డెవ్వాఁ డెవం డెవ్వఁడో
యవివేకమ్ములు గిల్కనేల? స్పృహణీయాత్మున్ మహాభాగు ధీ
రవరున్ దెల్పఁ డతండు మాకవితయున్ రాపాడుఁగా కమ్మహా
కవి పాడేయొనరించుఁగా కతఁడె ప్రమోక్కంబూనుఁగా కమ్మోయున్.

మ. ఎవఁ డాతం, డెవఁ డాతఁ, డెవ్వఁ డతఁ, డేఁడీ? యేఁడి? రాఁడేమి? భా
రవియా? భూరవియా? సభాస్థలికి మీరల్ రా నోనర్పుండు, తా
రవలోకింతురు పండితాగ్రణులు, కర్ణుల్యం బూరకే సారెకున్
గవినింద్యుల్ పొసఁగింప నేమియగు? వక్కాణింపుఁడప్పండితున్.

మ. ఎవఁ డాతండు? వృథా మిమున్ జెఱిచె మీ రింకేమి సేయంగలా
రెవని న్నమ్మినవాఁడు మీయెడల నిక్లేయమ్యొ మీసల్పు దు
ర్వ్యవసాయం బేక నెట్లునెగ్గుఁ? జెడినాఁతయ్యా గడేకార్లు? మీ
బవరమ్మున్ జెడె మందభాగ్యులరు? మీపాలింక నెట్లున్నవో? ౮

మ. ఎవని న్నమ్మితి నాడి, నాతఁ డేఁటులయ్యె, న్నేఁ డితం డిట్టుల
య్యె, వివేకం బడి సున్నయైనయపు డిక్లే బంగరున్ జేతఁ బ
ట్టె వృథా మన్నగుఁ, బైడి పాడువడఁగొట్టెన్ జాలు మీవ్రాతలం
దెవఁ డానందముఁ జెందు నాతనిని మీరిప్డేని వాక్రుచ్చుఁడీ? ౯

మ. ఎవఁ డాతండు భవత్పరాభవము నేఁ డెట్లో నివారించువాఁ
డవివేకంబునఁ గ్రొవ్వితెచ్చికొని నేఁ "డల్లల్లబీ"రన్నచో
నెవఁ డేమేడ్చెను, గొంతువట్టికొని నన్దేవాఁడు చొచ్చున్ సభా
భవనంబున్, వనరోదనంబు లేక మీపక్షమ్ము రక్షించునే? ౧౦

మ. ఎవఁ డాపండితుఁ డెవ్వఁ డెవ్వఁ డెవఁడో? యెవ్వండో? యెవ్వండో? దు
ర్భవులన్ జేర్చుక తప్పువ్రాఁతలను బ్రాత్రాల్పింపఁగాఁ జేసి మా

నవధర్మమ్మును వీటఁబుచ్చుచు దురాంధ్యమ్మందునన్ గ్రుగ్గి కా
కవియో? ఘూకవియో? యనందగుసుధీకాంతుం డతం డెవ్వఁడో.

(దాదాభాయి నౌరోజీ.)

శా. యుష్మత్స్వాపవశమ్మునం గలిగె నయ్యో! పారసీకాంబుజ
గ్రీష్మాదిత్యుఁడు సర్వజాతిమతసంకీర్ణుండు నీయుండియుం
భీష్మాచార్యులు దాదభాయి యనుచుం బేర్గాన్చు నౌరోజి కా
యుష్మత్త్రావధి; పెద్దదిక్కెవరు? నీ కోహో! యికన్ భారతీ! ౧

సీ. జాతీయభావసంస్కారంబు గావించె
నఖిలభారతవర్ష మైక్య మొంద
"హౌసాఫుకామన్సు" నం దొకమెంబరై
భారతావని కెల్లఁ బేరు దెచ్చె
బ్రదికెఁ దొంబదిరెండువత్సరమ్ములు సుజ
నశ్లాఘ్యమౌ జీవనమ్ముతోడ
హిందూజనులు వృద్ధి నొందుసంస్కారంపు
ఘనరాజపథంబు సంఘటిలఁ జేసె

తే. గీ. మనుజమాత్రుండె మతిదేవమంత్రి దాద
భాయినౌరోజి మనపెద్దభాయి యరఁగె
తల్లి భారతభూమికిఁ దగనికముపు
మంట గల్పించె దుఃఖాబ్ధి మనల ముంచె. ౨

సీ. అంబరచుంబితాయామంబు గల్గుఘ
నాలయ మ్మొక్కటి కూలిపోయె
గౌరవం బెసయు చక్రవిహార్యరాజంబు
కను జీర్ణమై నేలఁ గలిసె నొకటి

ఒకసౌధరాజంబునకుఁ గల్గెఁ గల్పితా
ష్ప్రపథగల ప్రతిబంధకంబు
తక్కినపెక్కుసౌధంబులలోపలి
ప్రాకారకుడ్యముల్ పగులఁజొచ్చె

తే. గీ. పలుగృహంబులు పాడుగాఁ బాలుపడిన
వనుమఁ దలపోయకమ్మ యున్నంతలోనఁ
జిన్నయిలు పెద్దయిల్లుగాఁ జేసికొనుచుఁ
బాసిపోకమ్మ భారతీ! భరతభూమి. 3

తే. గీ. ఐహికసుఖమ్ము వదలియు నచట "దాద
బాయినౌరోజి" శాంతాత్మ పరమసుఖము
గొనుచు మనసీమ మెల్లఁ గన్గొనుచు మిగులఁ
బాటుపడుఁగాక కైవల్యపదమునందు. ౪

శా. జంబూద్వీపమునందు మేల్భరతవర్షంబందు ముఖ్యంబు చూ
డం బాత్రం బయియున్న దీభరతఖండం బింపు మున్ముందు ను
ద్దండుల్ పుట్టిరి, పుట్టుచుండ్రిపుడు దాదాబాయినౌరోజిపీ
ఠం బెవ్వారిని నెక్కఁ జేసెదవొ? వేడ్కన్ జూచుకో భారతీ? ౫

(హంటరుదొర ప్రిన్సిపాల్)

ఉ. హంటరు గొప్పమేటి యని యాఘ్యులు మాటికిఁ జెప్ప వింటు నీ
వాటిపరీక్షకుం డు తలఁపన్ మఱియొక్కఁడు గాఁడటంచు మా
వంటికపీంద్రులన్ దెలిసి వచ్చినకార్య మొనర్ప వంచు నీ
ష్కంటక మైనపేర్మి నిటుఁ గానఁగవచ్చితి వేంకటేశుఁడన్. ౧

తే. గీ. రాజు లెందఱినో చూచి రాణ నలరి
యిపుడు నీదర్శనమున కే నేగుదెంచి

యుంటి నాడువిద్వత్తుకు యోగ్యమైన
పదవి నిడి గౌరవింతువం చెదఁ దలంచి. ౨

క. బీ, యే, కే కాదు సుమీ?
పాయక యెమ్ యేకు దాని పైతరగతికిన్
ధీయుతులు మెచ్చఁ బాఠం
బీయన వచియించు దాఁప నేమిటి కిచటన్. ౩

(మల్లాడిసత్యలింగము.)

క. మల్లాడిసత్యలింగం
బెల్లెడ వెదఁజల్లినట్టి యాధర్మము వ
ర్ధిల్లుత సూర్యుఁడుఁ జంద్రుం
డెల్లలు నున్నంతవఱకు నెసకం బెసఁగన్. ౧

శా. సంపాదించుట దానికిం దగినసంస్కారోపయోగంబు గా
వింపం బూనుట దానికిన్ మఱియు నిర్విఘ్నప్రచారంబు యో
జింపం బూనుట సత్యలింగమునకే చెల్లెన్ సమస్తంబు చే
యింపన్ గల్గినకాకినాఁడసుకృతం బేమందు వర్ణించెదన్. ౨

ఉ. శ్రీకరుఁ డుత్తముండు దురిసేటికులాంబుధిశీతరశ్మి వి
ద్యాకరుఁ డైనదాత వినయంబు నయంబును గల్గుప్రోడ యీ
ప్రాకటధర్మము న్నడుపుభారము శేషగిరీంద్రుఁ డూని ధ
ర్మాకృతియౌ వదాన్యమణి యాదెయ రెడ్డియుఁ దోడుసేయఁగన్. ౩

తే. గీ. వేళవేల్ దానధర్మముల్ వేడ్కమీఱ
స్వయముగాఁ జేయఁగల్గిన చతురమతులు
ధర్మకర్తలుగా నున్న ధర్మమునకు
లోప ముండునె? మఱియెంత ప్రాపు గాక. ౪

ఉ. అందముఁ గోరఁగాఁ దగిన వస్త్రము, విద్య, సదాస్తికత్వ మీ
చందము సర్వముం దెలిసి సత్యవదాన్యుఁడు సత్యలింగ మ
న్నందుకు సార్థకంబుగ మహాత్ముఁడు ద్రవ్యము నిచ్చిపోయె ని
ర్నిందితచిత్తులైన మహనీయులు ధార్మికు లెల్ల మెచ్చఁగన్. ౫

సీ. అఖిలపాంథశ్రేణు లనుభవింతురు గాక
పుష్టితుష్టిగ మృష్టభోజనంబు
చదువుకొందురు గాక సకలవిద్యార్థులు
సర్వవిద్యలు లోకసమ్మతముగ
కాచియుందురు గాక కాణపంగ్వంధాది
దీను లన్నార్థులై దినదినంబు
అన్నసంప్రాప్తిచే నఖిలభూతశ్రేణి
సుచిరకాలము తృప్తిఁ జొక్కుఁగాక

తే. గీ. ఇట్టిసుకృతంబుకతన నీదృగ్విధప్ర
దాత యగుసత్యలింగాఖ్యధార్మికుఁడు
మరల భూలోక మరయని సురవరేణ్యు
పట్టణనివాసభాగ్యంబు వడయుఁగాక. ౬

(నందూరి రంగనాయకులు.)

శా. సంగీతమ్మునఁగాని కొండొకమహాసాహిత్యపుం ధోరణి
భంగింగాని ప్రసక్తి లేదు భగవద్భక్త్యున్నతిం దక్క నే
మింగానంబున దిట్టఁడయ్యుఁ బురి "మేల్! మే!" లనుచు శ్లాఘింపఁగా
రంగం డెక్కుడుపేరు గైకొనియె శ్రీరామాయణం బాడునన్. ౧

ఉ. ఉండిరి శిష్యు లెందఱో మహోన్నతసూక్ష్మకృషి సల్పి విద్దెలోఁ
గొండొకపేరు గైకొనినకోవిదు లీతఁడు వారిలోన నొ

క్కుండుట గామి నిశ్చయము కాని గురూత్తమభక్తి నేకల
వ్యుం డటుగాన నీతనికి నుత్తమకీర్తి ఘటిల్లె నింక రం
గం డెటకేగ నేమియగు గండరగండఁడు భక్తిపెంపునన్. ౨

చ. గురుఁడు నటేశుఁ డీతనికిఁ గొండొక యాతనిఁ గొల్చి నాట్యపుం
గ్రమమునం బ్రశస్తి గనినాఁ డలవిద్దియలోన హాస్యపుం
బరిమళ మందు నీతనకిఁ బాండితి మిక్కుట మిట్టిభక్తి సం
స్ఫురణము పూర్వజన్మకృతసత్కృతిలభ్య మటంచు నెంచెదన్. 3

చ. నలువదియొక్కనాఁడులు ఘనాఘనవర్ణుని రావణాంతకున్
దెలుఁగునఁ దేటతెల్లముగ స్త్రీపురుషుల్ గుమిగట్టివచ్చి యొ
క్కలిఁ బ్రపంచముఁ మఱచి కైవసమై విన రంగనాయకుల్
సలలితరీతిఁ బాడు టది శాశ్వతకీర్తిని గాంచుఁగాపుతన్. ౪

ఉ. వందురి రంగనాయకులు నా కొకశిష్యుఁడు గాకపోయినన్
మోదముగ నాయెడం గలుగు మేదురభక్తిని వెల్లడించి శి
ష్యుండ నటంచుఁ జేర్కొనెడిచొప్పున కే నిటులోఁగి వానికిన్
గొండొక దీవనల్ సలిపికోలున కిమ్మెడ కేగుదెంచితిన్. ౫

ఉ. ఈతఁడు సెప్పఁగాక కత లెన్నియు నేని ఘటించునట్టి ప్ర
ఖ్యాతులు లేనిచో నతనికౌశల మేగతిఁ బైకివచ్చు న
ప్ఫ్యాతచరిత్రులన్ దెలుపఁ జాలుఁ గదా? యొకకొంత నాకటం
చీతఁడె వారలన్ గుఱిచి యించుక యిందుఁ బ్రశంస సేసెదన్. ౬

సీ. అర్చకోత్తముఁడు గోపాలార్యవరుఁడు పె
ద్దింటివంశ్యుండు సుధీరుఁ డొకఁడు
వంకినేని కులుండు వరగుణుండైన వేం
కటసుబ్బయాభిఖ్యఘనుఁ డొకండు

వాకచర్లకులుండు ధీకలితుఁడు రామ
చంద్ర నామకుఁడు నిస్తంద్రుఁ డొకఁడు
కలిమిప ట్టగుమహంకాళి వంశ్యుండు శ్రీ
రాము లనెడిగుణారమ్యుఁ డొకఁడు

తే. గీ. నడుముగట్టుక నిలుచుండినారుగాన
హేలపురిని సంతానగోపాలుగుడిని
రామపట్టాభిషేక మీరహిని జెలఁగ
నోముఁగావుత వీరి నీయుత్సవంబు. ౨

సీ. శిష్యుఁడు రంగఁడు చెప్పిన రామాయ
ణపుహరికథ కారణమున నన్నుఁ
బట్టాభిషేక సంబంధ్యుత్సవమునకు
సబహుమానముగ నిచ్చుటికి వచ్చు
నట్లుగా ఘటియించి నలిని శ్రీ పెద్దింటి
కులుఁడు గోపాలార్య కోవిదుండు
వంకినేనికులుండు వరమతి పెద్ద వేం
కటసుబ్బయాఖ్యుండు ఘనుఁడు శ్రీమ
హంకాళి శ్రీరాము లనఘుండు శ్రీవాక
చర్ల వంశ్యుఁడు రామచంద్రరావు

తే. గీ. పరమభక్తిని సేలువు వస్త్రములును
గనకకంకణము నొసంగి ఘనతరముగ
మేళతాళములొప్ప మేల్! మే! లనంగ
మున్న యూరేగఁజేసిన ముచ్చట యిది
శాశ్వతంబయి ధరణి నెసంగుఁగాక
ఘనత సంతాన గోపాలుకరుణఁజేసి. ౩

తే. గీ. ఆలయంబిది యభివృద్ధి నందుఁగాక
భక్తజన మెల్లెడల వృద్ధిఁ బరఁగుఁగాక
దేవభక్తుల కన్యోన్యభావగరిమ
మెఱుకపఱచెడి సత్కృతుల్ జరుఁగుఁగాక.

(ఆంధ్రనాటకసమాజము, కాకినాడ.)

ఉ. ఆడితి వాంధ్రనాటకసమాజమ! పాండవనాటకంబు నీ
ప్రౌఢతనంబు నీనటనపుంభాలుపుర్ గని గ్రంథకర్తలె
గ్గాడక లగ్గులాడిరి యితోధిక మైనయశఃప్రసక్తిఁ దూఁ
గాడుము కాకినాడఁ జెలువారుము నాఁటికినాఁటికెన్నుగన్. ౧

సీ. అఖిలాంధ్రదేశవిఖ్యాత నాటకసమా
జంబుల మిగులయశంబుఁ గొనుచు
సకలాంధ్రకవిరాజచారునాటక సంప్ర
దర్శనంబునకు నిదాన మగుచు
నిఖిలాంధ్రరంగవర్ణిత మైనపద్ధతిఁ
బాత్రౌచితికి నుతిపాత్ర మగుచు
సర్వాంధ్రలోకహృత్సరసీజములపట్ల
విలసత్సహస్రాంశుబింబ మగుచుఁ

గీ. గాకినాడను గొందఱుఘనులచేతఁ
బ్రకటితం బైనయాంధ్రనాటకసమాజ
మవని దేశోపకారపర్యాప్త మగుచుఁ
దనరుగావుత మాచంద్రతారకముగ. ౨

(విశాఖపట్టణములో జరిగిన ఐదవ ఆంధ్రదేశ గ్రంథాలయ ప్రతినిధుల మహాసభయందుఁ జదివినపద్యములు.)

సీ. మీకున్న ధనశక్తిమేరకుఁ దగినయూ
చితిఁ గల్గుపాత్రముల్ చేర్పఁడయ్య
ప్రత్యాలయంబునఁ బ్రతిదినంబు పురాణ
పఠనగౌరవముఁ గాపాడరయ్య
పగలు రాఁజాలనిబడుగువారలకు రా
త్రులఁ బాఠశాలలు నిలుపరయ్య
తమసేయుపనుల నాదర్శంబుగాఁ ద
క్కినవారిచేత తక్కింపుఁడయ్య
గీ. భారతీసేవ సేయఁగఁ గోరుఁడయ్య
నిచ్చలును మాతృభాష మన్నింపుఁడయ్య
గ్రంథభవనంబులను జేర్పఁ గడఁగుఁడయ్య
తథ్యమతులార! ఆంధ్రసోదర్యులార! ౮

ఉ. ఒక్కొకచోట నీకరుణ నొక్కొకరీతిగ నుంచుచుందు వే
దిక్కునఁ దావకీనముగు దీప్తి వెలుంగుచునుండు దానికిన్
జక్కని తెల్వి వచ్చునని సజ్జనులే వచియింత్రుగాన మా
ప్రక్కకువచ్చి పల్లెల నివాసముసేయఁగదమ్మ! భారతీ. ౨

(చంద్రోదయము.)

శా. అధ్యాసించె శశాంకబింబ ముదితంబై తిర్యగంతశ్చల
ద్దధ్యాకారపయోధరస్థగితమధ్యస్థానమై తారకా
వీథ్యాదిన్ సురతావసానవిగళద్వేణీశిరోజావలీ
మధ్యాచ్ఛాదితపాకవైరితరుణీ మాణిక్యతాటంకమై.

(సాల్గ్రామము చింతామణిగారి కుమారుని వివాహసమయమునఁ
జెప్పిన పద్యములు.)

మ. కలుగుఁ గావుత సంపదల్, సిరియుఁ జక్కఁగ గ్గ్రెడింగాతఁ దా
నోలయుంగాత మరోగతా బలముతో నొప్పారునాయుర్బలం
బలరుంగావుత భద్రముల్ సతములై యాయుస్సుతోపాటుగా
లలి నీకోడలికిఁ గుమారునకు సాల్గ్రాము చింతామణీ. ౧

మ. నిను శిష్యత్వమునందుఁ గైకొనిన మాణిక్యానకుఁ జేర్చి ని
న్నును గన్నమ్మకు రాజరత్నమునకుఁ శోభాయమానమ్ముగా
ననుగుంబుత్రుని పెండ్లికిం బిలిచి నీదౌ విద్దియఁ మాకుఁ జూ
పిన చింతామణికిఁ శుభంబు లిడుతఁ వెన్నుంకు శ్రీరత్నమా. ౨

(అణివిల్ల వెంకటశాస్త్రిగారు.)

ఆ. వె. కైతయేగాని గీతియేగాని సభను
గోలనాపఁగ లేనిదో గోలగాదె?
గోలనాపెను బ్రహ్మయిల్లాలు తనకుఁ
దోడుగా నూటచే బ్రహ్మ నేఁడు సభను. ౧

తే. గీ. వారణాసినామకమగు వంశమందుఁ
బుట్టె నీబ్రహ్మ యితఁ డొట్టిపట్టనముఁ
గోటిజను లున్నసభనైన గోల నాపఁ
గలఁడు నిస్సంశయమ్మసి కలకు గాదె? ౨

తే. గీ. అణివిళ్ళయొ? లేకున్న గోణబిళ్ళ
యో? యెవఁ డెఱుంగు నిటువంటి యుత్సవంపు
సమయములఁ నిట్టిగాయకోత్తములఁ బిలువ
నంపి సభకు సంతోషంబు నింపుకున్న. 3

తే. గీ. అమలకవనాన నగ్రహారముల గములు
తెచ్చి వంశస్థులకు నిచ్చె ధీవరుండు
వేంకటమనీషి, యుద్దాని వివర మెఱిఁగి
కర్చుసేయఁదొడంగె వేంకటమనీషి. ౪

(ప్రతిజ్ఞ.)

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు విక్రాంతాఖిలాశాంతసై
రంతర్యప్రతిభాసమగ్రకవితారాజ్యంబు పాలించుచున్
మంతుఁ దేశికు దూఱనాడినభవన్మంతుస్థితుల్ వోవఁ ద
త్కాంతాంఘ్రిద్వయి మీశిరంబు లిరవొందఁ జేయ కేనాఁటికిన్.

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు సారగ్రాహివిద్వన్మన
శ్చింతాధాయితధాకృతాసుకృతరాశీభూతవాగ్జాతసు
ద్ధాంతాలంకరణైకతానకవితాధౌర్త్యంబునం జేసి గు
ర్వంతిస్థాప మొనర్చు మీచరిత మేదఁ జేయ కేనాఁటికిఁ ౨

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁ డనర్ఘగ్రావభూమీనట
త్కాంతుద్వేషిశిరస్సరామరసరిత్కల్లోలలోలార్భటీ
సంతానోపమచారుధారకవితాసంతోషితాశేషభూ
కాంతాస్థానచరుఁ గురుఁ జెనఁకుపాపం బాప కేనాఁటికిఁ. 3

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు రారాజద్యశఃకన్యకా
సంతానాయితభూమిపాలకసదాస్థానంబునం దుండియుఁ
జంతాకంతయు లేక పౌరుషముతో సిగ్గుఁ విసర్జించి య
త్యంతాసభ్యము లాడుకాకవుల క్రౌర్యం బార్ప కేనాఁటికిఁ. ౪

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు సర్వక్ష్మాభృదాస్థానసు
ద్ధాంతస్థానచిరప్రసాధితయశస్త్వీసదోపాసనా

శ్రాంతశ్రాంతయశఃప్రభూతకవితాసామ్రాజ్యసింహాసనా,
క్రాంతుర్ దేశికు దూఱుమోఱకులపొంకం బార్ప కేనాఁటికిన్. ౫

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు పర్యాయాదృతానేకసా
ధ్వంతేవాసికృతావధానసమయవ్యాఖ్యానవిఖ్యాపితా
శాంతస్థాయియశఃప్రసూనకవితాసౌందర్యరాజద్గళో
పాంతుర్ దేశికుఁ దిట్టుకట్టెఁడుల గర్వంబార్ప కేనాఁటికిన్. ౬

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు నిర్యన్మాధురీహూత్తస
ర్వాంతర్వాణివరేణ్యపూతరసనాధారాదరోదాహృతా
నంతశ్లోకరసోరుపద్యరసపానాప్తాయుసాధుస్తుతో
దంతుర్ దేశికుఁ గూర్చి వ్రాసినయసత్యాల్ మాన్ప కేనాఁటికిన్

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు పారంపర్యసంప్రాపితా
చాంతామేయరసప్రసిద్ధకవితాసౌకర్యసాఫల్యకృ
ద్వాంతాసంఖ్యనవప్రబంధపఠనవ్యాప్తత్రిలింగాభిధా
నంతుర్ దేశికు నొంచువంచకులపొం గార్పంప కేనాఁటికిన్. ౮

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు నిర్లజ్జావలేపుల్ వృథా
హంతాదంతురితాంతరాత్మకు లసత్యాలాపమూలాక్షరుల్
భ్రాంతుల్ దుష్కవితారసజ్ఞు లగుమూర్ఖశ్రేణి ప్రత్యర్థులై
గంతుల్ వైవఁగ వారిగంతు లడఁగంగం జేయ కేనాఁటికిన్. ౯

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు మార్జారాభియానాదృత
స్వాంతంబౌ గజమస్తకత్తృణము గాల్పం బూను కాలాగ్నియ
ట్లంతేవాసికృతాపరాధజనితాహంకారుఁడై పోరుది
గ్గంతిన్ దేశికు వేడఁబోనిఖిలకృత్యం బార్ప కేనాఁటికిన్. ౧౦

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు ప్రారబ్ధాతిరేకమ్మునన్
గొంతేరమ్ములు ముందు కయ్యమునకున్ గాఁకట్లు జాడించి కా

సంతైనన్ ద్రపలేక పాఱుదురు గాకవ్వారిఁ బాకాలయా
శ్శ్రాంతస్థాయుల బైట కీడ్చి వదరుల్ మాయింప కేనాఁటికిన్. ౧౧

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు దుర్గర్వప్రకోపమ్మునన్
క్షంతవ్యమ్ములు గాని నేరములు లక్షల్ సేసి యాపిమ్మటన్
గంతవ్యంబు నెఱుంగలేక మనముం గంపంబు వేధింపఁగా
గ్రంతల్ దూఱియుఁ బ్రేలువాండ్రపస గంగం గల్ప కేనాఁటికిన్.

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁ డనిర్వాచ్యప్రభావోల్బణా
క్రాంతానేకశతావధానకవనప్రారంభవేళాకృతా
త్యంతస్తోత్రసముత్సముత్కహిమవత్కన్యాదయాగణ్యకృ
త్యాంతుఁ దేశికు నల్వఁ గొల్వనియకృత్యం బార్ప కేనాఁటికిన్.

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు సారస్యజ్ఞుచే గ్రంథమున్
సాంతంబుం జదివించి యందలియసత్యాలాపముల్ చించి మీ
చెంతన్ మీకృతులందు గోమయపయస్సేకంబు చేయించి భూ
కాంతాస్థానములందుఁ దద్యశము బ్రాఁకం జేయ కేనాఁటికిన్.

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు స్వారాజేనియుం జారుపా
క్రాంతంబైన మనమ్ముతో సతతముం గాల్ద్రవ్వ మాతోడ స్వో
పాంతంబందొ మఱెందొ యొక్కసభఁ జేయం జేయ మీ మా కవి
త్వాంతర్యమ్ములుచూపి మీపొగరు మాయం జేయ కేనాఁటికిన్.

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు సంరంభమ్ముతో వర్ధితా
హంతావేగముతో వధానభృతవిద్యాచాతురీధాటితోఁ
బంతం బొప్పఁగవచ్చి పండితకవీట్ప్రాంతమ్మునం బాండితీ
కుంతాగ్రమ్మున గొంతునొక్కి చపలోక్తుల్ మాప కేనాఁటికిన్.

శా. అంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు మర్యాదావిదుం భూపతిన్
దాంతుం బాత్రశిరోవతంసు నయవిద్యాజన్యసౌజన్యసి

ద్ధాంతుం గొల్చియు సుంతయేని యభిమానాహంయువుల్ రాక వి
క్రాంతాలాపము లాడువాండ్ర తలభారం బూడ్ప కేనాఁటికిన్.

శా. ఆంతుల్. మానఁడు తిర్పతిద్విజుఁడు వైరంబున్నచోఁ బౌరుషం
బెంతేఁ జూపెడి నెల్లరాజ్యమున "మేమే" యంచుఁ గైతమ్ములన్
గంతుల్ వేయుచు వ్రాఁత వ్రాయుచుఁ బ్రియాకాలమ్ములన్ భీతి నా
పాంతం బోవని మోసగాండ్ర కలరూపుం దేల్ప కేనాఁటికిన్. ౧౯

శా. "ఆంతుల్ .మాను" మటంచు మిన్కదవు నీరంధ్రావివేకాన్విత
స్వాంతు న్నిన్నొగి సత్సభాస్థలికి నీడ్వం జేసి యుష్మత్కృవా
గ్వాంతుల్ మాన్చి శిరోభరం బుడిపి పై వాత్సల్యమున్ జూపి ధీ
మంతుల్ మెచ్చ ననుగ్రహించునఁట! యామర్యాద లాలించితే.

శా. "ఆంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు" నీరంధ్రావివేకాన్విత
స్వాంతభ్రాంతనిరంతరాస్మృతిపచప్రక్రాంతపుష్కల్పనా
ధ్వాంతక్రాంతకుకావ్యనవ్యరవిదివ్యస్ఫుభవ్యతేజోంచితా
హంతాదంతురవాక్ప్రశాఖికల నీహ మాన్గ్రప్ప కేనాఁటికిన్. ౨౦

శా. "ఆంతుల్ మానఁడు తిర్పతిద్విజుఁడు" ధరమ్మన్యతామస్థత
స్వాంతాత్యంతదురాగతప్రవణనీచాచారవాచాటకా
చాంతానంతకృతఘ్నతాభరసురాసర్వస్వనిర్వాపణా
ద్వాంతుల్ కొండొక వృద్ధిచేసి మొగముల్ వాడింప కేనాఁటికిన్.

మ. "అలఁతన్ జెందకు" మంచు మిన్కదవు నిన్నుం దేవసద్ధర్మసం
చలితున్ దుర్గలితున్ దురాగతు దురాచారప్రచారున్ సభా
స్థలి కెక్కించి స్థలద్వచస్కు గళదుద్యత్స్వేదుఁ గావించి లో
కులకున్ జూపి శిరోనతుల్ గొని కృపాంకూరచ్ఛటల్ నించి ని
చ్చలు రక్షించి యనుగ్రహించునఁట! తచ్చాతుర్యమున్ గంటివే?

మ. అలఁతన్ జెందఁడు వేంకటాచల మహాత్రాం తేవసద్ధర్మదా
విలసిర్భీకకృతఘ్నతాజ్వరభరోద్వేగప్రభావప్రభా

స్ఖలదాచారవచఃప్రచారవిలయాఖండౌషధప్రాయుని
ర్మలనీహారమనోహరాత్మకృతిఁ బర్వం జేయ కేనాఁటికిన్. ౨౩

శా. "రాపుల్ వీడు" మటంచు మిన్నకదవు ధీరమ్మన్యుని న్నిన్ను దు
ర్వ్యాపారున్ సభలోని కీడ్చి భవదారబ్ధాపవాదానృతా
లాపంబుల్మ్రొదలంటఁ గాల్చి పయి వాలాయంబు శిక్షించి నీ
పాపంబూడ్చి నతుల్ గ్రహించునఁట! తత్ప్రాగల్భ్య మూహించితే?

శా. 'రాపుల్ వీడఁడు వేంకటాచల' మనారస్ఫారఘోరానృతా
లాపాంతేవసదాస్యకర్కటవిశాలశ్వభ్రదుర్వ్యాగ్రహిః
ప్రాపత్క్షారతరావిలాంబుపృషదాపత్ప్రాపికాత్మీయవా
గ్రూపాసాంపరంపరావిభవముల్ గుప్పింప కేనాఁటికిన్. ౨౪

శా. 'డంబాల్ మానను' మటంచుమిన్నకదవు ప్రౌఢమ్మన్యతాదోషమూ
ఢం బైనట్టిభవన్మనంబునకు వ్రీడన్ బుట్టఁగాఁ జేయు ని
న్నుం బాండిత్యనిధాను లుండుసభయందున్ బట్టి రెట్టించి గ
ర్వాంబు న్మాన్చి యనుగ్రహించునఁట! తద్వాత్సల్య మూహించితే?

శా. 'డంబాల్ మానఁడు తిర్పతిద్విజుఁడు' వ్రీడాశూన్యధన్యేతరా
లంబాలంబితగర్వఘూర్వహదురాలాపానులాపస్వన
చ్ఛంబూత్కారితసప్తనైకవికృతచ్ఛాత్రాపచారస్వరూ
పంబున్ పూర్తిగ రూపు మాపి దెసలం బ్రాకింప కేనాఁటికిన్.

(మల్లేశభక్తసమాజము, కొన్ని పద్యములు.)

శా. శాస్త్రాభ్యాస మొనర్చుటో? సభలలో శాస్త్రార్థముల్ సల్పుటో?
నిస్త్రింశమ్మున వేయుమందినయిన న్నేర్పొప్పఁగాఁ బద్యముల్
శస్త్రోత్సర్జనరీతిఁ గుప్పుటయొ? దేశా లేగుటో? కాక ది
గ్వస్త్రా! నిన్ను వశమ్ముచేసికొను భాగ్యం బెన్న మల్లేశ్వరా. ౧.

మ. కలకాలమ్మును నాదుగర్భమున మీక న్నిల్వమీ యంటినా ?
బలిమి న్నాదగునింట బుట్టుతన మూపాదించి రమ్మంటినా?
తులలేనట్టివిసమ్ము ద్రావుమని నీతో నంటినా? లేక, నీ
తల హస్తం బిడఁబోతినా? యిఁకను నాతప్పేమి మల్లేశ్వరా. 2

సీ. కుశలమల్లంపల్లిగోత్రసంజాతుండు
మల్లేశపూజాభిమానహృదయుఁ
డుపసద్గుణాఢ్యుండు గురుసుధీమండల
పూజనాసక్తుండు భూమిసురుఁడు
పాపాంబికాసతీపాపయారాధ్యత
పఃఫలం బత్యంతపావనుండు
శంభులింగాభిధసత్తమురామలిం
గానుజుండును సుధీమాననీయుఁ
డానందసాంద్రచిత్తాబ్జుండు భైరవ
కరుణాకటాక్షవీక్షణబలుండు
మల్లేశభక్తసమాజసంస్థాపకుం
డస్మద్ధితుఁడు భైరవాభిధుండు

తే. గీ. ఆత్మభైరవముద్రాక్షరాలయమునఁ
గూరుచుండి యొకప్పుడు కూర్మి దనర
దీనిఁ జేయు మటంచుఁ బ్రార్థింప దీనిఁ
దెలుఁగునను జేసినారము దీనిపేరు
మహితమల్లేశనక్షత్రమాల యండ్రు
కవులు తిరుపతివేంకటాఖ్యవరమతులు. 3

(దివ్యజ్ఞానసమాజము.)

శ్లో. యూరప్ఖండనివాసకో నిరుపమో విద్యాసుధావారిధి
స్త్వక్త్వాత్మీయమతం యథార్థధిషణాస్సిద్ధివిద్యోజ్జ్వలాహ్వాయః
అస్మాకం మత మేవ యుక్త మితివై సంబోధయత్యాదరా
త్సర్వే హిందూమతానుసారిమనుజా స్తం శ్లాఘయేయుః పరం.
శ్లో. పూర్వ్యాం శంకరముఖ్యై రుజ్జీవిత మస్మదీయమత మేతత్
ఇహ తజ్జీర్ణప్రాయం పునరుజ్జీవయ త్యేష హ్యూణోఽపి. ౨
శ్లో. గీర్వాణభాషాధ్యయనం వరం స్యా
దిత్థం భృశం ప్రోక్తమ నేననూనం
ఇదం సమాలోచ్య తథైవ కర్తుం
బాలాయతంతా మురుభక్తియుక్తాః. 3

చ. జనకుఁడు దామిషన్మతవిచారము వాఁ డయియొప్పుచుండఁగా
మనమత మే మనమ్మనను మంచి దటంచును నెంచి బోధచే
సిన సుగుణాభిహ్యూణుఁ డగు సిద్ధివియజ్జ్వలినిఁ జూచియైన నె
మ్మనమున హిందుసన్మతము మన్ననఁ జేయుఁడు బాలకోత్తముల్. ౪
క. ఈదివ్యజ్ఞానసమా
జాదినిమిత్తం బనంగ నలరెడి నాఁకా
డాదుల నీసిద్ధివియో
జ్జీనొర నెల్లప్పుఁ బ్రోచు శ్రీపతి కరుణన్. ౫

(పలూరుకాంగ్రెస్సుసభ.)

క. పన్నఁట! యూపై నింకొక
పన్నఁట! యామీఁద నొక్క పన్నఁట! యూపై

పన్నఁట! పైపన్నఁట! పై
పన్నఁట! వర్తకుఁ డీఁకెల్లు బ్రతుకం గలఁడో. ౧

ఉ. అక్కట యావేళ నీ విడినయాతనివా లోకకాంత, పైపయిన్
బోక్కడితీరువాయి యనుభూతమువా లోకకాంత, యూపయిన్
దక్కఁగలట్టిపన్నులకు దాఁపినవా లోకకాంత, వాలికుం
డక్కట! యప్పువా లగుచు నాలిని బిడ్డల నమ్ముకోవలెన్. ౨

(జిబ్రేరుడొర-యూనాము.)

సీ. శేషునిఁ బోలి లెక్చెరు చెప్పఁగాఁజాలు
జిబ్రేరుగా రొక్కచెంత నొప్ప
నతని లెక్చెరు విని యలఁగునానావిధో
ద్యోగస్థులును మఱిం గొకట నలర
తెలియ దేమందురా దేవుఁడా? ఫ్రాన్సుభా
షయును మాంద్యృశు లొక్కచక్కిఁ దనర
ఫ్రాన్సుభాషను మీఁదఁ బరిఘంతు నంచును
బల్కువారలు నొక్కప్రక్క నెసఁగ

తే. గీ. సర్వదేశసమాచారసంగతులను
సర్వజనులకు విస్పష్టసరణి దెలుక
పలుమటుకుఁ గాదె యీసభ జరుపఁబడియెఁ
బొలుపు మీఱ జిడియానాముపురమునందు. ౧

సీ. పదియు నెన్మిదియునాఁ బరఁగుద్వీపములఁ బ్ర
బలులైనవారు షూఫ్రాన్సువారు
శ్వేతముఖాఖ్యఁ బ్రసిద్ధిఁ గాంచినహూణ
వరుల పైవారు మాఫ్రాన్సువారు

ప్రజలమీఁదనె కార్యభర మూఁచి రాజ్యమ్ము
　　పచరించువారు మా ప్రాన్సువారు
కలియుగమ్మును సత్యకాలమ్ముగను నొన
　　ర్పఁగఁ జూచినారు మా ప్రాన్సువారు
తే. గీ. పన్ను హెచ్చించి ప్రజలకు బహువిధముల
　　బాధఁ గల్పింపఁబోరు మా ప్రాన్సువారు
　　పలుపలుకు లాడ నేల? బిడ్డలకుఁ దల్లి
　　వంటివా రెల్ల ప్రజకు మా ప్రాన్సువారు. ౨

సీ. అంగవంగాదిదేశాంతరమ్ముల కేగఁ
　　గాన నీతఁడు బహిష్కార్యుఁ డనియు
పొగయోడపై సముద్రగతి నీతఁ డొనర్చె
　　వెలి యీతనికి వేయవలయు ననియు
హూణసంపర్కమ్ము నొందె నీతఁ డనా
　　చారుఁ డీతని కసత్కార మనియు
నన్యభాషను భోజనాదివేళలఁగూడఁ
　　బల్కువాఁ డీతఁ డప్రాశ్యుఁ డనియు
తే. గీ. మనమతస్థు లొనర్చునిందను సహింప
　　లేక మనహిందువులు భూమిలోకమందుఁ
　　గొంతయైనను మఱియు నొక్కింతయైనఁ
　　జూచియెఱుఁగరు చూడరు చూడఁబోరు. 3

ఉ. కన్నులు గల్గియుండియును గన్నులు లేనివిధమ్మునన్ జగ
మ్మున్నది, లేనిపోనియుపయోగము లీమతమందు నుంటచే
నన్నియు నొక్కరీతిగనె యాశ్రయణం బొనరించుహూణు ల
న్నన్న! మఱెట్టిపుణ్యముల నంది జనించినవారలో కదా. ౪

సీ. బుద్ధిచేతనకాదె? పొగ సహాయముచేసి
నౌకల నీటిలో నడపుటెల్ల
బుద్ధిచేతనకాదె? పొరుగు దేశములకు
నంతలో వార్తల నంపుటెల్ల
బుద్ధిచేతనకాదె? భూమినగ్గడలఁ గా
ల్వలు పాఱఁగాఁ జేయఁగలుగుటెల్ల
బుద్ధిచేతనకాదె? పొగబండి నొక్కొక్క
గంటలో దూరమ్ము గడపుటెల్ల

తే. గీ. అట్టిబుద్ధులు హూణులయందె కాని
హిందువులయందు లేవని యూహచింపఁ
గాని మనహిందువులబుద్ధి కార్యకార
కత్వమును బొంద దిది యేమి కర్మఫలమొ? ౫

తే. గీ. అట్టిహూణులయందు ముఖ్య మగునట్టి
దెద్ది యన్నను? లోకోపకృతికిఁ బాటు
పడుట, యయ్యది ధనమున బలిమికతన
బుద్ధివలనను నొనరింపఁ బోలుఁ గాదె? ౬

చ. ఇవి యిటు లుండ నిష్ఠ వచియింపఁగఁబూనిన దెద్ది యన్న? న
ర్వాదిహ యిమూఁడువే లనఁగఁ బర్వెడిమైలులదేశ మీతఁ డిం
తదనుకఁ గాళ్లచేఁ గడచి తద్దయు నచ్చట నచ్చటన్ ముదం
బొదవఁగఁ జేయుచిత్రముల నొప్పఁగఁ జూచె మనుష్యమాత్రుఁడే.

సీ. జనియించినాఁడు ప్రాన్సుదేశమున బాల్య
మంద విద్యాభ్యాస మందినాఁడు
అటుమీఁదఁ గొన్నాళ్లచటఁ దనదేశము
నందుంపురీతుల నరసినాఁడు

అటుమీఁద సర్వదేశాంతరమ్ములనుండు
చిత్రముల్ జూడ వాంఛించినాఁడు
వాంఛించి తా నింతవఱ కెఱుపదిమూఁడు
వేలమైళ్ళేగియు వెలసినాఁడు
తే. గీ. ఏగి యందలిచిత్రమ్ము లెల్లఁ జూచి
వాఁడు చూచినవెల్ల నందఱికిఁ జెప్పి
నాఁడు మన కీదినము చెప్పినాఁడు గానఁ
బ్రియకరుఁడు గాఁడె ప్రజకు జిల్బేరుగారు. ౮
క. ఏకోనవింశతిశతా
ఖ్యాకలితాబ్దమ్మునందుఁ గానున్నసభన్
జేకొని లెక్చరు నీయఁగ
నీకష్టం బోర్చి దేశ మీతఁడు దిరిగెన్. ౯

(ఆకొండి రామమూర్తిగారు.)

మ. కవిత న్నైపుణి గాంచి చక్కఁ జదరంగం బాడఁగా నెంచి గా
నవిధిన్ బద్యములన్ బఠింపఁ దగువిన్నాణంబు నార్జించి, సం
శసశం బై యెడఁబాయకున్న యలభైషజ్యమ్మునన్ జక్రవ
ర్తివి నై యొప్పితె? రామమూర్తి! శమితార్తీ! కీర్తికి న్మూర్తివై.

శ్రీరంగేశ నవరత్నమాలిక.

శా. దారి న్నీచులు పూలు లంచమిడినం దానం బ్రమోదింతు వౌ
రౌరా! యెంగిలిపం డ్లొసంగినను వింతౌ మోదముం బొందెద
య్యారే! "లంచము లేసమాట" యను సామ్యంబే నిజంబాయెఁగా
శ్రీరంగేశ్వర! నీవు దక్క మఱి వేరే లేరు దిక్కెవ్వరున్. ౧
శా. దారిద్ర్యంబునఁ బొట్టకూటికయి నిన్ దర్శింపఁగా లేదు లే

దూరా! కట్టఁగబట్ట లిమ్మనుచు నిన్నాసింపఁగా లేదు లే
ధారాళం బగు నొక్కమాటవిరు నీతత్త్వంబు నేఁ గోరితిఁ, శ్రీ. ౨

శా. తారంబో విషముండుగుంటయొ మహాసర్పంబో లేకున్న నా
భీరాగారమొ గోష్ఠమో మలినగోపీపీనవక్షోజమో!
యేరీతిన్ వసియింతు నామనమునం దేలాగు కాలాగునో? శ్రీ. 3

శా. భారంబౌ గిరి మోఁదఁబెట్టి నిను నే బాధింపఁగాఁ బోనుగా?
నారథ్యంబులఁ దోలుమం చననుగా? నా కార్యసంసిద్ధికై
నారీహత్యను గట్టుకొమ్మననుగా నాతప్పిదం బేమియో? శ్రీ. ౪

శా. దారం దొంగిలినట్టివానియనుగుందమ్ముండనా? తండ్రితో
వైరం బొందినవాఁడనా? మఱియు నెవ్వాఁడన్ననుం బ్రోవఁగా
భారం బేటగు నీకుఁ బాప! మయినం బాలింపకే తీరునే, శ్రీ. ౫

శా. నేరంబు ల్గ్రహుఁ జేసినాఁడననుచు న్నిక్కంబుగా నీవుచే
తోరాజీవమునందుఁ దోఁచినను నాతో ముచ్చటింపంగ నీ
వేరెన్నైనను వచ్చి కూర్కొనఁగరాదే? నేను వద్దంటినే? శ్రీ. ౬

శా. ధారంబోయుదు సర్వలోకముల నౌదార్యంబుతో నంచు నేఁ
గోరం బోదునటంచు భీతిపడి నాకుం దర్శనం బీయవో
క్రూరుం డంచుఁ బరిగ్రహింపవొ మఱిన్ గోపమ్ము చెప్పంగదే, శ్రీ.

శా. సారంబౌ భవదీయనామమును మెచ్చ న్నోరు రాదెంతో ని
స్సారాలాపములన్ వచించుటకు వాచాలత్వము ల్మెండు చే
తోరీతిన్ మఱలింప నాతరమె? నాతో నీకు వాదేల? యో, శ్రీ.

శా. ఘోరంబైన తపంబు జేయుటకు నాకున్ శక్తి నీ వీయలే
దే రీతిన్? గనుగొందు నిన్ను నిక నే నెవ్వారలం జేరుదున్
గారుణ్యం బెద నుంచి నిక్కముగ వేగ న్నన్ను రక్షింపుమా!
శ్రీరంగేశ్వర! నీవు దక్క మఱి వేరే లేరు దిక్కెవ్వరున్. ౯

(నాంది.)

తే. గీ. వేఁగునంతకు వలవంత వేగిరింత
నంతిపురమునఁ బ్రమదవనాంతరమునఁ
గృష్ణ! కృష్ణా! యటంచు నాకీరవాణి
రామ! రామా! యటంచు నారాజసుతుఁడు.

(నాంద్యంతమున)

సూత్రధారుఁడు—(నిట్టూర్పుతోఁ బ్రవేశించి తూలిపడిపోయి గుఱ్ఱు పెట్టుచు నిద్రించును.)

నటి—(ప్రవేశించి) బావా! బావా! (కొట్టిలేపును.)

సూత్ర—(కొంచెము కదిలి కన్నులు నల్పి నీలిగి మరల నిద్రించును.)

నటుఁడు—(ప్రవేశించి విచారముతో భూమివంకఁ జూచి) అక్కటా! చంద్రమండలంబు భూమిపైఁ బ్రకాశించుచున్నదో? వెల్లవేసిన దిష్టి పిడతమీఁదిమూఁకుడువలె నున్నది.

నటి—(కన్నీరునించి) బావా! కడుఁ జక్కఁగా వర్ణించితివి. (కౌఁగిలింపఁబోవును.)

నటుఁడు—(మీఁదఁబడి గట్టిగాఁ గౌఁగిలించుకొని) మంచిదానవే! నేను నీబావను గాను. నన్నుఁ గౌఁగిలించుకొన్నావేమో? నే నేకపత్నీవ్రతుఁడను నావ్రతము చెడఁగొట్టకుము.

నటి—(విడిపించుకొని సంతోషముతో) పొరఁబడితినికదా!

సూత్ర—(ఉలికిపడి లేచి దిక్కులు చూచి చిఱునవ్వుతో) యేమి టీయల్లరి? మీ రిక్కడి కేవరు రమ్మన్నారు? త్వరగా వెడ తారా? లేకపోతే తన్నుమన్నారా?

నటు—నీ వెందుకు వచ్చేవు ?

నటి—(బిగ్గఱంగా) మా బాగా అడిగినాఁడు. దీని కేమిజవాబు చెప్పనో చూడవలెను ?

సూత్ర—(హీనస్వరంతో నావలికి గెంటి) అక్కడ తెగనీలిగితే నీకు తస్కర ప్రహరణాలు తగులుతాయి. నేను పిలవందే నీవు రాకూడదు. కావలిస్తే వండితులని కనుక్కో-! (సభవంకఁ జూచి) నీవుగూడా అతనితో లోపలికి పో, రమ్మనేదాకా రాకు.

నటి—(ఆకాశమువంక చూచి) ఆర్యపుత్ర! మీ రెంతకోప్పడ్డా నే వెళ్ళేదాన్ని కాను. ఆమాటకువస్తే నిన్నెవరు రమ్మన్నారు? వచ్చినవాఁడవు నిద్దరోవడ మెందుకు ?

సూత్ర—(గడగడ వడఁకుచు) నాకు నిద్దరొచ్చింది పోతూవున్నాను నన్నడగడానికి నీకేమి అధికారం ? కావలిస్తే నిద్దర నడుగు.

నటి—(పరిక్రమించుచు) నే నడక్కమాననను. జవాబు చెప్పితీరాలి.

[తెరలో కలకలము. బొడ్డుబాలతాత ప్రవేశించుచు]

బొడ్డు—(ఇటునటు దుఃరుసుగాఁ దిరుగుచు) మాదిగముండాకొడుకుల్లారా! మీరన్యోన్యం జుట్టూ జుట్టూపట్టుకొని కొట్టుకోవడానికేనా! యిక్కడికి వచ్చింది. ఈపాటికి తెరలోనికి చావండి నేను కోర్టుచేసి మంత్రితో రాచకార్యాలు మాట్లాడాలి.·

సూత్ర—(విచారముతో) గాడిదగ త్తరకొడకా! నీవు రావడానికి నీ వెవఁడవు? నేను రమ్మనందే రావద్దని యెన్నిమాట్లు నీకు చీవాట్లుతగిలినా బుద్ధి లేదు. సూచనలేనిదే నీ వేలా వచ్చావు? రావడమే కాక, అది తప్పంటగా మేమో అని మమ్మల్ని తిట్టడంకూడానా? ఇంకా ప్రస్తావనేకా లేదుకదా! యెఱుఁగవా! మళ్లా తిట్టిచూడు! నీప ళ్లేమవుతాయో।

బొడ్డు—ఆలాగయితే యీవేళ నేను మీనాటకంలో కేరక్టరే వేయను. నేను కింగునని యెఱుఁగుదువా? వెధవసూత్రధారు ముండాకొడుకువు నీసూచన నాకెందుకు? ఆప్రస్తావనేదో యేడుపు మళ్లా వచ్చి నీపని చెప్తా.

సూత్ర—(బిగ్గరగా) అబ్బో! వీఁడి కెంతపొగరున్నది. ఈనాటకంలో రాజుగా వేష్న వేసికొన్నంతమాత్రాన్ని వీఁడు మాఅందఱికీ నియామకుఁడనని విఱ్ఱవీగుతూవున్నాఁడే? (తనలో) నీవే లోపలికిపోయి అఘోరించు.

బొడ్డు—ఈయేడుపు నీది. నాది కాదు. తెలిసిందా? నిన్ను సూత్రధారుణ్ణిగాఁ బెట్టుకున్నందుకు మేనేజరు ననాలి కాని నీలోపమేముంది. (నిష్క్రమించును)

[తదనంతరభల్లూకుఁడు ప్రవేశించును]

తద—(దిక్కులుచూచి) స్టేజిలో మొక్కలు చక్కఁగాఁ బెరుఁగుచున్నవి. ఇవి క్రోటన్సు కాఁబోలు. ఈనేల మాగ్గిగానున్నది. ఇది పాటినేల కాఁబోలును. (కళ్లుమూసికొని) ము॥ రాజేఁడీ? దిక్కుమాలినముండాకొడుకు నేరానిదే యెక్క॥ కెళ్లేఁడో?

సూత్ర—(కన్నీరుతో) మానాటకానికి కింగెట్టివాఁడో మినిస్టరుకు నీవున్నా అట్టివాఁడవే. అంబానికి నేనున్నా, గానానికి మా అప్పా అన్నట్టు కుదిరారు. ఈకాస్తసేపైనా, కాస్తలౌక్యంగ సంచరించమంటే, నీకు చేతకావడం లేదు. పౌరోహిత్యంచు॥ డాకొడుక్కి మంత్రి కేరక్ట రేం తెలుస్తుంది? నీమంత్రికేరక్ట॥ న్నా, వాడిరాజు కేరక్టరున్నా చూస్తే నాకు ప్రతాపరు॥ యంలో చాకలిపేరడి వేషం జ్ఞాపకం వస్తుంది. యిదేనా? నాక ము; రాజును చీవాట్లుపెట్టి లోపలికి పొమ్మంటె ఆసులోకం॥

లాగు మళ్ళా నీవొచ్చేవు? ఓరీ! వైదీకిముండాకొడకా! యీ పాటికి లోపలికి తగులడు. రాజులేనిదీ యిక్కడ నిన్నేవడు చూస్తాడు.

తద—(సంతోషముతో) ఆట్టే తెగనీలిగితే చెప్పుతీసుకు కొడతాను. నీసూత్రధారుతనమాత్ర మేమంత ముండింది. రావడంతోనే నిద్రబొమ్మని యెక్కుతుంది. "ముద్దుగుడవరా! మునిపెళ్ళికొడకా" అంటే "అవిరేణికుండలదగ్గర చచ్చినట్టే తొంగుంటా" నన్నాడంట. నీతెలివింత శ్రాద్ధయోగ్యంగా వుండగా నువ్వు నన్నాక్షేపించవచ్చావు?

సూత్ర—(భయముతో) అవును. నేనుశ్రాద్ధపుకూళ్ళు కుడిచేవాఁడనే; లోపలికి దయచేయి. వృధాగా నన్ను తిడతావుగాని, మనవిదూషకుడిచేత బ్రాహ్మణార్థాలు నూనిపించావు కావు కదా? ఆవెధవ నిన్న యీవూరు వచ్చేరావడంతోనే, యెక్కడో, గొట్టెక్కలు విరిచాడుసుమీ; పోనీకాని, యిక ప్రస్తావనకు మొదలుపెడుతూవున్నాను కొద్దిగొప్ప నాసూచన లేందీమాత్రం వూరికే చెవిపుచ్చినకుక్కలలాగు రావద్దని మనవాళ్ళతో గట్టిగాఁ జెప్పు.

తద—నేనుచెప్పను. అపాత్రమ్ముండాకొడుకా! నన్నుశ్రాద్ధపుకూళ్ళంటావు కాదూ! నిరోగం కుదురుస్తా! నేనీవేళ మంత్రివేషం వెయ్యనేవెయ్యను. వైదీకి మంత్రిత్వానికి పనికిరానప్పుడు నేనెందుకు? ఒకవేళ వేస్తినా? అప్పుడు రాజు నాకు చెప్పినట్టు వింటాడు గనుక నీపని బట్టేస్తాను.

సూత్ర—ఏడిశా వీపాటికి లోపలికి చావు.

తద—నువ్వే చావు. ఈడ్చిపాటవేసేవాళ్ళను పిల్చుకొస్తాను.

(అని సభకేసి పోబోవును)

సభాపతి—(రంగస్థలంలోకివచ్చి తదనంతరభళ్లుణ్ణి పట్టుకొని) అయ్యా! నాటకులు! నే నీనాటకము నెళ్లని చూడవలెనని మొదలుపెట్టించినందుకు మాట దక్కించండి. అంతేకాని, మీలోమీరు కుమ్ములాడకండి. వైదీక మేమిటి? నియోగ మేమిటి? బ్రహ్మసమాజ మేమిటి? ఆర్యసమాజ మేమిటి? కిరస్తాన మేమిటి? మఱియొక టేమిటి? అంతా వకటే. అందఱమును భగవంతుని బిడ్డలమే?

సూత్ర—అయ్యా! సభాపతిగారూ! ఆడియన్సు తమ్ముమ్మనే కింగుమగా భావించినట్లున్నారు. వణుస్తారు అంటున్నారు. ఇదిగాక, యితరులు రంగస్థలంలోకి వచ్చుట మాకు తప్పు.

సభా—ఓహో! ఈసంగతి మాకు తెలియదు.

తద—(నిష్క్రమించును.)

సూత్ర—ఆర్యులారా! మా కీదినమున నీవ్రాళ్ళో కడుపునిండినయన్నము దొరకనందున నాకు నిద్రవచ్చినందుచే పరున్నందుకు మీరు మఱివకలాగు అనుకోవద్దు.

[అంతసభలోనుండి యొకపురుషుఁడు ప్రవేశించును.]

పురు—ఆట్టేచూడఁగా, మీరు పల్లెనాటకుల లాగున్నారే?

సూత్ర—యజమానినే నేను రంగంలోనికి రానియ్యలేదు కదా? మళ్ళా నీవొచ్చేవు? నీవెవరఁయ్యా! అవతలికిపో!

పురు—(పండ్లుపటపటగొరుకుచు) నే నెవరినో నీకు చెప్పాలేమి? ఇదిగో చెప్తా (గొంతుకు పిసుకఁజోవును)

సూత్ర—(తనలో) ఇతఁ డెవరో దుండగుఁడు లాగున్నాఁడే! ఈపొరుగూళ్ళో మనాటలు సాగవు. ఇతనిచేతిలో నాకు చావు తటస్థించేలాగున్నది. (వణకుచు ప్రకాశము) చంపకు బాబూ! చంపకు! మీచిత్తం. మీ కీస్టేజిలో ఈజీచైరు వేయిస్తాను.

కూర్చుండండి. మీచిత్తము కూ రెల్లా చెప్పితే అల్లా వింటాను.

(తెరలో)

నీకుతగ్గ ప్రాయశ్చిత్తం జరిగిందా! మేముగనుక నీవు పిలిస్తేకాని రావద్దంటే మానేము. అతడి నాపలేకపోయినావు సరికదా! పైగా నాటకం నట్టేట్లోకలిపి ఆయన చెప్పినట్టు వినడ మేమిటి? మాబాగా జరిగిందిలే.

సూత్ర—(వినని యట్లు నటించి) తమచిత్తం నన్ను గొట్టకండి. మీకా ళ్లకు మ్రొక్కతాను. (కౌగిలించుకో బోవును.)

పురు—(అవతలకు త్రోచి) మ్రొక్కతానని మీఁదఁ బడతా వేమి? నీకు తన్నులు తగలాలా?

సూత్ర—(వణకుచు) క్షమించండి! బాబూ! మానటి అనుకున్నాను.

[నటి పటాక్షేపమున ప్రవేశించును.]

నటి—నీవు పిలవనిదే రావడానికి నాకేమైనా నీలాగే బుద్ధి లేదనుకున్నావా?

సూత్ర—(కనుసెట్టఁజేసి) బానిసతొత్తా! అట్లాగయితే యిప్పుడేలా వచ్చేవు?

పురు—(దవడలుదగ్గరగా నొక్కి) ఓరి పండితమ్మన్యుఁడా! నీనోటమ్మట వచ్చినమాటనుబట్టి ప్రవేశించవచ్చును. అదికూడా సూచన లోనే చేరును.

సూత్ర—ఆలాగునా? చిత్తము. ఇంటాకా యిదిన్నీ మానటుఁడున్నా వాళ్ళింతటవాళ్ళే వచ్చేరులెండి.

పురు—నే నిక్కడి కెందుకు వచ్చినానో యెఱుఁగుదువా? దీనికికూడా సూచన చెప్పవలెనంటావా? మీ వైఖరిచూస్తే మీ రెప్పుడున్నూ నాటకమర్యాద యెఱిఁగినట్లు కనుపడడంలేదు.

సరికదా! మీరు చదివిన నాందిలోకూడ, నాశీర్వచనాదికము కనుపడలేదు. పైగా మీయల్లరి చూస్తే నాకు వళ్లు మండింది. పైపెచ్చు నీవు చెప్పడానికి మొదలు పెట్టిన ప్రస్తావనతో పూర్తిగా మీరేకాక మీకు నాటకం చేసియిచ్చిన అధరు కూడా తెలివిహీనుఁడని ఋజువపడ్డది. నాంద్యంతమున సూత్రధారుఁడు నిద్రబోవుట యెందుకు?

సూత్ర—మాకీ నాటకం చేసియిచ్చిన గ్రంథకర్త బ్రాకెట్టులో అట్లు వ్రాసి యిచ్చినాఁడు. అందుక్కూ నన్నేమంటారు?

పురు—మీకా గ్రంథకర్తెక్కడఁ దొరకినాఁడు? అందుకేనా! నాందికూడా తన స్వంతముది కాకుండా విజయవిలాసంలో పద్యం వ్రాసినాఁడు.

సూత్ర—ఏమండీ! అలాగంటారు. వారు చాలా గొప్పవారండీ! తమ రాలా మనవిచేస్తే నేనేమి శెలవియ్యాను?

పురు—నీ తెలివంతకన్నా బాగుంది. వారిగొప్ప గొప్పలు దోలిరి కాని, సభాపతి మంచివాఁడు గనుక సరిపోయినది. లేకపోతే అధరుకూ నీకూ కూడా తగినమర్యాద కావలసినదే.

సూత్ర—మీరెన్నన్నా వారు గొప్పవారేనని నేననుకొంటాను.

పురు—అనుకో! నీ తెల్వికి సరిపోయినవాఁడు గనుక నీవు మెచ్చడం బాగానేవుంది. నేనున్నూ వప్పుకుంటాను. వారు పొడుగుగానే వుంటారని నేను అనుకుంటాను. కవిత్వంమాత్రం వేఁదురుకవిత్వం గాక తప్పదు. అందుకు నీవు మొదలుపెట్టిన ప్రస్తావనయే సాక్ష్యము.

సూత్ర—వెదు రేమిటి? కవిత్వం నెదు రెప్పుడున్నూ కాదు.

పురు—వెదురు కాదు; వేఁదురు.

సూత్ర—అల్లా చెప్పండి వేదమందురూ!

పురు—ఇంత తెలివైనవాఁడవు నీవు సూత్రధారుఁడవా? సూత్రధారునికి మంచి చతురతయు పాండిత్యమున్నూ వుండా లన్నసంగతి విన్నావా? లేదా? వేఁదుఱు శబ్దానికి వేద మర్థము చెప్పేవాఁడవు సూత్రధారుఁడ వైతే యిఁక నాటకం బాగుండడానికభ్యంతర మేమిటి? "సీకంటం సీకంటమే చూపకంటం చూపకంటమే" అన్నతఁడు నీ కేమికావలెను?

సూత్ర—నాంది నాక్షేపించితిరి కదా? ఆనాందిలో లేటేమిటి?

పురు—లేటా? లోటా? వొక లేఁజు కనకనా? అంతా లేటే! శుద్ధపల్లెవాని మాటల్లాగున్నాయి.

సూత్ర—హో! హో! లేటన్నానని యాక్షేపించుచున్నారా? ఆమాత్రం పొరపాటు మీకు వస్తుంది.

పురు—నాచే అట్టే వాగించక యీపాటికి దిక్కుమాలిన నాటకం కట్టిపెట్టి యెవళ్ల టిక్కట్లసొమ్ము వాళ్ళకు వాపసుచేసి క్షమాపణ చెప్పి పంపించండి. లేకపోతే బాగా జరగదు. నాందిలో కొంచెమైనా నాటకానికి సంబంధించడం లేదు. "కుర్వీత బుధసోమయోః" అన్నట్లున్నది. ప్రస్తావనలో యిఁక కవిత్వమంతా ఓలోటుగానే వుంటుందని తెలుస్తూనే వున్నది. యిఁక మీ నాటక మెవఁడున్నూ చూడఁడు. కట్టిపెట్టి సొమ్ము పారవేయండి.

సూత్ర—ప్రస్తావనేనా చిగురుదాకా చెప్పనిస్తారా?

పురు—అసలే చూచేది లేదంటే మాకు మీ ప్రస్తావ నెందుకు? భోజనానికి వద్దంటే పట్టుచీర కట్టుకొని వస్తానంటావేమి? ఇది యొక పన్నుగడ పెట్టుకొని లోకాన్ని మోసంచేయడానికి వచ్చినట్లున్నారే?

[తెరలో కలకలము.]

సూత్ర-మీ తల్లికడుపులు కాలా! లోపల కొట్టుకొంటూన్నారెత్తా! ఓకీ మీవీరమ్మ తాపాలు తగులబెట్టా. ఇది వినండి. యెవళ్ళ సొమ్ము వాళ్ళ కిమ్మంటూవున్నారు. లేకపోతే తన్ను తారట. మనం చదివినది నాంది కాదట. మన కీనాటక మెక్కడదొరకిందో? చెప్పుదెబ్బలు తినడాని కీవూరు వచ్చాము కాబోలును.

పురు—చెప్పులూ లేవు, పైజారులూ లేవు. యెవళ్ళసొమ్ము వాళ్ళ కివ్వండి.

సూత్ర—అయ్యా! మనవి. యీనాటకం మావూళ్ళో ప్రదర్శించినామండీ! అక్కడివారంతా బాగా వున్నదన్నారు? ఆథరు కూడా ఆసభ నలంకరించినారు.

పురు--ఎవడాథరు? నాకు కనపడితే చెప్పుదును. విజయవిలాసంలో పద్యము నాంది యేమిటి? అదేనా! ఆశీర్వచన మున్నది కాదామె "యేందవుడు గోవులూ మాదవుడు గాయంగా మాదవుడు మచ్చావతార మైనాడా" ఇదేలాగుందో మీ నాంది ఆలాగుంది. మీవూరు పల్లెయో, పట్నో పాలెమో కాంబోలును. పట్నవాసాల్లో ఈగాడెదగత్తర గెరిటిభాగవతాలు పనికిరావు జల్దీగా టిక్కట్టుసొమ్ము తెండి.

సూత్ర—పట్టనికూడా అనకండి. మీ బందరు పట్టె కాదా యేమిటి?

పురు—ఈబందరుపట్టు మజా నీకు చూపేదా యేమి? సిగ్గులేక యింకా జవాబు చెప్తా వేమి? ఏపల్లెనాటకమునో మొదలుపెట్టినా విడి మీపట్టెవంటి పట్టే అనుకున్నావా? యేమిటి? సొమ్ము ఖుచ్చివేయి.

సూత్ర—(తెరవంకదిరిగి) ఏమిరోయి! మీరంతా బాగానే వున్నారు "సొమ్ము తెస్తావా! ఛస్తావా" అని యీయన నన్ను ధిక్కరిస్తూ వున్నాఁడు. మీరు రెవళ్లేనా రండి.

[తెరలో]

మేము నాటకంలోకి తగినవేషాలు వేసికొని వున్నాము. నాటకకర్తా నీవు సూచనగాని పిలవడంగాని చేస్తేనే వస్తాముకాని లేకపోతే వచ్చేవాళ్ళము కాము.

పుర—వాళ్లెందుకు రావాలి ? నీవు లోపలికివెళ్ళి సొమ్ము పట్టుకొని రారాదా ?

సూత్ర—చిత్తము. (కొంతదవరకువెళ్ళి,మరలి) అయ్యా ! మనవి. అంకమధ్యమందు రంగం శూన్యం కాగూడదని మీవంటివారే చెపుతారే నేను వెడితే యేలాగు ?

పుర—(నవ్వి) నాటకమే మానుకున్నప్పుడికట్టుఁబా ఉందుకు? ఇది అంక మేలాగైనది ? తిన్నగా తెలియకపోయినను మూర్ఖులకేవో కొన్ని సంప్రదాయపుమాటలు, తెలుస్తాయి. అవి అనువయుక్తసమయంలో జ్ఞాపకానికి వస్తాయి. గాలీ వానా వస్తే కథే మానుతుందని యెఱుఁగవు ?

[టిక్కెట్టుకలక్టరు ప్రవేశించును.]

టిక్క—(రూపాయీలసంచి చేతికిచ్చి) నే చెప్పలేదూ ? మన మీబందరుకు రావద్దని. యేచేతఁగాని వాళ్ళున్న చోటనో అయితే యీనాటకమే నెత్తిమీఁద పెట్టుకొందురు. మనకున్నూ గౌరవము కలుగును. ఆదరుకున్నూ మాట దక్కును. "పాలిశేంద్రసభామధ్యే సాతానిః పండితాయతే" దీనికేమి ? రే పీవూరునుంచి బుజ్జగోక్కుంటూ పోవాలికదా ? రైలుఖర్చెక్కడనుండి తెస్తావు ? సూత్రధారుఁడవుకాదు ! అంత భారం నీదే ?

సూత్ర—అట్లే పిలకు. మేనేజరు నడుగు. నన్నడుగుతావేమి? ఈయన యెవరో మహావిచిత్రమైన మనిషి. నిన్ను కూడా తన్నవచ్చును. ఈవూరుసంగతి ముందసిగా మనకేం తెలుసును? మన మేమైనా దేవుళ్లమా యేమిటి? ఎక్కడా స్టేజిమీదకు ఆడియన్సు రావడమే యెఱుగము. పైపెచ్చు తన్నడానికిసిద్ధపడడంకూడా మొదలుపెట్టినారు.

పురు—ఇంకా యీవూరిమజా నీకు తెలియదు. ఇక్కడి పిల్లలను నీవు గుఱుతించలేదు. ప్రతికుఱ్ఱవానికిన్నీ నాటక మంటే యేమిటో అది యేలాగు ప్రదర్శించవలెనో బాగా తెలుసును. మోసపుగ్రంథకర్తలుగాని, నాటకులుగాని యిక్కడ పనికి రారు. ఎప్పుడున్నూ ఈవూళ్లోకూడా ఇట్టిపని జరగలేదు. కాని, వెనుక యేకంపెనీకోగాని జరిగినది. నేడు మీకు జరిగినది. నేను గనుక మీకు మెల్లిగా చెప్పుతూ వున్నాను. నిజముగా ఇదే మఱివక కుఱ్ఱవాడైతే యీమాత్రం వోపిక పెట్టడు. సొమ్ము యిచ్చివేయండి. వృథాగా నాలస్యమెందుకు? నిద్ర చెడుతుంది.

సూత్ర—(లెక్కపెట్టి యిచ్చును.)

పురు—(లెక్కచూచి) ఇంకను పదిహేనురూపాయీల నాల్గుఅణాలు రావలెను.

సూత్ర—ఏమోయి! లెక్కిన లెక్క యేమిచేసినావు?

టిక్క—కాపిపాలకు, సోడాబుడ్లకు, టమటమాకు క్షౌరాలకు అయిపోయినాయి

సూత్ర—వీట్లకు పదిహేనురూపాయిలదాకా యెందుకు?

టిక్క—నోటీసుల ప్రింటింగుకు కొంత యిచ్చాను.

పురు—వీళ్లకన్నిటికీ రేపు యిస్తారుగాని యింకా నాటకంకాందే యివ్వరు. యేషల్లైవానికో చెప్పినట్లు చెప్పుచున్నావే ? అగుం గాక - స్వంతములోనుంచి యివ్వండి.

సూత్ర—మాకు స్వంతంలో డబ్బులేదు. పోనీ డ్రస్సేనా అమ్మిదా మంటే అదిన్నీ మంచిదిలేదు ; అందులోనున్నా వకడికుంటే రెండవవాండికి లేదు. అనుగ్రహించక తప్పదు. మా కయిన ఖర్చులు తమకు రాలుంగనివి కావు కదాండి.

పురు—ఆదంతా నైజాంతా హే. టిక్కట్లసొమ్మంతా యిక్కడకక్కండి. లేకపోతే హార్మోనియము పుచ్చుకొంటాము.

సూత్ర—తమచిత్తం. మీగ్రామానికి వచ్చినాముగదాండి. మమ్మల్ని మీరే వొడ్డెక్కించాలి. "అన్యధాశరణంనాస్తి త్వామేవ శరణం మమ"

[మఱియొకపురుషుండు ప్రవేశించును.]

మఱి—ఏమయ్యా ! నాటకులు. మా రెంటువమాట యేమిచెప్తారు?

సూత్ర—అయ్యా ! మేమేమైనా నాటకమూడి సంపాదించిన దున్నది గనుకనాండి, మీకు అద్దెయివ్వడానికి .

మఱి—ఏం పెద్దమనిషి వయ్యా ! అట్లా అంటావు; మీకీవాళ నాలుగువందలరూపాయిలు వస్తే మాకేమైనా యెక్కువ యిస్తారా? యెట్లాగునున్నా మేము పదిహేనురూపాయిల వాళ్ళమే. గుఱ్ఱంగుడ్డిదైనా గుగ్గిళ్ళు తప్పవుకదా ?

సూత్ర—చిత్తం- రేపు మనవిచేస్తాను.

మఱి—రేపేమిటి? "పశ్చాచ్ఛిద్రో నాస్తిపర్యాయః" ఇంక నీవ్వాళ్ళో మీనాటకాని కెవండువస్తాను ? కాబట్టి రేపు మీ కాసీమూంతం తప్పదు. మ్మాఅద్దె యిప్పుడే యివ్వండి.

పురు—(ఏకపక్షముగా) సూత్రధారుఁడుగారూ! మీ రేనాటక మాడఁదలఁచుకొన్నారో మీనాంది వల్లగాని ప్రస్తావన వల్ల గాని తేలలేదు గాని యిప్పుడు హరిశ్చంద్రనాటకంగా పరిణమించింది. ఈయన నక్షత్రకుఁడులా తగులుకొన్నాఁడు.

మతి—మీరుమాత్రం వదలిపెట్టినారా యేమిటి? విశ్వామిత్రుఁడులా మీరు బాధిస్తూవున్నారు. ఎవరైనా సొమ్ము వదలిపెట్టరు.

టిక్కు—మొట్టో! యీఅవలోడునాటకం మొట్టమొదటనే మొదలుపెట్టవద్దంటే వినకపోయినందుకు నీ కీప్రాయశ్చిత్తం కావలసిందే;

మతి—అయితే యీనాటకం పేరేమిటి?

పురు—నోటీసు లంటించినారు. చూడలేదు? 'బోడ్డుబాలతాతీయము'

మతి—బాలతాత దీనిలో నాయకుఁడా యేమి?

సూత్రి—కాదు; నాయకునితండ్రి.

పురు—నాయకునిపే రుండవలె లేదా, నాయిక పేరుండవలె. ఇంకను మఱికొన్ని గుఱుతులంబట్టి యుండవలెను గాని యీముసలాడి పేరెందుకు?

సూత్రి—అదంతా గ్రంథకర్త నడగండి. మాకు తెలియదు.

మతి—గ్రంథకర్తజోలి మా కెందుకు? కాని, మా రెంటఁమాట చెప్పండి.

పురు—గ్రంథకర్త సజీవుఁడేనా?

సూత్ర—ఆ! సజీవుఁడే. అఱవై యేళ్లుంటాయి?

పురు—ఇరవై యేళ్లేనా? అలాగైతే చిన్నవాఁడే?

సూత్ర—ఇరవై కాదు, అఱవై.

పురు—అయితే చాలాపెద్దలు. ఆయనతో నేనిట్లు మనవిచేసినానని చెప్పు. నాంది అంటే యేమిటో; ప్రస్తావన అంటే యేమిటో

తెలియనివాళ్ళు నాటకం వ్రాయకూడదనిన్నీ ఒకవేళ గొప్ప కోసం వ్రాసినప్పటికిన్నీ మీవంటి అనూయకులకు ఇచ్చి చదివించ కూడదనిన్నీ పైగా యీలాటి పట్నవాసాల్లోకి ప్రదర్శించే నిమిత్తం వెళ్ళేటప్పుడు బొత్తిగా వప్పకోకూడదనిన్నీ తప్పక చెప్పండి. వారు పెద్దలయితే అయినారుకాని యీదినం వారి కష్టముంటే యీమర్యాద అంతా వారికే జరగవలసింది. వారి తరఫున మీకు జరిగింది. దీనిని వారు జమకట్టుకోవలసి యుం దును. ఆయనకు నాటకమే వ్రాయవలెననియుంటే యీవూ రు వస్తే యేకుఱ్ఱవాడైనా దానివిధానమును చెప్పి పంపుతా డు. తర్వాత వ్రాస్తే కొంతగాకపోతే కొంతైనా బాగుండ వచ్చును. ఈ సంగతులన్నీ ఆయనతో చెపుతారుకాదూ ?

సూత్ర—చిత్తం. చిత్తం. మేమిక్కడ చిక్కుకుపోకుండా యింటికి వెడితే తప్పకుండా మీరు చెప్పినారని వారితో మనవిచేస్తా. అయ్యా ! తమపేరెవరండీ ?

పుర—ఎవరైతే నేమిలే. పేరుతో పనేమున్నది ? యీబందరు చెప్పి నదని చెప్పండిరూ; అయితే మీలో నెవళ్లైనా తెలివైనవా ళ్లున్నారూ ?

సూత్ర—ఉన్నారు. ఏమిలాభము ? మొదటనే యీ దిక్కుమాలిన నాటకం మొదలుపెట్టడంచేత వాళ్ళతెలివంతా "సానకింద వెన్నగా" నిష్ప్రయోజనం అయిపోయిందండి. (కన్నీరుపెట్టి కొనును.)

మణి—(జాలి సూచించి) విచారింపకయ్యా ! అలాగయితే యేదేనా మంచినాటకం రేపు ప్రదర్శించండి. దానిపైని మీకు త్రోవ ఖర్చు వగైరా కలిసిరావచ్చును.

సూత్ర—(కన్నీరు తుడుచుకుని) తాము బహుమంచివారు. యీ యా డియన్సుతో మనవి చేయవలెను.

మజి—విచారించకండి! ఈయన చెపితే అందఱున్నూ విశ్వసించు తారు. పాపము ద్రవ్యం కోసం కాదుగాని అవమానంకోసము మీకు కంటమ్మట నీళ్ళు వొచ్చాయి.

పురు—వీళ్ళ లోపమే మైనచో వీళ్ళను మనమవమానపఱచుట యు క్తముకాని నాటకము దున్నలోపానికి వీళ్ళేమి చేయుదురు? వీళ్ళలో విదూషకుఁ డొకఁడు మంచిసమర్థుఁ డున్నాఁడని విన్నాము. ఇంకా ఎవళ్ళైనా ఒకరిద్దఱు ఉండకుండా యింత దూరం రారు. ఇట్లప్పుఁగాక. (ప్రకాశముగా) ఎందుకు విచారి స్తావయ్యా? విచారించకు. నేను నిన్నన్నమాటలన్ని నాట కానికింద జమకట్టవలసినదిగాని నీకుసంబంధించవు. మీలో మీకు పడ్డగందఱగోళమంతా ఆనాటకములో ఉందికాఁబో లును. విచారించకు. ఆడియన్సులో నేను చెప్తాను. (సభవంకఁ దిరిగి) అయ్యా! ఈలోపమంతా నాటకమందన్నట్టున్నూ వీరి యందు లేనట్టున్నూ తోస్తూవున్నది. గనుక తమఅందఱున్ను అనుగ్రహించి రేపేదేనా మఱియొక మంచినాటకము వీరిచేత ప్రదర్శింపించినూచ వీరిని ఋణవిముక్తులను చేయ వేఁడెదను. ఈవాళ మనము టిక్కెట్లసొమ్ము పుచ్చుకుంటామన్నను వీరి వద్ద పూర్తిగా లేదు. (వినుటనటించి) ఇందుకు సభ్యు లంగీకరిం చినారు. మీయదృష్టమును నాయదృష్టమునుఁగూడ మంచిది. ఈసొమ్ము మీయొద్దనే యుంచికొనుఁడు (ఇచ్చును.)

విదూ—(ప్రవేశించి) హీ, హీ, హీ, అయ్యా! మీరు నేడు మాసూ త్రధారుని తెల్వితక్కువచే ప్రదర్శింపఁబూనిన బొడ్డుశాలత్రా తీయమునకు దయచేసి వృథాగాఁ దాము నిద్దుర చెడఁగొట్టు

కున్నారు. ఇదిగాక సామ్యముకూడా ఒక్కవరిగా నంతరించియు వమ్మయిపోయింది. కావున,

సీ. కాంతిచేతనె గాక కాయమ్ముచేఁ గూడ
 నెనుఁబోతుగున్న చె న్నీసడించుఁ
గామువుచేతనె కాక గానములచేఁ గూడ
 మాలమాదిగల సామ్యమువహించు
దేవభక్తిని గాక ద్విజభక్తిచేఁ గూడఁ
 దురకసాయేబయ్య నెఱుఁగఁ జేయుఁ
గులముచేతనె కాక గళమాధురినిగూడఁ
 గాకకులంబు బెగ్గడిలఁ దరుము

గీ. వాఁడు వీఁడని మీకు నావాలకంబె
 చెప్పుఁ గావున నే వేఱె చెప్పికొనను
 మమ్ము దరిసించుకతన మీసామ్యమిట్టు
 నల్లు సంతస మంది మీ రరుగుఁ డిఁక.

పురు—నమస్సు మోరు! వణాస్మరు! (కరతాళధ్వని)

ఎల్ల—[నిష్క్రమించుచుండఁగా)

టిక్కెట్టు—(సవినయముగా) అయ్యా! ఈధరతవాక్యము విని మఱి యుఁ జనుఁడు.

చ. కలుగునుగాక సంతతము లక్షాంకుల కన్నము గల్గువారికిన్
 జెలఁగునుగాక సత్కవిత శ్రీకరమై జగమందు నెల్లెడన్
 దొలఁగునుగాక మోసమును ద్రోహమును న్నశియించి పూర్తిగా
 మెలఁగునుగాక యోగ్యుఁడు సమీరకుమారునిభంగి ధీరుఁడై.

[అందఱును నిష్క్రమింతురు.]

ఆంధ్రకవులు.

ఉ. సారతరార్థసంపదలు సారససారసరఃప్రసారము
గ్గారసవత్తరంబుగ నిగారము గారము దోఁప సాహితీ
భారతిభార మంతయును భారతము న్దిరవొంద నాంధ్రభా
షారమణీరమం గొలుపు సజ్జను నన్నయభట్టు నెన్నెదన్. ౧

ఉ. తిక్కనసోమయాజికి నతిం బొనరింతుఁ గవిత్వలక్ష్మికిన్
దిక్కగువాఁడు, నన్నయ గతించినమీఁద నతండు చేయునా
తక్కినభారతంబును సుధామధురంబుగఁ దెల్గుఁ జేసి పెం
పెక్కినగొప్పవానికిఁ గవీశ్వరకామితరాజధానికిన్. ౨

ఉ. భాంతకృత్కవీశ్వరులపక్కని దాఁటఁగ రాని వాఁకిన్
మాటలు రూపనంగ ననమానతరప్రతిభాసమృద్ధి పెం
పార నరణ్యపర్వమును సాంతము చేసిన మేటికిన్ సుధీ
హీనునకుం బ్రబంధపరమేశున కంజలి సంఘటించెదన్. 3

ఉ భాగవతంబు సర్వరసబంధురముగ్ దెలిఁగించినాఁడు స
ర్వాగమసారవేది జతరార్థముగాఁ జెయిసాఁచకే మహా
భాగుఁ డితం డటంచు నరపాలుఁడు మెచ్చఁగ జీవితంబు సాం
షాగతి నోమినాఁ డితరు లాదురె? పోతనవంటిసత్కవుల్. ౪

సీ. పసితనంబున నుండి బహురసప్రథితప్ర
బంధనిర్మితికిఁ బాల్పడినవాఁడు
నన్నయాదికవీంద్రశ్రేణి కెనవచ్చు
పాండితీగరిమ చేపట్టినాఁడు
దేశంబు లన్నియుఁ దిరిగి తత్రత్యభూ
పతులసన్మానంబుఁ బడసినాఁడు

శయ్యాచమత్కారసంప్రదాయంబున
నతనుప్రతిష్ఠచే నలరినాఁడు

గీ. భాసురానూనకవితా ప్రసారసార
తోషితాశేషభూపతిస్తూయమానుఁ
డతఁడు పొగడొందు శేముషీవితతకీర్తి
ధట్టచరితుండు శ్రీనాథభట్టసుకవి. ౫

ఉ. కాతరభావ మించుకయుఁ గాని యెఱుంగనిపాండితీబల
స్ఫీతకథావిధానసరసీకృతచారుతరప్రబంధని
ర్మాతలు సాహితీముదితమానవపాలకులై చెలంగు నా
కేతన మారనాదికవికేతనులన్ గణుతింతు నిచ్చలున్. ౬

ఉ. సంగతచాతురీమహిమసారఘుమంఘుమితప్రసిద్ధస
ర్వాంగమనోహరాయు కవితారభటీపరిపూర్ణసర్వది
క్ప్రాంగణు హాస్యకృత్కవి ననర్ఘళచారుపదప్రయోగశా
లిం గణుతించువాఁడఁ గవిలింగని లోఁగని భక్తిపెంపునన్. ౭

సీ. ఆంధ్రకవిత్వమ్మునందుఁ బితామహ
ఖ్యాతిఁ గైకొన్న పెద్దన్న యొకఁడు
అంగనామధురాధరాకారసుకవితా
స్వాదిమ గలుగు ధూర్జటి యొకండు
ముద్దుమాటలచేత మోదమ్ము గలిగించు
నసమానసుకవి తిమ్మన్న యొకఁడు
తగుచతుర్విధకవిత్వంబులందును చాలు
కీర్తి గాంచినభట్టుమూర్తి యొకఁడు

గీ. మొదలుగాఁ గలసుకవి సమూహమునకుఁ
దనసుధాసమకవితచేతసప్రమోద

మాచరించినకృష్ణరాయరావనీంద్రు
నపరదేవేంద్రు నెంతు ననారతంబు. ౮

ఉ. నాటకశైలి యాంధ్రకవనంబునకుం దలఁ జూపఁజేయుచున్
మోటుతనంబు మాపనివి నూతనవర్ణన లుద్ధతిఁ మనః
పేటిక నిండుతుష్టి, కవివీరులకుం గలిగించినట్టి యా
మేటికవీశ్వరుండు కవిమిత్రుఁడు సూరనకుఁ నమస్కృతుల్. ౯

తే. గీ. మఱియు నాంధ్రప్రబంధముల్ మహితకీర్తు
లొనరఁ గావించి యాంధ్రలోకోపకార
మాచరించినసుకవుల కాచరింతు
వివిధనామములకు నుతుల్ వేనవేలు. ౧౦

తే. గీ. పెక్కు లాంధ్రప్రబంధముల్ కుక్కుటేశ్వ
రునకు నంకిత మిచ్చి పేరుం బ్రతిష్ఠఁ
గొనినసత్కవిచంద్రుండు కూచిమంచి
తిమ్మకవి కిప్పు డే వందన మ్మొనర్తు. ౧౧

తే. గీ. ఆశుధారాకవిత్వవిఖ్యాతిచేత
శతవధానవిధానప్రశస్తిచేత
మధురతరసుప్రబంధనిర్మాణమున య
శంబుఁ గాంచిన వేంకటాచార్యుఁ దలఁతు. ౧౨

చ. సరసతరప్రబంధము లసంఖ్యముగా రచియించి భూమిపైఁ
బరపి శతావధానము లపారముగా రచియించి సర్వభా
స్వర మగుకీర్తి నద్దెసల వ్యాప్తము జేయుచు సర్వదేశముల్
తిరిగిన వెంకటేశకవిదేశికు సన్నుతిఁ జేతు నిచ్చలున్. ౧3

(బందరు హిందూ హైస్కూలులో మఱ్ఱిచెట్టు కొట్టినప్పుడు చెప్పినవి)

సీ. నీపైని నివసించునీపుల్గు లెల్ల నిం
కే చెట్టు చేరునో? తెలియఁగరాదు
నీయాకు లాసించునీబీద లెల్ల ని
య్యెడ నెంత గుందిరో? తెలియఁగరాదు
నీనీడ నాటాడునీబాలు రెల్ల నిం
కేపాట్లు వడుదురో? తెలియఁగరాదు
నీపాల కేతెంచు నీపౌరులకు నెల్ల నిం
కేది గతియో? మా కెఱుఁగరాదు
తే. గీ. అన్నిమాటల కేమి? నీయందు నొకింత
యేని యపరాధమును లేక యిట్టు లైతి
వక్కటా? యేండ్లు నూఱైన యట్టినీకు
వగవ నేటికి? దుఃఖ మాపంగ లేము. ౧

సీ. ఊరెల్ల దిబ్బైనయుప్పెనగాలి కొ
క్కింతేని చలియింప కిట్టులుంటి
వాపైని వర్షమావంతేని లేకున్న
కఱవు లెన్నెన్నియో కడపియుంటి
వవసరమ్మునకు నీదాకొమ్మ లెందఱెం
దఱు గొట్టినను దానఁ దలఁకవైతి
ఏంతేల? మున్నుఁ జెప్పిన్నియో వడిన యా
గాలి కేనియును దూఁగాడవైతి
తే. గీ. అక్కటా! పాపపువిధాత యనపరాధి
వైననీకాలమున నిట్టు లడఁగు మంచు

గ్రాయు నక్కలపోయెదు వాదు మాకు
వచ్చుటకు నుంటి విన్నాళ్ళు వటకుజంబ. ౨

ఉ. "ఆటకుపీ" లటంచు నిను నక్కట! కొట్టిరి నెట్టవంటగా
నేటికి నష్టమైతి వది యించుక లేదు పరేగదా? భవ
త్పాటవకారణమ్ముసన శౌలుగు సేద యొకింత లేక యీ
యాటల నెల్ల నాడి రిపు జొగతి మా కెది? వృక్షరాజమా. 3

తే. గీ. "అకట! యెదు రైననాని నెన్నమ్మ గొట్టె"
నన్నసామెత నిజ మయ్యె, నహాహా! నీయ
వస్థ చూచిన నీవు దూరస్థలమున
నున్నజీవింతు వేమొకో? కొన్నినాళ్ళు. ౪

శా. హిందూస్కూలున నున్ననీయెడల మాకేకాదు మాదేశిక
స్కాండుల్ మున్నగు వారికేని గనలే కన్పట్టదావంత, యీ
నిందల్ బై కెటు పోవనిత్తు? మది మా నెత్తిన్ బడన్ వేయు మే
మెందున్ గ్రీడల గెల్చుటేసుమి? నినున్ హింసించె వృక్షేశ్వరా.

(తుమ్మచెట్టు)

మ. అమలంబై రసవత్తమంబగు ఫలంబాలేదు, నీచెట్టుచెం
త మనుష్యుల్ నిలువంగనోపరు భవత్పర్ణంబు లింతింతలే
సి మెయిన్ గంటకరాశి నిన్నెటు సృజించెన్ బ్రహ్మ నీ వెందుకో
సము జీవించుట తుమ్మచెట్ట! నిను వృక్షంబంటయే తప్పిలన్.

---

* అశ్వత్థస్తోత్రము.

శా. శ్రీలోలుండు గుణాకరుండు త్రిజగత్క్షేమానుకూలుండు స
చ్ఛీలప్రాపకుఁ డార్తరక్షణకళాసింధుండు నశ్వత్థసు
ధ్యాలంబాత్ముఁడు విష్ణుదేవుఁడు సమస్తైశ్వర్యసంధాతయై
పాలించున్ జెలికానిసూర్యవిభునిన్ భైషజ్యచింతామణిన్. ౧

క. శ్రీయును గోరినకోర్కులు
నాయాసము లేక లోక మందఁగ నేడే
నీయోజించి సురాత్మక
మైయొసఁగుపదార్థ మొకటి యానతి యీవే. ౨

వ. అంచు వినయావనతుండై ప్రార్థించు నారదునకు విరించి యిట్లనియె.

తే. గీ. నాయనా! దేవమూని! నిశ్శ్రేయసార్థ
సాధకము సర్వకిల్బిష బాధకమ్ము
తలఁచిచూడఁగ నశ్వత్థతరువు తత్ప్ర
దక్షిణమ్మున నగుమేలు తరమె పొగడ. ౪

సీ. అరయఁగా నశ్వత్థతరువు దక్షిణమున
రూపింపఁబడియుండు రుద్రమూర్తి
నారాయణుండు పొల్పారుఁ బశ్చిమమున
నొప్పారుచుండు నే నుత్తరమునఁ

---

* దీనిని రచింపు మని కోరినవారు శ్రీ శ్రీ చెలికాని సూర్యారావుగారు. వీరి తండ్రిగారు వేంకటరాయనింగారు. ఈ సూర్యారావుగారినివాసము చిత్రాడ. ప్రస్తుతము వీరు లక్ష్మీనరసాపురమున సజీవులైయున్నారు. వీరు సుప్రసిద్ధులే కాన విస్తరింపవలసిన యావశ్యకత లేదు.

చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి,
శతావధాని.

పూర్వదిక్కునయందు గీర్వాణపతియును
నఖిలగీర్వాణులు నలరుచుండ్రు
స్కంధమ్ములం దుపస్కంధములందును
గోవులు విప్రులు గొరలుచుండ్రు

తే. గీ. పత్రములయందు ఛందసులు పరగుచుండ్రు
దీనిమూలంబు వేదముల్ దీనిపాలఁ
గల్గునుండెడిజన్మముల్ నాల్గుదెసల
నదులు నదములు సరసులు నుదధు లుండు. ౫

తే. గీ. పాలఁ బొల్పారి ముక్తిఫలభరము లేక
చల్లనీడల నిడువనస్పతివి నీవు
అమ్మ! నినుఁ గొల్చి మానవుఁ డఖిలసుఖము
లైహికాముష్మికంబుల నందఁగలఁడు. ౬

తే. గీ. మిలమిలఁ జలించు కెంపారుదళము లొదవి
ఆదినారాయణస్వామి కాశ్రయ మయి
బోధిసత్త్వోజ్జ్వలం బయి పొలుచు నీకు
వందనమ్ము లొనర్తు నశ్వత్థదేవ! ౭

తే. గీ. తక్కుయోగ్యత లట్లుండఁ దరువులందు
నీ వరిష్టనాశకమవై నెగడి ధన్య
తమతఁ గంటివి విష్ణువు తవిలి నీకు
పట్టుగ వసించుకతన నశ్వత్థదేవ! ౮

తే. గీ. వ్యాధు లీగెడుపాలు నీవలనఁ గలవు
శ్రీయు నిన్నాశ్రయించి వర్తించుచుండు
నింత నిజ మని యెఱుఁగుదు రెల్లవారు
శ్రీల సమకూర్చి మమ్ము రక్షింపు మమ్మ! ౯

క. ఏకాదశరుద్రులు నా
కాకప్రభు వైన విష్ణు వష్టవసుమయ
శ్రీ కిరవు పావకుంచున్
నీకళ నీ కంజలి యవనీరుహరాజా ! ౧౦

తే. గీ. అగ్నిగర్భ ! శమీగర్భ ! యజ్ఞగర్భ !
కనకగర్భ ! ధరాస్థలీగర్భ ! దేవ
గర్భ ! యోూయుప్రజాపతీ ! కడఁగి నీకు
వందన మొనర్తుఁ బ్రోవు మశ్వత్థదేవ ! ౧౧

తే. గీ. ఆయువు బలమ్ము వర్చస్సు యశము మఱియుఁ
బసువుప్రజావృద్ధియు బ్రహ్మతేజ
మాధిరాహిత్యమును బ్రజ్ఞ మేధయు నిడి
చక్కఁ గాపాడు మము వనస్పతివరేణ్యా ! ౧౨

తే. గీ. సతము వరుణుండు నినుఁ జక్కఁ సాకుఁగాక
యెల్లపుడు వృష్టి ని న్నాశ్రయించుఁగాక
ఎసఁగుఁగాక నిచుట్టును దృణసమృద్ధి
అన్నిటను నీకు సుఖము చెన్నారుఁగాక. ౧౩

క. చెడుకలలున్ జెడుచింతలుఁ
జెడుశకునమ్ములును శత్రుచేష్టితములు మా
యెడ నడుగిడకుండఁగ నీ
వడఁగింపుము సర్వకాల మశ్వత్థంబా ! ౧౪

క. దుస్స్వప్నహరణమునకున్
సుస్స్వప్నప్రదమునకు వసుప్రదమునకున్
నిస్స్వాస్థ్యహరమునకు నతి
ప్రాస్వితదురితంబ ! నీకు నశ్వత్థంబా ! ౧౫

క. నీమూలము బ్జగర్భుండు
నీమధ్యము విష్ణుమూర్తి నీయగ్రంబో?
సోమార్ధమౌళి వృక్ష
స్వామీ! యశ్వత్థ! నీకు స్వస్త్యయనంబుల్. ౧౩

క. దేనిన్ జూచినమాత్రన
మానును రోగములు దాకుమాత్ర నఘహరం
బౌ నాశ్రయింప నాయు
శ్శ్రీ నొసఁగెడునట్టినీకుఁ జేతులు మోడ్తున్. ౧౪

తే. గీ. ఓమహాభాగ? యశ్వత్థ? యోమనోహ
రాంగ? సుప్రీతదర్శన! యాశ్రయింతు
నోజ నాశత్రుపులకుఁ బరాజయమ్ము
నాకు దిగ్విజయమ్ము సంతతము నిడుము. ౧౫

క. ఆయుర్దాయము సంతతి
శ్రీయుఁ ధనధాన్యసుఖసమృద్ధియు సతముఁ
నీయడుగులు గొల్చెడినా
కోయశ్వత్థతరురాజ! యొసఁగఁగదవే. ౧౬

తే. గీ. ఇట్లు పేర్కొనెడి వారల కిహపరములు
కొదవ లేకుండుఁ జుమ్మి నారదమునీంద్ర!
ఋషులు వేదమూలమ్మని యెన్నఁగి రావి
చెట్టును బరాత్పరునిగ నర్చింతు రెలమి. ౨౦

క. గురుఁ జంపి విప్రుఁ గెడపియు
దరిద్రుఁ డయి రోగి యైన పిదప నీ స్తవముఁ
బఠంగ నొకలక్షజపముఁ
జరిపిననరుఁ డందు సుఖము సత్యము సూనీ! ౨౧

తే. గీ. ఎట్టిపాపోపహతచిత్తుఁడేని యీవ్ర
తమున కధికారి యన, నీఁక స్థండిలశయ
నుండును హవిష్యమాత్రాశనుండు బ్రహ్మ
చారియును వశియైన విచారము న్నె? ౧౨

తే. గీ. ఏకహస్తప్రమాణమ్ము లేని రెండు
చేతులంతయు నేని ధరాతలమ్ము
గోమయమ్మున నలికి ముగ్గు లిడి రావి
"నో" మని యనంత్రు పురుషసూక్తోక్తవిధిని. ౧౩

క. మానమ్మును గొని యశ్వ
త్థానోకహముఁ బ్రదక్షిణాచరణమునన్
మానించి విష్ణునామ
ధ్యానమ్మున నందుఫలము నందఁగవచ్చున్. ౧౪

తే. గీ. పదమునఁ బదాంతరం బేగి పరఁగ హస్త
చేష్టలాఁగి వాక్కున నుతిఁ జేయుచును మ
నమ్ము ధ్యానమ్మునం దిడి నాలుగంగ
ముల నిటు ప్రదక్షిణము సేయవలయు నంద్రు. ౧౫

క. ఎవఁ డశ్వత్థస్థాపన
మవనిఁ గావించు వాని యన్వయము తిరం
బవ్రు ఘనము నాయు వొలయుఁ
దివికిఁ జనువారు తత్పితృప్రవరు లొగిఁ. ౧౬

ఆ. వె. రావిచెట్టునీడ రహినొక్కవిప్రుని.
గుడవఁబెట్టెనేని కోటివిప్ర
వరుల కన్న మిడినపరమార్థ మబ్బెడి
నరయు మింత నిక్కమగు మునీంద్ర! ౧౭

తే. గీ. అనఘ! యశ్వత్థతరుమూలమం దొనర్చు
జపము హోమంబు దేవతార్చనము నక్ష
యం బగుఫలమ్ము నిచ్చు నని యెఱుఁగ నేను
జెప్పుచుంటి నీమాటయుఁ దప్పఁగలదె? ౨౮

క. మును గోడివినగతి రావిని
జనుఁ డాశ్వాసింప నది ప్రసన్నంబై వా
నిని దగ నాశ్వాసించున్
మనమున నిది యెఱుఁగుమయ్య మౌనిప్రవరా! ౨౯

తే. గీ. జన్మమొనరించుపొంటె నశ్వత్థతరువు
గొట్టి స్వర్గమ్ముఁ జను వృథాఁ గొట్టు నెవఁడు
వానిపితరులు నరకానఁ బడుదు రొక్క
రావిపూజ సమస్తసురలను దనుపు. 30

సమాప్తము.

శారదాప్రెస్, కాకినాడ—1929.